సంపద సృష్టిస్తున్న వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం కోసం కామ్రేడ్ వేముల మహేందర్ స్ఫూర్తితో పోరాటాలు కొనసాగిద్దాం

➤ మిగతా 4వ పేజిలో..


# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక


స్ఫూర్తి ట్రైన్ ది ట్రైన్ వర్క్ షాప్ ఉచిత శిక్షణ శిబిరం సర్టిఫికెట్ల అందజేత

3


సూర్యాపేట | శనివారం | 22-06-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 118 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## సుస్థిరతకే దేశ ప్రజల ఓటు

- ఎన్‌డిఎ విజయంతో మరోమారు అధికారం
- కాశ్మీర్‌లో ఎన్నికల తరవాత రాష్ట్రహోదా
- అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధాని మోడీ

శ్రీనగర్,జూన్21(( నిజం చెపుతాం న్యూస్ )

'సుస్థిరత'కే లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు పెద్దపీట వేశారని, సుస్థిరతను కోరుకుంటున్నామనే సందేశాన్ని ఎన్నికలు ఫలితాలు చాటిచెప్పాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలోకి రావడాన్ని ప్రస్తావిస్తూ, సుస్థిర ప్రభుత్వమనే కొత్త శకంలోకి దేశం అడుగుపెట్టిందన్నారు. జమ్మూకశ్మీర్‌కు త్వరలోనే తిరిగి రాష్ట్ర హోదా కలిగించున్నామనే సంకేతాలిస్తూ, అసెంబ్లీ ఎన్నికల ద్వారా కశ్మీర్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడే సమయం ఎంతో దూరంలో లేదని ప్రధాన మంత్రి అన్నారు.ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా శ్రీనగర్‌లో రెండ్రోజుల పర్యటనలో

➤ మిగతా 2వ పేజిలో..

### తెలంగాణ రైతాంగానికి శుభవార్త

# 2 లక్షల రుణమాఫీ



- తెలంగాణ రైతాంగానికి శుభవార్త
- ఇచ్చిన హామీ మేరకు 2లక్షల రుణమాఫీ
- కేబినేట్ భేటీలో కీలక నిర్ణయం
- ఐదేళ్ల కాలంలో తీసుకున్న రుణాలకు వర్తింపు
- 2018 డిసెంబరు 11 కటాఫ్ తేదీగా నిర్ణయం
- 2018 డిసెంబరు 12 నుంచి 2023 డిసెంబరు 9 వరకు పరిగణన
- మీడియాకు వివరాలు వెల్లడించిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జూన్21(( నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 2లక్షల వరకు రుణమాఫీ చేయాలని నిర్ణయించింది. ఏకమొత్తంలో రణమాఫీ చేయడంతో పాటు, విధివిధానాలను రూపొందించనుంది. ఈ క్రమంలో రుణాల మాఫీకి మంత్రివర్గం ఆమోదం ఇచ్చింది. రుణమాఫీకి కటాఫ్ నిర్ణయించింది. డిసెంబర్ 9వ తేదీని రుణమాఫీ కటాఫ్ తేదీగా ఏకగ్రీవ తీర్మానం చేసింది రాష్ట్ర కేబినెట్. అంతేకాదు.. రుణాలన్నింటినీ ఏకకాలంలో మాఫీ చేయాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయించింది. డిసెంబర్ 9, 2023 ముందు నాటికి తీసుకున్న రుణాలన్నింటినీ ఒకే విడతలో మాఫీ చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రంలోని 47 లక్షలకు పైగా మంది రైతులకు ఊరట లభించనుంది. న్నికల హామీలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి రైతుల రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే.

➤ మిగతా 2వ పేజిలో..

## స్పీకర్‌గా అయ్యన్న పాత్రుడు ఏకగ్రీవ ఎన్నిక

అమరావతి,జూన్21( నిజం చెపుతాం న్యూస్ )ఏపీ అసెంబ్లీ స్పీకర్‌గా అయ్యన్నపాత్రుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్పీకర్ పదవి కోసం ఒకే ఒక నామినేషన్ రావడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. తెదేపాలో సీనియర్ నేతగా కొనసాగుతున్న అయ్యన్న.. కూటమి ఎమ్మెల్యేల్లో అత్యంత సీనియర్ నేత. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టిన ఏడాది 1983లో తొలిసారి నర్సీపట్నం నుంచి విజయం సాధించారు. ఇప్పటి వరకు ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఒకసారి అనకాపల్లి ఎంపీగానూ విజయం సాధించారు. పలుశాఖలకు మంత్రిగా పనిచేశారు. గతంలో కంటే ఈసారి 24,756 ఓట్ల మెజార్టీతో నర్సీపట్నం ప్రజలు గెలిపించారు. ఏకగ్రీవం కావడంతో శనివారం ఉదయం అసెంబ్లీలో అధికారిక ప్రకటన చేయనున్నారు. తదుపరి ఆయనను స్పీకర్ స్థానంలో కూర్చోబెడతారు.

## చొప్పదండి ఎమ్మెల్యే సత్యం భార్య ఆత్మహత్య

- భర్తకు ఫోన్ చేసిన మరుక్షణం ఉరేసుకుని బలవన్మరణం
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

కరీంనగర్/హైదరాబాద్,జూన్21( నిజం చెపుతాం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భార్య రూపాదేవి ఆత్మహత్య చేసుకున్నారు. హైదరాబాద్ అల్వాల్ పంచశీల కాలనీలోని ఇంట్లో గురువారం రాత్రి ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డారు. గత 12 సంవత్సరాల క్రితం రూపదేవిని ప్రేమించి వివాహం చేసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.. భార్య రూపాదేవి మధ్య మనస్పర్థలు ఉన్నట్లు అనుమానం వ్యక్తమవుతుంది. రూపాదేవి మేడ్చల్ మునిరాబాద్‌లోని

➤ మిగతా 2వ పేజిలో..

## రాష్ట్రంలో ఘనంగా యోగా వేడుకలు

- నిజాం కాలేజీ గ్రౌండ్స్‌లో పాల్గొన్న కిషన్ రెడ్డి
- దేశవ్యాప్తంగా ఘనంగా వేడుకలు



న్యూఢిల్లీ/హైదరాబాద్,జూన్21( నిజం చెపుతాం న్యూస్ )

యోగా అంటే శరీరాన్ని, మనసును కలిపే పక్రియ అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని నిజాం కాలేజీ గ్రౌండ్స్‌లో నిర్వహించిన యోగా మహోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రాణులు ప్రకృతితో మమేకమవ్వడమే యోగా అంతరార్థమని తెలిపారు. ఇవాళ ప్రపంచమంతా యోగా వైపు చూస్తోందని చెప్పారు. యోగా అలవాటు చేసుకుంటే విజయాలన్నీ చేకూరతాయన్నారు. ప్రధానిగా మోదీ నిర్ణయాన్ని ప్రపంచమంతా ఆచరిస్తోందని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు. మోదీ వల్ల యోగాకు అన్ని దేశాల్లో ప్రాముఖ్యత లభించిందని తెలిపారు. కులమతాలకు అతీతంగా అందరూ నేర్చుకోవాల్సిన విద్య యోగా అని వివరించారు.

➤ మిగతా 2వ పేజిలో..



## ఆంధ్రా అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

సభ్యులతో ప్రమాణం చేయించిన ప్రొటెం స్పీకర్

తొలుత చంద్రబాబు, తరవాత పవన్ కళ్యాణ్ ప్రమాణం

తదుపరి ప్రమాణం చేసిన మాజీ సిఎం జగన్

అమరావతి,జూన్21 నిజం చెపుతాం న్యూస్ )

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. శాసనసభలో తొలుత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎమ్మెల్యేలుగా ప్రమాణం చేశారు. ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మంత్రులు అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, నారా లోకేశ్, నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, టీజీ భరత్, డోలా బాల వీరాంజనేయస్వామి, బీసీ జనార్దన్‌రెడ్డి, సవిత, గుమ్మడి సంధ్యారాణి, కందుల దుర్గేశ్, ఎన్ఎండీ ఫరూక్ ప్రమాణం చేశారు. పొంగూరు నారాయణ, కొలుసు పార్థసారథి, ఆనం రామనారాయణరెడ్డి, రామ్‌ప్రసాద్‌రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, కొల్లు రవీంద్ర, సత్యకుమార్, అనగాని సత్యప్రసాద్, కొండపల్లి శ్రీనివాస్, వాసంసెట్టి సుభాష్ తదితరులతో ప్రొటెం స్పీకర్ ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం మిగతా సభ్యులు ప్రమాణం చేశారు.

## రాజ్యసభ పక్షనేతగా జెపి నడ్డా ?

**నాలుగు రాష్ట్రాల ఎన్నికల కోసం నడ్డా కొనసాగింపు**

న్యూఢిల్లీ,జూన్21((( నిజం చెపుతాం న్యూస్ )

బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా రాజ్యసభలో ఆ పార్టీ నేతగా కొనసాగే అవకాశాలున్నాయని తెలుస్తోంది. జేపీ నడ్డా బీజేపీ అధ్యక్ష పదవి ఈ నెలతో ముగియనుంది. అయితే మరికొద్ది మాసాల్లో నాలుగు రాష్ట్రాలఅసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికల క్రతువు పూర్తయ్యే వరకు పార్టీ అధినేతగా కొనసాగాలంటూ పార్టీలోని అగ్రనాయకత్వం జేపీ నడ్డాకు సూచించినట్లు సమాచారం. అనంతరం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా మరొకరికి నియమించే అవకాశముంది. ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్ నుంచి జేపీ నడ్డా రాజ్యసభకు ఎన్నికైన సంగతి తెలిసిందే. తాజాగా మోదీ కేబినెట్‌లో ఆయన ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మోదీ తొలి కేబినెట్‌లో సైతం ఆయన ఇదే శాఖను నిర్వహించారు. ఇక 2020లో బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డా బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. మరోవైపు జేపీ నడ్డాకు కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిగా అదనపు బాధ్యతలు అప్పగించిన విషయం విధితమే.

## బిఆర్ఎస్‌కు భారీ షాక్



- కాంగ్రెస్ ఆకర్ష్‌కు పోచారం అట్రాక్షన్
- కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నేత పోచారం
- పోచారం ఇంటికి వెళ్లి పార్టీలోకి ఆహ్వానించిన సిఎం రేవంత్
- తండ్రీకొడుకులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం
- తెలంగాణ అభివృద్ధి కోసమే పార్టీ మారుతున్నట్లు ప్రకటన
- రైతు సంఓమం కోసమే అని ప్రకటించిన శ్రీనివాసరెడ్డి


హైదరాబాద్,జూన్21(( నిజం చెపుతాం న్యూస్ )

భారాసకు భారీ షాక్ తగిలింది. తెలంగాణ మాజీ స్పీకర్, భారాస బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పోచారంతో పాటు ఆయన కుమారుడూ కాంగ్రెస్‌లో చేరారు. ఎన్నికల సందడి సద్దు మణగడంతో కాంగ్రెస్ ఆకర్ష్‌కు పదను పెట్టింది. చాపకింది నీరులా వ్యయహారం చక్కబడింది. అనూహ్యంగా పోచారం శ్రీనివాసరెడ్డి స్వయంగా సిఎం రేవంత్‌ను తన ఇంటికి ఆహ్వానించారు. దీంతో సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపి బలరామ్ నాయక్ తదితరులు నేగా పోచారం ఇంటికి వెళ్లారు. కాసేపట్లోనే ఈ ప్రకటన వచ్చింది. అనంతరం రేవంత్, పోచారం మీడియాతో మాట్లాడారు. రైతుల సంక్షేమానికి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఎన్నో సేవలందించారని రేవంత్‌రెడ్డి అన్నారు.

➤ మిగతా 2వ పేజిలో..

## రెండురోజుల పర్యటనకు బంగ్లా ప్రధాని రాక

➤ మిగతా 2వ పేజిలో..



# 2 లక్షల రుణమాఫీ

➢ మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో రుణామాఫీలు చేస్తామని హామీ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. అయితే, లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఉండటం కారణంగా ఆలస్యమైంది. ఇప్పుడు ఎన్నికల కోడ్ లేకపోవడంతో రుణాల మాఫీపై స్పీడ్ పెంచింది సర్కార్. ప్రధానంగా ఆగస్ట్ 15 లోపు రైతు రుణాలు మాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఆ ప్రకటన మేరకు.. ప్రభుత్వం స్పీడ్ పెంచింది. రైతు రుణాల మాఫీ ప్రధానంశంగా రాష్ట్ర మంత్రివర్గం శుక్రవారం నాడు భేటీ అయ్యింది. ఈ భేటీలో రైతు రుణమాఫీ ఎలా చెయ్యాలి. దశల వారీగా చేయాలా? ఒకేసారి చేయాలా? అర్హులు ఎవరు? ఎవరి రుణాలు మాఫీ చేయాలి? అంశాలపై కూలంకశంగా చర్చించారు. అనంతరం.. రైతు రుణమాఫీని ఏకకాలంలో చేయాలని తీర్మానం చేశారు. అది కూడా ఆగస్ట్ 15 లోపు ఈ పక్రియ పూర్తి చేయాలని నిర్ణయించారు. రుణమాఫీపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ 9 2023లోపు తీసుకున్న రుణాలన్నీ మాఫీ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రైతు రుణమాఫీ, రైతు భరోసా, పంటల బీమా, మద్దతు ధరపై ఈ కేబినెట్ సమావేశంలో ప్రధానంగా చర్చించి తుది నిర్ణయం తీసుకుంది. ఇందుకు అవసరమైన నిధుల సమీకరణతో పాటు విధివిధానాలను కూడా చర్చించి ఒక నిర్ణయం తీసుకోనున్నారు. అయితే.. ఈ పథకాలకు ఎవరెవరు అర్హులు అన్న దానిపై నిర్ణయం కూడా తీసుకోనున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఐటీ ట్యాక్స్ చెల్లింపు దారులు రైతు రుణమాఫీ వర్తించే అవకాశం లేదు. ఇప్పటికే అధికారులు మహారాష్ట్ర, రాజస్థాన్ వెళ్లి అక్కడ అధ్యయనం చేసి నివేదిక సమర్పించారు అధికారులు. ఈ కేబినెట్ మొత్తం రైతులకు సంబంధించిన ప్రయోజనాలపైనే ఎక్కువగా చర్చించారు. కేబినేట్ భేటీ అనంతరం మంత్రులతో కలిసి సిఎం రేవంత్ రెడ్డి వివరాలను మీడియాకు వెల్లడించారు. వ్యవసాయాన్ని పండుగ చేయడమే కాంగ్రెస్ విధానమని, రైతులకు ఏక కాలంలో రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ.. ఏదైనా మాట చెబితే అది శిలా శాసనం. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొని నిలబడి.. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం మా నాయకుల గొప్పతనం.. కమిట్ మెంట్. 2022 మే 6 వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ రుణమాఫీ హామీ ఇచ్చారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రూ. 2లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేయాలని కేబినెట్ నిర్ణయించిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గత ప్రభుత్వం 2014, 2018లో రుణమాఫీ చేసింది. మొదటిసారి రూ. 16వేల కోట్లు, రెండో సారి రూ. 12వేల కోట్లు రుణమాఫీ చేసింది. అప్పటి ప్రభుత్వం 2018 డిసెంబరు 11 కటాఫ్ తేదీగా నిర్ణయించింది. మా ప్రభుత్వం 2018 డిసెంబరు 12 నుంచి మొదలు పెట్టి.. 2023 డిసెంబరు 9 వరకు కటాఫ్ తేదీగా పరిగణనలోకి తీసుకుంది. ఐదేళ్ల మధ్య కాలంలో ఈ రాష్ట్రంలో ఉన్న రైతులు తీసుకున్న రుణాలు రూ. 2లక్షల వరకు మాఫీ చేయాలని కేబినెట్ నిర్ణయించింది. రుణమాఫీతో 47 లక్షల మంది రైతులకు లబ్ది చేకూరనుందని తెలిపారు. రుణమాఫీ విధివిధానలను జివోలో తెలియచేస్తామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు భరోసా అమలుపై మంత్రివర్గ ఉపసంఘం వేశామని అన్నారు. డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో కమిటీ విధివిధానాలు ఖరారు చేస్తుందని అన్నారు. జులై 15లోపు ఉప సంఘం నివేదిక ఇస్తుంది. ఆ నివేదిక ఆధారంగా రైతు భరోసా విధివిధానాలు ఖరారు చేస్తాం. రుణమాఫీ కోసం రూ. 31వేల కోట్లు అవసరమని అంచనా వేశాం. రుణమాఫీకి సంబంధించి ప్రభుత్వ నిర్ణయాలను ఇకపై మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అందిస్తారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మీడియా సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, జూపల్లి, కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే రైతు రుణాలను ఒకే దఫాలో మాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నారు. అయితే, ఎలాంటి షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని కోరుతున్నారు.

# సుస్థిరతకే దేశ ప్రజల ఓటు

➢ మొదటి పేజీ తరువాయి

ఉన్న ప్రధాని శుక్రవారంనాడిక్కడ ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ, ప్రజల అంచనాలకు అనుగుణంగా తమ ప్రభుత్వం ఫలితాలు చూపెట్టిందని, పనితీరు ఆధారంగానే ప్రజలు 60 ఏళ్ల తర్వాత వరుసగా మూడోసారి తమ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని చెప్పారు. తమకంటే ముందు అధికారంలో ఉన్న ప్రభుత్వాలను ప్రస్తావిస్తూ, గత శతాబ్దంలోని చివరి దశాబ్దంలో అస్థిర ప్రభుత్వాలను చూశామనీ, పదేళ్లలో ఐదుసార్లు ఎన్నికలు జరిగాయని అన్నారు. ఎన్నికలకే దేశం పరిమితమైందే కానీ ఎలాంటి ప్రగతి సాధించలేకపోయిందన్నారు. ఇలాంటి అస్థిరత, అనిశ్చితి సమయంలో ఇండియాను ముందుకు తీసుకువెళ్తేందుకు తాము పగ్గాలు చేపట్టామని, పలు ఒడిదుడుకులను ఎదుర్కొన్నామని చెప్పారు. ఇదంతా గతమని, ఇప్పుడు ఇండియా సుస్థిర ప్రభుత్వ శకంలోకి అడుగుపెట్టిందని, ప్రజాస్వామ్యం మరింత పటిష్టమైందని అన్నారు. ప్రజాస్వామ్య పటిష్టతలో జమ్మూకశ్మీర్ పాత్ర కీలకమని చెప్పారు. మానవత్వం, ప్రజాస్వామ్యం, కశ్మీరియత్ కోసం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి కన్నకలలు సాకారం కానున్నాయని అన్నారు. ఈ ఎన్నికలతో జమ్మూకశ్మీర్ ప్రజలు స్థానిక ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడం, తద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవడం జరుగుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సన్నాహకాలు సైతం జరుగుతున్నాయని చెప్పారు. రూ. 1,500 కోట్ల విలువచేసే 84 ప్రధాన అభివృద్ధి ప్రాజెక్టులను గురువారం ప్రారంభించనున్నట్టు కూడా ప్రధాని ఈ సందర్భంగా ప్రకటించారు. రూ. 1,800 కోట్లతో వ్యవసాయరంగానికి చెందిన ప్రాజెక్టులను ప్రారంభించ నున్నామని, కొత్త జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలు నిర్మించనున్నామని చెప్పారు. గత పదేళ్లలో కశ్మీర్ స్టార్టప్‌లు, స్కిల్ డవలప్‌మెంట్, క్రీడల్లో ముందుకు దూసుకెళ్లోందని, పాలిటెక్నిక్ సీట్లు పెరిగాయని, న్యూ స్కిల్స్‌కు అవకాశాలు పెరగాయని, ఐఐటీ, ఐఐఎం, ఎయిమ్స్ నిర్మాణాలతో పాటు కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణం కూడా జరుగుతోందని చెప్పారు. జమ్మూకశ్మీర్‌లో శాంతి స్థాపనకు అవరోధం కలిగిచే టెర్రరిస్టులకు గుణపాఠం చెప్పేందుకు తమ ప్రభుత్వం ఎంతమాత్రం వెనుకాడదని స్పష్టం చేశారు.

# రెండురోజుల పర్యటనకు బంగ్లా ప్రధాని రాక

## షేక్ హసీనాకు ఎయిర్‌పోర్టులో స్వాగతం

న్యూఢిల్లీ,జూన్21( ( నిజం చెపుతాం న్యూస్ )

బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా రెండు రోజుల పర్యటన కోసం శుక్రవారం భారత్ చేరుకున్నారు. న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బంగ్లా ప్రధాని హసీనాకు కేంద్ర సహాయ మంత్రి కృతివర్ధన్ సింగ్ స్వాగతం పలికారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా భారత్ పర్యటనతో ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత బలపడతాయని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. భారత్ పొరుగునున్న దేశాల్లో నమ్మకమైన కీలక భాగస్వామి దేశం బంగ్లాదేశ్ అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం కొత్తగా ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత.. దేశానికి వస్తున్న ద్వైపాక్షిక దేశం బంగ్లాదేశ్ అని కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ పర్యటనలో ద్వైపాక్షిక చర్చల్లో భాగంగా భారత రాష్ట్రపతి దౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌తోపాటు ప్రధాని నరేంద్ర మోదీతో బంగ్లా ప్రధాని హసీనా సమాశమవనున్నారు. మరోవైపు జూన్ 9వ తేదీ ప్రధాని మోదీతోపాటు ఆయన కేబినెట్ ప్రమాణ స్వీకారం చేసింది. ఈ కార్యక్రమానికి వివిధ దేశాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. వారిలో బంగ్లా ప్రధాని షేక్ హసీనా కూడా ఉన్నారు. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో బంగ్లా ప్రధాని షేక్ హసీనా భేటీ అయిన విషయం విధితమే.

# బిఆర్ఎస్‌కు భారీ షాక్

➢ మొదటి పేజీ తరువాయి

తమ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని.. ఈ విషయంలో పోచారం సూచనలు స్వీకరిస్తామని చెప్పారు. వ్యవసాయం దండగ కాదని.. పండగ చేసే బాధ్యత తమదని చెప్పారు. రైతు సంక్షేమ రాజ్యం కోసం సహకరించే అందరి మద్దతు తీసుకుని ముందుకెళ్తామన్నారు. పోచారం లాంటి వారి సలహాలు తీసుకుని ముందుకు వెళతామని అన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా పోచారం శ్రీనివాస్ రెడ్డిని కలిసి పార్టీలోకి ఆహ్వానించామన్నారు. అండగా పెద్దలు నిలబడాలని కోరినట్టు వెల్లడించారు. తెలంగాణ రైతుల సంక్షేమం కోసం పోచారం కాంగ్రెస్‌లో చేరారని తెలిపారు. 'రైతుల సంక్షేమంపై వారి సలహాలు సూచనలు తీసుకుని ముందుకెళతాం. రైతు రుణమాఫీ విధివిధానాలపై మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోబోతున్నాం. భవిష్యత్‌లో పోచారం శ్రీనివాస్ రెడ్డికి సముచిత గౌరవం ఇస్తాం. నిజామాబాద్ జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ఆయన సహకారం తీసుకుంటాం. ఇది రైతు రాజ్యం.. రైతు సంక్షేమ రాజ్యం.. రైతు సంక్షేమం కోసం అవసరమైన అందరినీ కలుపుకుని పోతాం.' అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఉదయం పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇంటికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలిసి వెళ్లి పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. ఇప్పటికే ప్రాథమిక చర్చలు పూర్తి అయిన వేళ ఇవాళ మర్యాదపూర్వకంగా కలిసి పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు. సుమారు రెండు గంటల చర్చల అనంతరం పార్టీలో చేరుతున్నట్టు మాజీ స్పీకర్ పోచారం మీడియాకు తెలిపారు. రైతు బిడ్డను కాబట్టి.. వ్యవసాయంతో ఉన్నటువంటి అనుబంధం తెలుసు కాబట్టి వారు తీసుకుంటున్న నిర్ణయాలకు అండగా ఉండాలని, రైతులు బాగుపడాలని, వారి కష్టాలు తీరాలని ఉద్దేశంతో రేవంత్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరాను. కొన్ని సమస్యలు వస్తాయి.. వాటిని అధిగమిస్తూ ముందుకు వెళ్తున్నారు. వారి కేబినెట్‌ను అభినందిస్తున్నాను. నా జీవితంలో రాజకీయంగా ఆశించేది ఏం లేదు. రైతులతో పాటు వ్యవసాయం బాగుండాలి. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రగతిలో చేదోడు వాదోడుగా ఉండాలని నిర్ణయించుకున్నాను అని పోచారం తెలిపారు. టీఆర్ఎస్ కంటే ముందు టీడీపీలో ఉన్నాను. ఆనాడు ఉన్న పరిస్థితులను బట్టి టీఆర్ఎస్‌లో చేరాను. కాంగ్రెస్ పార్టీతోనే నా రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. మళ్లీ చివరగా రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరాను. రేవంత్ కార్యక్రమాలు నచ్చి వారి నాయకత్వాన్ని బలపరచాలని కాంగ్రెస పార్టీలో చేరాను. రైతుల సంక్షేమాన్ని మాత్రమే నేను కోరుకుంటున్నాను. రేవంత్‌ను భగవంతుడు ఆశీర్వదించాలని ప్రార్థిస్తున్నానని పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక జరుగుతున్న పరిణామాలను గమనిస్తు

న్నానని.. సీఎం రేవంత్‌ను మనస్ఫూర్తిగా ఇంటికి ఆహ్వానించానని పోచారం తెలిపారు. రైతు సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టుల ప్రగతికి తీసుకున్న నిర్ణయాలు ఆమోదయోగ్యంగా ఉన్నాయన్నారు. తాను రైతుబిడ్డనని.. అందుకే ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు అండగా ఉండాలనే రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరినట్లు వివరించారు. సమస్యలను అధిగమిస్తూ సీఎం రేవంత్ ధైర్యంగా ముందుకెళ్తున్నారు. నా జీవితంలో ఆశించేది రైతు సంక్షేమం తప్ప ఇంకేమీ లేదు. గతంలో వ్యవసాయ మంత్రిగా పనిచేశాను. అందరి సహకారంతో రాష్ట్ర భవిష్యత్ కోసం పనిచేస్తాం. నా రాజకీయ జీవితం ప్రారంభమైందే కాంగ్రెస్‌తో. ఆ తర్వాత తెదేపా, భారాసలో పనిచేశాను. రేవంత్ చేపడుతున్న కార్యక్రమాలకు అండగా ఉండాలనే కాంగ్రెస్‌లో చేరాను. తను ఇప్పుడు పదవులకోసం పాకులాడే అవసరం లేదన్నారు. 20 ఏళ్లు రాష్టానికి నాయకత్వం వహించే ఓపిక ఆయనకు ఉంది. మాకు వయసైపోయింది.. పనిచేసే నాయకుడిని ప్రోత్సహించాలని పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో ఇటివల పార్లమెంట్ ఎన్నికల్లో విఫలమైన బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి ప్రస్తుతం దారుణంగా తయారైంది. పార్టీలోని కీలక నేతలు క్రమంగా పార్టీని వీడుతున్నారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ మాజీ శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ క్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లగా, శ్రీనివాస్ రెడ్డితో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భేటీ అయ్యారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడ నియోజకవర్గం నుంచి 2009 నుంచి 2023 వరకు వరసగా ఐదు సార్లు ఎమ్మెల్యేగా ఎంపిక కావడం విశేషం. ఆ క్రమంలోనే పోచారం తెలంగాణ ప్రభుత్వంలో 2014-2019 వరకు వ్యవసాయ మంత్రిగా, 2019 జనవరి 17 నుంచి 2023 డిసెంబర్ 6 వరకు తెలంగాణ శాసనసభ స్పీకర్‌గా పనిచేశారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ నుంచి కీలక నేతలైన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎంపీ రంజిత్ రెడ్డి, కేకే, కడియ శ్రీహరి, కడియం కావ్యాలు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. అంతేకాదు మరికొన్ని రోజుల్లో ఇంకొంత మంది నేతలు కూడా కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. నేపథ్యంలోనే పోచారంతో సీఎం భేటీపై ఎమ్మెల్యే దానం నాగేందర్ రెడ్డి స్పందించారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో 20 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేరనున్నట్లు తెలిపారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందని స్పష్టం చేశారు. కేసీఆర్ విధానాలే బీఆర్ఎస్ పార్టీని ముంచాయని వ్యాఖ్యానించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డే కాదు, చాలామంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని దానం అన్నారు. ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్లో బీఆర్ఎస్ మొత్తం ఖాళీ అవుతుందన్నారు. ఇక చేరనున్న వారిలో కాలే యాదయ్య, అరికపూడి గాంధీ, గూడెం మహిపాల్ యాదవ్, ముఠా గోపాల్, సుధీర్ రెడ్డి, కుత్బుల్లా పూర్ ఎమ్మెల్యే వివేకానంద్, కొత్త ప్రభాకర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్ ఉన్నారని చెప్పారు. దీంతోపాటు మల్లారెడ్డి కూడా కాంగ్రెస్ లో చేరడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. చేరికలపై రెండు మూడు రోజులుగా సీఎం నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, సునీల్ కనుగోలు చర్చించారని అన్నారు. మరోవైపు హరీష్ రావుతో కలిసి పలువురు బీజేపీకి వెళ్లేందుకు ట్రై చేస్తున్నట్లు తెలిపారు. ఈ విధంగా బీఆర్ఎస్ పార్టీ నుంచి అందరు నేతలు వెళ్లి పోతే ఇక చివరికి మిగిలేది కేసీఆర్, ఆయన కొడుకు కేటీఆర్, కుమార్తె కవిత, మేనల్లుడు హరీశ్ రావు మాత్రమే మిగిలే విధంగా అనిపిస్తుంది.

# చొప్పదండి ఎమ్మెల్యే సత్యం భార్య ఆత్మహత్య

➢ మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు.గత సంవత్సర కాలంగా కొంపల్లిలో పేట్ బషీరాబాద్ లోని దవేరియా విల్లాస్ లోని నివాసం ఉండేవారు. అయితే గత నెల రోజుల క్రితమే హైదరాబాద్, అల్వాల్ లోని పంచశీల కాలనీ రోడ్ నెంబర్ 12కి షిఫ్ట్ అయ్యారు. ఎమ్మెల్యే సత్యం– రూపదేవికి ఇద్దరు పిల్లలు. కుమారుడు యోజిత్ (11 ) , కుమార్తె రిషిక శ్రీ (9). గత కొంతకాలంగా ఎమ్మెల్యే దంపతుల మధ్య విభేదాలు ఉన్నట్లు సమాచారం. రూపాదేవి తాను చనిపోతున్నట్లు వీడియో కాల్ చేసి ఎమ్మెల్యే సత్యంకు చెప్పగా.. ఆయన వెంటనే చొప్పదండి నుంచి కారులో హైదరాబాద్ కు బయలుదేరారు. అయితే ఆల్వాల్ చేరుకునేలోగానే రూపాదేవి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఇంటి సమీపంలో ఉన్న లేనివో ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె చనిపోయారని వైద్యులు తెలిపారు. భార్య మృతిని తట్టుకోలేక ఎమ్మెల్యే సత్యం హాస్పటల్లో స్పృహ తప్పి పడిపోయారు. కొంపెల్లిలోని ఓ ప్రవేట్ ఆస్పత్రిలో ఉన్న ఎమ్మెల్యేని మేడిపల్లి సత్యాన్ని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని ఆత్మహత్యకు గల కారణాలపై విచారణ చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి మృతదేహాన్ని ఉదయం తరలించారు. ఆమె బలవన్మరణానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

# రాష్ట్రంలో ఘనంగా యోగా వేడుకలు

➢ మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్‌లోని కన్హ శాంతివనంలో నిర్వహించిన యోగా దినోత్సవ కార్యక్రమలో తెలంగాణ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ పాల్గొన్నారు. వరంగల్‌లోని సీకేఎం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో చినజీయర్ స్వామి పాల్గొన్నారు. కరీంనగర్‌లోని జ్యోతినగర్ మున్సిపల్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొని యోగాసనాలు వేశారు. ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేయడంతో పాటు మరో పది మందితో యోగా చేసేలా కృషి చేయాలని బండి సంజయ్ పేర్కొన్నారు. యోగా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు మాత్రమే కాకుండా ప్రతి నిత్యం యోగా చేయడం అలవర్చుకోవాలని సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించు కుని దేశవ్యాప్తంగా యమోగా వేడుకలు ఘనంగా జరిగాయి. పలు రాష్ట్రాల్లో యోగాలో మంత్రులు, ప్రముఖులు పాల్గొన్నారు. బిజెపి అధ్యక్షుడు నడ్డా, కేంద్రమంత్రులు యోగా డేలో యోగాసస నాలు వేశారు. ఈ కార్యక్రమానికి వందల సంఖ్యలో చిన్నారులతో పాటు పలువురు హాజరయ్యారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 2015 నుండి ఏటా జూన్ 21న జరుపుకుంటున్నారు. పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం యోగా వేడుకల్లో పాల్గొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని రాష్ట్రంలో ఘనంగా నిర్వహించారు. నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ యోగాసనాలు వేశారు. స్వచ్ఛంద, ఆధ్మాత్మిక సంస్థలు ఆధ్వర్యంలో పలుచోట్ల యోగా శిక్షణ శిబిరాలు ఏర్పాటుచేశారు. యోగా విశిష్టతలు, దాని ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఆస్తులు, అంతస్తులు ఎన్ని ఉన్నా ప్రయోజనం లేదని సంపూర్ణ ఆరోగ్యమే ఓ వరమని మంత్రులు పలువురు చెప్పారు. నిత్యం యోగాసనాలు వేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చుని... ఒత్తిళ్లను దూరం చేసుకోవచ్చని తెలిపారు. మరోవైపు పలుచోట్ల మంత్రులు, ప్రజలు యోగా వేడుకల్లో పాల్గొన్నారు. మంత్రులందరూ ఉత్సాహంగా యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమానికి పట్టణ వాసులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. విద్యార్థినీ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని ఆసనాలు వేశారు. యోగా ప్రాధాన్యతను వివరిస్తూ... ఆసనాల వల్ల కలిగే ప్రయోజనాలను శిక్షకులు వివరించారు.

## జాతీయ యోగా దినోత్సవ వేడుకలు





మిర్యాలగూడ టౌన్ జూన్ 21 (నిజం చెపుతాం). ఈరోజు మిర్యాలగూడ లోని సుందరయ్య పార్క్ లో ఘనంగా యోగా గురుజీల సన్మానం యోగాసనాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో వివేకానంద యోగా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ప్రముఖ యోగ గురువు ఇంద్రా రెడ్డి గారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వాణిజ్య వ్యాపారవేత్తలు కాలేజీ ప్రొఫెసర్ వివిధ రంగాల వారు పాల్గొన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త గోళ్ళ వేణు గారు మాట్లాడుతూ సనాతన ఋషులు మనకు అందించిన వరం యోగ. ఈ యోగా వలన మానసిక ప్రశాంతత శారీరక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. అభివృద్ధి చెందిన దేశాలు అమెరికా ఇతర దేశాల్లో కూడా యోగాకు ఇప్పుడు మంచి ప్రాధాన్యత ఉంది అని అన్నారు. అందరూ ఈ యోగాని రోజువారి జీవనశైలిలో భాగంగా చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ వేణు గుంటూరు శ్రీను వీరమల్లు రాయుడు రాపోలు శ్రీను యుగంధర్ రెడ్డి హనుమంత రెడ్డి వెంకట్ తెలుగు ప్రొఫెసర్ మూర్తి సీనియర్ ఫోటోగ్రాఫర్ పాల్గొన్నారు

## జాతీయస్థాయిలో వైద్య విద్య ప్రవేశానికి జరిగిన నీట్ పరీక్షల అక్రమాలపై ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం



చౌటుప్పల్,జూన్ 22 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మండల కేంద్రం లో ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు చౌటుప్పల్ మండల మున్సిపల్ కాంగ్రెస్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జాతియ స్థాయిలో వైద్య విద్య లో ప్రవేశానాకి నిర్వహించే నీట్ లో జరిగిన అక్రమాలు, పేపర్ లీకేజీలకు నిరసనగా కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల చేస్తున్న మొండి వైఖరిని నిరసిస్తూ మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేసి, మోడీ దిష్టి బొమ్మను ధగ్ద%శీ% చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వెంటనే నీట్ పరీక్ష రద్దు చేసి వెంటనే మరల పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనా రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్,మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్,సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్,నాయకులు ఏంఏ ఖయ్యూం, బొడిగే బాలక్రిష్ణ,బ్లాక్ కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షులు ఉదరి నర్సింహా,ఎన్ఎస్ యుఐ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు రాచకొండ భార్గవ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదగోని శేఖర్ గౌడ్,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు ఉదరి శ్రీనివాస్,ఢిల్లీ శేఖర్ రెడ్డి,చెరుకు లింగస్వామి గౌడ్, దేపా రాజు,ఉడుగు రమేష్,తగరం నాగరాజు,ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షులు బోయ నవీన్,లచ్చు నాయక్,వెంకట్ యాదవ్,పున్న శివ,ఉదయ్,మధు, అజయ్,ముజాయిద్ తదితరులు పాల్గోన్నారు.

## దత్తత తీసుకున్న ప్రాథమిక పాఠశాలకు నోట్ బుక్స్ బ్యాగ్స్ అందజేసిన భన్సీలాల్



సంస్థాన్ నారాయణపురం జూన్ 21(నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని వాచ్య తండాలోని ప్రాథమిక పాఠశాలను దత్తతకు తీసుకున్న భన్సిలాల్ తాను ఇచ్చిన మాటప్రకారం పిల్లలకు కావలిసిన నోట్ బుక్స్,పెన్సిల్,పెన్నులు, అందజేశారు.ఇంకా పాఠశాలకు కావలసిన సదుపాయాలు సమకూరుస్తానన్నారు. గ్రామస్తులు అందరూ పిల్లలందరికి చదువు నేర్పించి వారి బంగారు భవిష్యత్తు బాటలు వేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతి సెక్రటరీ నరేందర్,రాజు నాయక్,ఉపాధ్యాయులు లింగయా,వాలెంటిర్,అంగన్వాడీ టీచర్,ఆశ వర్కర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంత్రివర్గంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి స్థానం కల్పించాలి



**కాంగ్రెస్ పార్టీ నాయకులు సభావాత్ శ్రీధర్ నాయక్**

సంస్థాన్ నారాయణపురం జూన్21(నిజంచెపుతాం):

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ విస్తరణ చేపట్టి సమర్థవంతుడైన ప్రజా నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సభావత్ శ్రీధర్ నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అసెంబ్లీ,పార్లమెంటు ఎన్నికల్లో బలమైన ముద్రవేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రివర్గంలో స్థానం కల్పించినట్లయితే మునుగోడు నియోజవర్గం తో పాటు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో పోవడానికి కృషి చేస్తారని అన్నారు.

## బీర్ల అయిలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

**కురుమ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు డా.కంకల ఎలెందర్**



యాదగిరిగుట్ట,జూన్21(నిజంచెపుతాం)

బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని కురుమ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు

డా. కంకల ఎలెందర్ డిమాండ్ చేశారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 40 లక్షల జనాభా ఉన్నటువంటి గొల్లకురుమలకు మంత్రివర్గ విస్తరణలో సముచిత స్థానం కల్పించాలన్నారు. నీతికి, నిజాయితీకి మారుపేరైనా కురుమలు అంతే నిబద్ధతతో పనిచేస్తారన్నారు.శాసనసభ ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీతో గెలిచిన బీర్ల అయిలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.రాబోయే మంత్రివర్గ విస్తరణలో బీర్ల అయిలయ్య కు మంత్రివర్గంలో స్థానం కల్పించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కురుమ విద్యార్థి సంఘం నాయకులు డా.బర్ల మహేందర్,కుమారస్వామి, మహేశ్,రమేశ్,నరేందర్ తదితరులు పాల్గోన్నారు.

## బీర్ల ఐలయ్యకి మంత్రి పదవి ఇవ్వాలి



**గొల్ల కురుమలకు అవకాశం ఇవ్వాలి**
**:యువజన కాంగ్రెస్ నాయకులు**
**గుండెబోయిన నవీన్ యాదవ్**

ఆత్మకూర్ (ఎం) జూన్ 21 (నిజం చెపుతాం) పల్లెర్ల గ్రామంలో యువజన కాంగ్రెస్ మండల నాయకులు గుండెబోయిన నవీన్ యాదవ్ వారి నివాసంలో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గొల్ల కురుమల ముద్దుబిడ్డ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి త్వరలో జరగబోయే మంత్రి వర్గ విస్తరణలో మంత్రి పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని ప్రభుత్వ పెద్దలను కోరారు.

## బీసీల ముద్దుబిడ్డ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి..



బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నర్సింహ్మా కురుమ

సంస్థాన్ నారాయణపురం జూన్ 21(నిజంచెపుతాం):బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నర్సింహ్మా కురుమ డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గానికి చెందిన బీర్ల ఐలయ్యను జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించడానికి అగ్రకుల బడా నేతలు అందరూ ఏకమైన ప్రజలు ఆయనకు మద్దతుగా నిలిచి అత్యధిక మెజార్టీతో గెలిపించుకున్నారని అన్నారు.రాష్ట్రంలో 45 లక్షల జనాభా ఉన్నటువంటి కురుమ సామాజిక వర్గానికి చెందిన. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య కురుమ త్యాగాలను గుర్తించి కురుమలకు మంత్రివర్గ విస్తరణలో సముచిత స్థానం కల్పించాలన్నారు.నీతికి, నిజాయితీకి మారుపేరైనా కురుమలు అంతే నిబద్ధతతో పనిచేస్తారన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో గొల్ల కురుమలు కాగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఆ పార్టీకి అండగా నిలిచారని ఈ సందర్భంగా గుర్తుచేశారు.వారికి ప్రతినిధిగా ఉన్న శాసనసభ ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీతో గెలిచిన బీర్ల ఐలన్నకు మంత్రి పదవి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.రాబోయే మంత్రివర్గ విస్తరణలో బీర్ల ఐలన్నకు మంత్రివర్గంలో స్థానం కల్పించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు.

## టీజేయు జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎండి. యూసుఫ్



రాజాపేట,జూన్ 21(నిజంచెపుతాం)

తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా రాజాపేట మండలానికి చెందిన జర్నలిస్ట్ ఎండి. యూసుఫ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. గురువారం భువనగిరి జిల్లా కేంద్రంలో ఎస్ వి హెూటల్ లో యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ సమావేశం జిల్లా అధ్యక్షులు శానూర్ బాబా ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్,జాతీయ కార్యదర్శి నరసింహులు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి,ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ నియామకంలో భాగంగా ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. యూసుఫ్ నియామకం సందర్భంగా మండల జర్నలిస్టులు మరియు ఆయా పార్టీల నాయకులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి



వలిగొండ జూన్ 21 (నిజం చెపుతాం)

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర జాతిపిత, తెలంగాణ రాష్ట్రం కోసం తపించి తెలంగాణ రాష్ట్రం ఏర్పడుతేనే ప్రజల బ్రతుకులు మారుతాయని ఉద్యమానికి గైడెన్స్ ఇచ్చిన కీర్తిశేషులు ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ శీలం స్వామి నియోజకవర్గం అధ్యక్షులు జోగు అంజయ్య నోముల శంకర్ మంటి రమేష్ ఎక్కలదేవి శ్రీను గంధమల్ల మల్లమ్మ అవిశెట్టి రమేష్ ఐటిపాముల పుష్ప కదిరేణి స్వామి మంటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు ఎన్సీసి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం




ఆలేరు జూన్ 21 (నిజం చెపుతాం)

భారతదేశ ప్రజలకు వారసత్వ సంపదగా లభించిన గొప్ప మార్గం యోగ అని,ఇది ఎంతో ప్రాచీన కాలపు పద్ధతి అయినప్పటికీ గత రెండు మూడు దశాబ్దాల కాలం నుండి ఆరోగ్య స్పృహ పరంగా ప్రతి ఒక ఆరోగ్య నిపుణుడు యోగ ను రిఫర్ చేస్తున్నారని ఎన్ సి సి అధికారి దూడల వెంకటేశ్ అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోనీ స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ సి సి ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం లో ఆయన మాట్లాడుతూ శారీరక,మానసిక ఆరోగ్యాన్ని దృఢంగా మార్చే యోగ పరిస్థి ఒక్కరి జీవితానికి ఎంతో అవసరమని,మనిషి శరీరం చేయగలిగే అత్యుత్తమ వ్యాయామాల్లో యోగా ప్రథమ స్థానాన్ని సంపాదించుకోవడమే కాకుండా, ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఆదరణకు నోచుకుంటుందని అన్నారు.ఏ వ్యాయామంతో కూడా పోల్చి చూసినప్పటికీ కూడా యోగాలో ఉన్న చాలా విశిష్టతలు యోగాని చాలా ప్రత్యేకంగా నిలబెడతాయని చెప్పారు.యోగ రోగ నిరోధక శక్తిని పెంచుతుందని మరియు నరాల లోపల ఏదైనా అడ్డుపడితే వాటిని తొలగిస్తుందని,క్రమం తప్పకుండా యోగ చేయడం ద్వారా వృద్యాప్యంలో వచ్చే బోలు ఎముకల వ్యాధి మరియు కీళ్ల నొప్పులను దూరంగా ఉంచుతుందని,క్రమం తప్పకుండా యోగ చేయడం ద్వారా శరీరం అంతటా కూడా రక్తప్రసరణ బాగా జరిగి ప్రాణవాయువు కలిగిన రక్తం శరీరంలో అన్ని అవయవాలకు బాగా అంది,రక్తపోటు అనేది తగ్గుతుందని అన్నారు.ఈ సందర్భంగా ఎన్ సి సి కాడెట్లతో యోగాసనాలు,ధ్యానం చేయించారు.ఈ కార్యక్రమం లో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు యోగేశ్వర్ రావు,ఉపాధ్యాయులు, సాంబశివ,హరనాథ్ రెడ్డి, నవీన్ కుమార్,ఖాజా అలి,సత్యనారాయణ,మురళి, రవి,వేణు,లక్మమ్మ,స్వర్ణలత, విత,మేరీ, స్వరూపరాణీ ,మీరా,తిరుపతి,దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వేముల మహేందర్ వర్ధంతి సందర్భంగా పండ్ల పంపిణీ

వేముల మహేందర్ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహిద్దాం
మాటూరి బాలరాజు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు



వలిగొండ జూన్ 21 (నిజం చెపుతాం)

మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు వేముల మహేందర్ మూడవ వర్ధంతి కార్యక్రమాన్ని మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించడం జరిగింది. అనంతరం మండల కేంద్రంలోని రేణుకాదేవి, జనని, చిరంజీవి హాస్పిటల్స్ యందు చికిత్స పొందుతున్న వారికి పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు మాట్లాడుతూ అమరజీవి వేముల మహేందర్ చిన్న తనం నుండే సిపిఎం పార్టీకి ఆకర్షితుడై విద్యార్థి, యువజన సంఘం మండల డివిజన్ స్థాయిలో వివిధ హెూదాల్లో పనిచేసి గుర్తింపు తెచ్చుకొని సిపిఎం మండల కార్యదర్శిగా జిల్లా కమిటీ సభ్యులు గా పులిగిల్ల-సుంకిషాల ఎంపిటీసీగా మండల పరిషత్ ఉపాధ్యక్షుడుగా నిరంతరం ప్రజల కోసం పనిచేశారని అన్నారు. పార్టీలు, కులం, మతం, ప్రాంతం అనే సంబంధం లేకుండా మండల కేంద్రంలో అందరికీ అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికై పనిచేశాడని అన్నారు. మండల వ్యాప్తంగా ఇండ్లు లేని పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, ఇండ్ల మంజూరు కోసం అనేక పోరాటాలు నడిపారన్నారు. మండల కేంద్రంలో సర్వే నెంబర్ 29 లో 11ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంపిణీ చేయాలని పోరాడి సాధించుకున్న చరిత్ర ఆయనకు ఉందని గుర్తు చేశారు. మండల వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్లు, స్థానిక సమస్యలపై పోరాటాలు నిర్వహించి వాటిని సాధించారని అన్నారు. మండల సిపిఎం పార్టీకి, ప్రజా ఉద్యమాలకు ఆయన లేని లోటు తీర్చలేనిదని ఆయన స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్వహిద్దామని అన్నారు. ఆయన ఆశయ సాధనకు పునరంకితం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, చీర్క శ్రీశైలం రెడ్డి, మెరుగు వెంకటేశం, కూర శ్రీనివాస్, కల్కురి రామచందర్, పట్టణ కార్యదర్శి గర్దాసు నర్సింహ, మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, కందడి సత్తిరెడ్డి నాయకులు దొడ్డి భిక్షపతి, కొండూరు సత్తయ్య, చెరుకు జంగయ్య, వేముల నాగరాజు, గంజి శ్రీనివాస్, మంగ బాలయ్య, ఎండి.షాహిద్, రుద్రపల్లి లింగయ్య, దొడ్డి స్వామి, వేముల అనిల్, ప్రశాంత్, వేముల శ్రవణ్, నరేందర్, యెసోప్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి



మిర్యాలగూడ టౌన్ జూన్ 21 (నిజం చెపుతాం)

ఈరోజు టీయూడబ్ల్యూజే ( ఐ జే యు ) నల్గొండ జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నల్గొండ పట్టణం మరియు మండల స్థాయిలో ప్రింట్ %ఁ% ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని,మరియు నల్గొండ జిల్లాలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలు వివిధ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నారని అట్టి పాఠశాలల్లో వేలాది రూపాయలు ఫీజులు చెల్లించాల్సి ఉండడంతో ఆ ఫీజులు చెల్లించలేక చాలా ఇబ్బందులు పడుతున్నారని గతంలో కూడా జర్నలిస్టు పిల్లలకు 50 % రాయితీ కల్పించడం జరిగిందని,మరల నల్గొండ జిల్లాలో అమలు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పులిమామిడి మహేందర్ రెడ్డి ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు దోటి శ్రీను కార్యదర్శి అశోక్ కుమార్, స్మాల్ అండ్ డైలీ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పిట్టల రామకృష్ణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మదనాచారి,గంగాధరి వెంకటేశ్వర్లు కోశాధికారి గుడిపాటి శ్రీను రెడ్డిపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి ట్రైన్ ది ట్రైన్ వర్క్ షాప్ ఉచిత శిక్షణ శిబిరం సర్టిఫికెట్ల అందజేత

సంస్థాన్ నారాయణపురం జూన్21(నిజంచెపుతాం): హైదరాబాద్ ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండర్,మాస్టర్ మోటివేటర్ డాక్టర్ గంప నాగేశ్వరరావు,స్ఫూర్తి ఫౌండర్ శ్యామ్ రాథోడ్,వారి ఆధ్వర్యంలో స్ఫూర్తి ట్రైన్ ది ట్రైన్ వర్క్ షాప్ 155 వ బ్యాచ్ ఉచిత శిక్షణ శిబిరం 40 రోజులు ఆన్లైన్ క్లాసులు,శిక్షణ పూర్తి చేసుకున్న వాళ్లకు సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో 155 వ బ్యాచ్ నుండి బెస్ట్ పర్ఫార్మర్ అవార్డు తీసుకున్న యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి మహిళా అధ్యక్షురాలు శ్రీ గజం పుష్పలత,ప్రొఫెసర్ విశ్వనాథ్,బెస్ట్ మోటివేషన్ స్పీకర్ కె.వి ప్రదీప్ వ్యక్తిత్వ వికాస శిక్ష తరగతులు పూర్తిచేసుకుని సర్టిఫికెట్ అందుకున్నారు.ఈ కార్యక్రమంలో పలువురు పుట్టపాక గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరుబాట చూపిన ఉద్యమ నేత. ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి.




మిర్యాలగూడ టౌన్ జూన్ 21 (నిజం చెపుతాం). ఈరోజు మిర్యాలగూడ పట్టణం, రెడ్డికాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ధనవత్ చిట్టిబాబు నాయక్ గారు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ పట్టణ అద్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి గారు బీఆర్ఎస్ నాయకులతో కలిసి జయశంకర్ సార్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారులి.. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తలకోన శ్రీధర్ రెడ్డి, పశ్య శ్రీనివాస్ రెడ్డి, పునాటి లక్ష్మి నారాయణ, గుడిసె దుర్గా ప్రసాద్, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, పందిరి వేణు, పట్టాభి, సీనియర్ నాయకులు ఖాజా మొయినుద్దీన్, పట్టణ యువజన విభాగ అద్యక్షులు ఎర్రమళ్ళ దినేష్, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, విద్యార్థి విభాగ రాష్ట్ర కార్యదర్శి ఎం.డి షోయబ్, బంటు దుర్గయ్య, ఐలెని రామకృష్ణ, చందు యాదవ్, కనకయ్య, చోటు, నాగుల్ బాబా, భిక్షం, నాగయ్య, జిడిఆర్ జానీ, దోనేటి సైదులు, అరుణ్, రవి నాయక్, రవీందర్ నాయక్, అలుగుబెల్లి వెంకట్, విశ్వ బ్రాహ్మణ సంఘ మండల అద్యక్షులు శిరసనగండ్ల ఈశ్వరా చారి, సక్రమ్ నాయక్, గౌస్, జంజీరాల నాగరాజు, నేరెళ్ళ శివ, గౌతం, బాలే షహీద్, సైదులు, తండు మహేష్, ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు..

## కె యన్ యమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో అంతర్జాతీయ యోగా దినోత్సవం మరియు ప్రొఫెసర్ జయ శంకర్ సర్ వర్ధంతి



"యోగాస్త్రంతో వ్యాధి నిరోధక శక్తి కవచం- యోగా తో ఆయుష్షు- జీవిత బలం"

" శారీరక మానసిక వికాసాభివృద్ధికి యోగ- యోగ తో ఆరోగ్యం "

మిరియలగూడ జూన్ 21(నిజం చెప్తాం న్యూస్)

ఈ రోజు ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ,టు మరియు యన్ సి సి ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డా. బిక్షమయ్య అధ్యక్షతన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని స్థానిక కె యన్ యమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "యోగా ఫర్ ఉమెన్ ఎంపవర్ మెంట్" థీమ్ లక్ష్యంగా ఘనంగా నిర్వహించారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంత ముందంజ వేసినా మానవుడు రోజు రోజుకి శారీరక మానసిక ఒత్తిడికి గురవుతున్నాడు .ఈ తరుణంలో యు ఎన్ ఓ(%ఖచీ%) మరియు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో సుదీర్ఘ అనుభవం కలిగిన యోగా గురువు శ్రీ గౌరు నాగేందర్ శిక్షణ ఇస్తూ అనేక ప్రాణాంతక వ్యాధులను సైతం ప్రకృతి వైద్యం, యోగాసనాలతో ఎలా తగ్గించుకోవచ్చో ఆయుష్షు,జీవిత బలాన్ని ఎలా పెంచుకోవచ్చో వివరించారు.ప్రిన్సిపాల్ డా. బిక్షమయ్య మాట్లాడుతూ ప్రాచీన ఆరోగ్య ప్రక్రియ అయిన యోగా వలన భౌతిక,మానసిక ఆరోగ్య వికాసం సమకూరడమే కాకుండా మంచి ఆలోచనలతో ఆరోగ్యమైన ప్రపంచం సాకారం కాగలదు అని తెలిపారు . అంతే కాకుండా ప్రొఫెసర్ జయ శంకర్ సర్ చిత్ర పటం కు పూలమాల వేసి నివాళులు అర్పించి వర్ధంతిని నిర్వహించారు ఈ కార్యక్రమం లో అకడమిక్ కో ఆర్డినేటర్ టి. వెంకట రమణ, ఉమెన్ ఎంపవర్ మెంట్ సెల్ కన్వీనర్ సునంద ,ఎన్ ఎస్ ఎస్ యూనిట్ వన్ ,టు ప్రోగ్రామ్ ఆఫీసర్స్ యన్ కోటయ్య , జె.నరేందర్ రెడ్డి,యన్ సి సి కేర్ టేకర్ శ్రీను,ఫిజికల్ డైరక్టర్ ఫ్రాన్సిస్, భోధన,బోధనేతర సిబ్బంది ,ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ,టు వాలంటీర్స్ ,యన్ సి సి క్యాడే ట్స్ మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## జయశంకర్ సార్ త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియచేయాలి

బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య



తుంగతుర్తి ప్రతినిధి జూన్ 21 నిజం చెపుతాం

స్వరాష్ట్ర సాధన న కోసం ఆవిరళ కృషి చేసిన సిద్దాంతకర్త అమరాజీవి జయశంకర్ సార్ అని అన్నారు తుంగతుర్తి మండల కేంద్రం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో జయశంకర్ సార్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన వారిలో జిల్లా నాయకులు గుండాగానికవిత రాములు గౌడ్ వైస్ ఎంపీపీ శ్రీశైలం నాయకులు గోపగాని శ్రీనివాస్. తడకమళ్ల రవి కుమార్..సంతోష్..సాయి తదితరులు పాల్గొన్నారు

## పెన్ పహాడ్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం



పెన్ పహాడ్ జూన్ 21 నిజం చెపుతాం:

మండల కేంద్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవము సందర్భముగా పీ హెచ్ సి పెన్ పహాడ్ లో వైద్యాధికారి డా.స్రవంతి ఈ యొక్క యోగా చేయడము వలన మానవులలో మానసిక వికాసము,, శారీరకము గా ఆరోగ్యము ఏర్పడి ఆరోగ్యము బాగా వుంటుందని ఈ యోగా చేయూత వలన యోగా చేసే వారందరూ ఒక యోగ స్థితి చేరుకుని స్మితప్రగ్యులు గా ఏర్పడి ఒక ఆరోగ్య కరమయిన యోగ సమాజము ఏర్పడటం లో తోడ్పడుతుందని,,సహకరిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సంపద సృష్టిస్తున్న వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం కోసం కామ్రేడ్ వేముల మహేందర్ స్ఫూర్తితో పోరాటాలు కొనసాగిద్దాం

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు పిలుపు**




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 21(నిజం చెపుతాం)

సంపద సృష్టిస్తున్న వ్యవసాయ కూలీలకు కనీస వేతనాల చట్టం అమలు కోసం, సమగ్ర చట్టం కోసం అమరజీవి కామ్రేడ్ వేముల మహేందర్ గారి మూడవ వర్ధంతి స్ఫూర్తితో విస్తృతమైన పోరాటాలను కొనసాగిద్దామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు వేముల మహేందర్ గారి మూడవ వర్ధంతి సందర్భంగా "వ్యవసాయ కార్మికులు-కనీస వేతనాల చట్టం అమలు " పై జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షత సదస్సు నిర్వహించగా ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా వెంకట్రాములు పాల్గొని వేముల మహేందర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళు లర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలను ప్రతి సంవత్సరం రివైజ్ చేసి, సవరణ చేసి అమలు చేయవలసిన బాధ్యత వారి పైన ఉన్నదని అన్నారు. కానీ సంవత్సరాల గడుస్తున్న కనీస వేతనాలను అమలు చేయడం లేదని వారు విమర్శించారు. లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా కనీస వేతనాలు చట్టాన్ని సవరణ చేయించి గ్రామాలలో సభలు సమావేశాలు నిర్వహించి ప్రచారం చేయవలసిన అవసరం ఉందని వారు అన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గార్లు పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ వేముల మహేందర్ పేద కుటుంబంలో పుట్టి ఎర్రజెండా నాయకత్వంలో అనేక కూలీ,భూమి, సామాజిక ఉద్యమాలు నిర్వహించి పేదలకు అండగా నిలిచాడని వారి స్ఫూర్తితో వ్యవసాయ కూలీలు,పేదలు,అన్ని వర్గాల ప్రజలు ఉద్యమాలలో పనిచేయాలని కోరినారు. ఇంకా ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల్ల పెంటయ్య,గంగదేవి సైదులు,రాచకొండ రాములమ్మ,జిల్లా సహాయ కార్యదర్శులు సిర్పంగి స్వామి,గుంటోజి శ్రీనివాస్ చారి, ఉపాధ్యక్షులు పల్లెర్ల ఆంజనేయులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొలుపుల వివేకనంద,జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల కృష్ణ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపెల్లి ముత్యాలు,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు,జిల్లా కమిటీ సభ్యులు సిలువేరు ఎల్లయ్య చింతకాయల నర్సింహ, ఎర్ర ఊషయ్య,బోయ యాదయ్య,పిట్టల శ్రీను, మానే సాలయ్య,రాపోతు పద్మ,ముత్యాలు, బాలరాజు ఇతరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

రాజాపేట,జూన్21(నిజంచెపుతాం)

రాజపేట తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ హనుమంతు కె జెండాగే శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేసిధరణి ఫైల్స్,కార్యాలయరికార్డులనుపరిశీలించారు. రిజిస్ట్రేషన్ ధరణి ప్రక్రియ సక్రమంగా జరపాలన్నారు. కార్యాలయం మొత్తం కలియ తిరుగుతూ సిబ్బందితో మాట్లాడారు. కలెక్టర్ సందర్శన సమయంలో తహసీల్దార్ దామోదర్ గైర్హాజరయ్యారు.తహసిల్దార్ పనితీరు,సీనియర్ అసిస్టెంట్ యాదగిరి పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు.ధరణి ఫైల్స్ ను వెంటనే క్లియర్ చేయాలని,మండలంలో ఆక్రమణకు గురైతున్న కుంట చెరువుల స్థలాలను వెంటనే తనిఖీ చేసి నివేదికను సమర్పించాలని ఆదేశించారు. కలెక్టర్ సందర్శన సమయంలో నయాబ్ తహసీల్దార్ వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్ ఐ. సలీం,సీనియర్ అసిస్టెంట్ యాదగిరి ఇతర ఉద్యోగులు ఉన్నారు.

## యోగాతో పరిపూర్ణమైన ఆరోగ్యం.

జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జ్ ఫర్విన్ కౌసర్


తుంగతుర్తి ప్రతినిధి జూన్ 21 నిజం చెపుతాం

దైనందిక జీవితంలో ప్రతి ఒక్కరికి యోగా అవసరమని దీనితో సంపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందగలుగుతారని తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఫార్విన్ కౌసర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టులో యోగా దినోత్సవాన్ని ప్రశ్నించుకొని యోగ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు కొన్ని యోగాసనాలు చేసినట్లయితే శరీరం దృఢత్వంతో పాటు రోగనిరోధన శక్తి పెరుగుతుందని ప్రతి ఒక్కరు విధిగా యోగాసనాలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు సుభాషిని , స్థానిక అడ్వకేట్ తాళ్లపల్లి సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు విద్య సంస్థలను మూసి వేయాలి

గరిడేపల్లి జూన్ 21(నిజం చెపుతాం ) సూర్యాపేట జిల్లా లోని సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ, హుజూర్నగర్ మొదలైన నాలుగు నియోజకవర్గాలలో ఉన్నటువంటి వివిధ మండలాలలో ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకోకుండా అమాయక సామాన్య ప్రజల నుండి సంవత్సరానికి లక్షలాది రూపాయలను వసూళ్లు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు వివిధ రకాల కోచింగ్ సెంటర్ల పై సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి సూర్యాపేట జిల్లా కలెక్టర్లు స్పందించి ఎలాంటి అనుమతులు లేకుండా జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ విద్య సంస్థలు కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తూ ఎల్ కేజీ యూకేజి ఫస్ట్ క్లాస్ చదివే పిల్లల నుండి మొదలుకొని డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ చదివే విద్యార్థుల నుండి ప్రతి సంవత్సరం లక్షల రూపాయలు వసూలు చేస్తూ దందా కొనసాగిస్తున్న ప్రైవేటు విద్యా సంస్థలపై సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లా కలెక్టర్లు వెంటనే స్పందించి జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు కార్పొరేట్ కళాశాలలు కోచింగ్ సెంటర్లు, ప్రైవేట్ పాఠశాలలను రద్దు చేయాలని ఉచిత విద్య ఉచిత వైద్య సాధన సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు న్యాయ పరిరక్షణ సేవ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఫోరం ఫర్ ఆర్టీఐ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బరిగెల విజయకుమార్ కోరారు.

## నూతన పట్టు వస్త్ర అలంకరణ కార్యక్రమంలో మాజీ మంత్రి.. రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి



పెన్ పహాడ్ జూన్ 21 నిజం చెప్పుతాం:

మండల కేంద్రంలోని సత్య గార్డెన్స్ లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ బాబు మనవడు,మనవరాలి నూతన పట్టువస్త్రాలంకరణ మహెూత్సవానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన మాజీ మంత్రివర్యులు,సూర్యాపేట నియోజకవర్గ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణా రెడ్డి ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగ రావు ,పెన్ పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు, అర్ధి కేశవులు, మాజీ జెడ్పిటిసి కోటేశ్వరరావు, ఎర్రం శెట్టి వెంకటేశ్వర్లు, ధారావత్ రవీందర్, మాజీ ఎంపీటీసీ రమేష్, వెంకటరెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కు వినతి

మోతె మండల కేంద్రం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కి వినతి పత్రం సమర్పించిన విద్యార్థి నాయకులు

మోతె జూన్ 21 ( నిజం చెపుతాం )

గురువారం మండల కేంద్రం పి డీ యస్ యు ఆద్వర్యం లో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కి మండల కేంద్రం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యల్ యన్ రాజు తెలిపారు మండలం లో 29 గ్రామాలు 10 ఆవాస గ్రామాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు సూర్యాపేట కు వెళ్ళి చదవాలంటే సుమారు 20 నుంచి 30 కిలో మీటర్ల దూరం ఉన్నదని కూసుమంచి కి వెళ్ళా లంటే 20 నుంచి 30 కిలోమీటర్లు దూర ప్రయాణం ఉంటుందని పేద మధ్య తరగతి కుటుంబాలకు విద్యా అందుబాటులో లేక పోవడం తో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మండల కేంద్రం లో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నీ కోరారు ఈ కార్యక్రమం లో తురక వీరాస్వామి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుంది..

నేరేడుచర్ల 21 /నిజం చెపుతాం న్యూస్:



నేటి ఆధునిక సమాజంలో మానవాళికి వివిధ రకాల అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని నిత్యం యోగ సాధన తో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని సేవా భారతి సభ్యులుమెట్టు వేణుగోపాల్ రెడ్డి అన్నారు.

సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవంశ్రీ సరస్వతి శిశు మంది ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించారు. సేవా భారతి, లైన్స్ క్లబ్, వాసవి వనిత క్లబ్, ఇంపాక్ట్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా యోగ పితామహుడు పతంజలి మహర్షినీ స్మరించుకున్నారు. నిత్య జీవితంలో యోగతోపాటు సాత్విక ఆహారంతో మంచి జీవనశైలి అలవర్చుకోవాలని యోగా అనేది ఒకేసారి ఎక్కువ గా చేయకుండా శరీర తత్వాన్ని బట్టి వయసును బట్టి నిదానంగా రోజువారి కొంచెం కొంచెం పెంచుకుంటూ సాధన చేయాలని వేణు గోపాల్ రెడ్డి అన్నారు. సామూహికంగా నిర్వహించినసూర్య నమస్కారాలు ,ధ్యానం యోగ, ఆసనాలు ఆకట్టుకున్నాయి.ఈ యోగ కార్యక్రమంలో చల్లా శ్రీలత రెడ్డి, వీరవల్లి శ్రీలత, చల్లా ప్రభాకర్ రెడ్డి, బట్టు మధు, కొత్త లక్ష్మణ్, గెల్లి లక్ష్మి నరసింహ,సంకల మద్ది సత్యనారాయణ రెడ్డి, మా శెట్టి మోహన్, నీల శ్రీనివాస్, సభావాత్ రాము, జెగిని సురేష్ బాబు,జూలూరి అశోక్, కందిబండ శ్రీనివాస్, విజయ్, వీరమల్ల సత్యనారాయణ, పాల్వాయి గోపాలకృష్ణ, గెల్లి లక్ష్మీనారాయణరవి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ తొలి ఉద్యమ జ్యోతి...జయ శంకర్ సార్ కు ఘన నివాళి



నేరేడు చర్ల 21(నిజం చెపుతాం న్యూస్):

తెలంగాణ ఉద్యమస్ఫూర్తి ప్రదాత ఆచార్య జయశంకర్ సార్ కు నేరేడుచర్ల ప్రధాన కూడలిలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు జిల్లా ప్రధాన కార్యదర్శి రాపోలు నవీన్ మాట్లాడుతూ.

తెలంగాణ కోసం తన యావత్ జీవితాన్ని అంకితం చేసి వివాహం కూడా చేసుకోకుండా... తెలంగాణ స్థితి గతుల పట్ల భౌగోళిక పరిస్థితుల పట్ల నిరంతర ఉద్యమాలు సాగించి, తెలంగాణ పోరాట స్ఫూర్తి ప్రదాతగా చరిత్రలో నిలిచిపోయారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రాష్ట్ర అభివృద్ధికి ఆయన ఎన్నో సూచనలు సలహాలు ఇచ్చారని, తన ప్రసంగాలు రచనల ద్వారా తెలంగాణ అభివృద్ధికి ప్రధానమైన అంశం నీటిపారుదల రంగం యొక్క ప్రాధాన్యతను గుర్తించి ఎంతో పరిశోధించారని, రెండో అంశమైనది విద్య అని దాని ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని నిధులు నీళ్లు నియామకాలు అనే పదాన్ని జయశంకర్ సారే తెలంగాణ ఉద్యమానికి అందించారని వారు గుర్తు చేశారు.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అర్పించిన సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా బతికిన మహానుభావుడు అని సమైక్యాంధ్ర పాలన లో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ఎలుగెత్తి చాటడంలో ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని తెలంగాణలో సుమారు 1400 మంది విద్యార్థులు బలిదానం చేసుకుని అనేకమంది అంగవైకల్యం పొందడం వల్లనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, తెలంగాణ స్వాతంత్ర ఫలాలు అందరికీ అందుబాటులోకి తేవడమే జయశంకర్ సార్ కు ఇచ్చే ఘనమైన నివాళి అని వారు అభిప్రాయపడ్డారు.

కార్యక్రమంలో సంఘం నాయకులు తక్కెళ్ళ నాగార్జున, తునికి పాటి జగన్నాథ చారి, రావుల సత్యం, కర్రి సతీష్ రెడ్డిఊదరవెంకన్న,కొమర్రాజు వెంకట్, ఎస్ కే మీరా అయిల శ్రీను , మన్నెం రాంబాబు తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## పేపర్ లీకేజీలో బిజెపి నాయకుల హస్తం ఉంది


లీకేజీ కుంభకోణం పై విచారణ జరిపించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

మోతె జూన్ 21 ( నిజం చెపుతాం )

నీట్ పరీక్ష కుంభకోణంపై సిట్టింగ్ జడ్జి తో విచారణ జరిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్ష పేపర్ లీకేజీ మూలంగా 24 లక్షల కుటుంబాలు తీవ్ర ఆవేదనలో ఉన్నారన్నారు. వారి పిల్లల భవిష్యత్తు ఏమిటని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల రూపాయలు ఖర్చు పెట్టుకొని కోచింగులు తీసుకొని పరీక్షలు రాస్తే చివరి నిమిషంలో పేపర్ లీకేజీ, కుంభకోణాలు జరిగి విద్యార్థుల భవిష్యత్తు అంతా అంధకారం అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష పత్రాలు బీహార్ , గుజరాత్ , హర్యానా రాష్ట్రాలలో లీక్ అయినయా అని ఆరోపణలు వస్తున్నాయన్నారు. ముఖ్యంగా బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలలో పేపర్ లీకేజీ జరిగిందన్నారు. పేపర్ లీకేజీ లో బిజెపి నాయకుల పాత్ర ఉందని ఆరోపణలు రోజు రోజుకు పెరుగుతున్నాయి అన్నారు. బీహార్ పోలీసులు పరీక్ష పత్రాల లీకేజీ కి సంబంధించి 13 మందిని అరెస్టు చేశారని అన్నారు. పేపర్ లీకేజీ లో అవకతవకలు జరగనప్పుడు బీహార్ లో ఎందుకు 13 మందిని అరెస్టు చేశారో బిజెపి నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ పేపర్ లీకేజీ వెనక కోట్లాది రూపాయలు తారుమారు అయ్యాయని అన్నారు. గ్రేస్ మార్కులు ఉంటాయని ప్రభుత్వం ముందు చెప్పలేదని, మార్కులలో తేడాలు ఎందుకు ఉన్నాయని అడిగితే గ్రేస్ మార్కులు కలిపామని చెబుతున్నారని, ఎంట్రన్స్ టెస్టులలో ఎప్పుడు గ్రేస్ మార్కులు వినలేదు అన్నారు. పేపర్ లీకేజీ అవకతవకలపై కేంద్ర విద్యా శాఖ మంత్రి కానీ , దేశ ప్రధాని నరేందర్ మోడీ కానీ నేటికీ నోరు మెదపలేదని విమర్శించారు. ఏడవ విడత ఎన్నికల సందర్భంగానేను దేవదూతను అని దేశాన్ని రక్షించేందుకు దేవుడు నన్ను పంపించాడని చెప్పిన మోడీకి పేపర్ లీకేజీ తెలవకపోవడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ప్రధాని దేవుడైతే ఆయన పాలనలోపరీక్ష పత్రాలు లీక్ ఎందుకు అయ్యాయని ప్రశ్నించారు. ఇటీవల జరిగిన నెట్ పరీక్ష లలో సైతం అవకతవకలు జరిగాయని వాటిని వెంటనే కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. ఏ రాష్ట్రం ఆ రాష్ట్రంలో పరీక్షలు నిర్వహిస్తుందని కానీ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాల హక్కులను కాలు రాసే విధంగా వ్యవహరిస్తూ కేంద్రమే పరీక్షలు నిర్వహించడం సరైంది కాదని ఆరోపించారు. 3 00సీట్లు సాధిస్తామని గొప్పగా చెప్పిన నరేంద్ర మోడీ ప్రభుత్వం చావు తప్పి కన్ను లొట్టపోయినట్టుగా 240 సీట్లకే పరిమితం అయిందన్నారు. దేవుడు పేరుతో రాజకీయాలు చేసిన అయోధ్య తో పాటు అనేక ప్రాంతాలలో బిజెపి ఓడిపోయిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ పై స్పష్టమైన ప్రకటన చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి , మండల కమిటీ సభ్యులు గుంటగాని ఏసు , కిన్నెరపోతయ్య , కక్కిరేణి సత్యనారాయణ , చర్లపల్లి మల్లయ్య , ఇండ్ల వెంకన్న , దోసపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం ఇంకా బతికే ఉందని నిరూపించారు దయార్ద్ర హృదయులు



నేరేడుచర్ల 21(నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న గ్రామానికి చెందిన కొంజేటి సురేష్ చాలా సంవత్సరాల క్రితం గరిడేపల్లి మండలం ఎల్బినగర్లో నివాసం ఏర్పాటు చేసుకుని బతుకుదెరువు కోసం నేరేడుచర్ల లో కూరగాయల వ్యాపారం చేసుకునే జీవనం కొనసాగిస్తూ వ్యాపార రీత్యా ఖమ్మం వెళ్లి బతుకుదెరువు కోసం కూరగాయల వ్యాపార జీవనం కొనసాగిస్తున్న పరిస్థితుల్లో ప్రమాదవశాత్తు సురేష్ కింద పడి తలకు బలమైన గాయమై మెదడులో రక్తం గడ్డ కట్టడంతో కోమ లోకి వెళ్లి నేటికీ ఎనిమిది నెలల్లో 30 లక్షల రూపాయలు ఖర్చు చేసి అప్పుల పాలైన పేద కుటుంబాన్ని ఆదుకునేందుకు నేరేడుచర్ల కు చెందిన సాయి సిరి సూపర్ మార్కెట్ యారవ సురేష్, మాజీ సర్పంచ్ న్యాయవాది సుంకర క్రాంతి కుమార్ ల సారద్యంలో దాతల సహకారంతో సేకరించిన రుబీ 250000 లను శుక్రవారం నాడు ఖమ్మంలో వారి కుటుంబ సభ్యులకు అందజేసి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అన్నెం బుచ్చిరెడ్డి,రామకృష్ణ , చిన్నపల్లి శ్రీనివాస్, పొనుగోటి శ్రీనివాసరావు, రియాల్టర్ అంజద్ తదితరులు పాల్గొన్నారు

## అరుంధతి రాయిపై పెట్టిన ఉపా కేసులను ఉపసంహరించుకోవాలి




కొత్తపల్లి శివకుమార్ సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి.

నేరేడు చర్ల 21( నిజం చెపుతాం న్యూస్): అరుంధతి రాయిపై పెట్టిన ఉపా కేసులను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని నేరేడుచర్ల ఉత్తమ్ పద్మావతి నగర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని వారు చేస్తున్న తప్పుల్ని ఎవరు విమర్శించిన ఎవరు తప్పు పట్టిన ఎవరు ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెట్టడం మోడీ ప్రభుత్వానికి అలవాటైందని అన్నారు అందులో భాగంగానే 2014లో మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని కాశ్మీర్లో అరుంధతి రాయి మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు అదేవిధంగా మోడీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను మతోన్మాదాన్ని మనువాదాన్ని బ్రాహ్మణిజాన్ని ఆమె తప్పు పడుతూ భారతదేశంలో లౌకికవాదాన్ని పెంచి పోషించాలని ప్రజలను కోరారు అందులో భాగంగానే 2014లో మోడీని విమర్శించిందని ఇప్పుడు ఆమెపై ఉప కేసు పెట్టి ఆమెపై తప్పుడు ఆరోపణలు చేయడం మోడీ ప్రభుత్వ చేతగానితనమని అన్నారు దేశంలో మోడీ ప్రభుత్వం వారిని ప్రశ్నించే వారిని విమర్శించే వారిని ఆనాటి నుండి ఈనాటి వరకు వివిధ రకాల కేసులు పెట్టి బెదిరించడం జైల్లోకి పంపడం ఆనవాయితీగా మారిందని అన్నారు అందులో భాగంగానే గతంలో వరవరరావు, సాయిబాబా మరియు అనేక మందిపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారని అన్నారు ఇప్పుడు 2014లో మోడీని విమర్శించిందని అరుంధతి రాయిపై ఉఫా కేసులు పెట్టడం సరైనది కాదు అని ఈ తప్పుడు విధానాన్ని ప్రజాస్వామ్యవాదులు లౌకికవాదులు ప్రజలు ఖండించాలని కోరారు అరుంధతిరాయ్ పెట్టిన కేసుని వెంటనే ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పిఓఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్, పార్టీ నాయకులు రంగన్న, పిఓడబ్ల్యు నాయకులు శ్యామల, లక్ష్మి, పావని సత్యక్క మరియమ్మ తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ యోగా దినోత్సవం

లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో

నేరేడు చర్ల 21(నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మున్సిపాలిటీ కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్ లో వివిధ స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అంతర్జాతీయ యోగా దినోత్సవం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడమైనది ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల లైన్స్ క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి లైన్స్ క్లబ్ డిస్టిక్ చైర్పర్సన్ బట్టు మధు అధ్యక్షులు కందికొండ శ్రీనివాస్ క్లబ్ సభ్యులు నీలా శ్రీనివాస్ వీరమల్ల సత్యనారాయణ కొత్త లక్ష్మణ్ గోళ్ళ సుధాకర్ గెల్లి లక్ష్మీ నరసింహారావు గెల్లి లక్ష్మీప్రసన్న వీరవెల్లి శ్రీలత జూకూరి అశోక్ పాల్వాయి గోపాలకృష్ణ మెట్టు వేణుగోపాల్ రెడ్డి చల్లా శ్రీలత రెడ్డి మా శెట్టి మోహన్ చామకూరి వీరయ్య గౌడ్ జెగిని సురేష్ యూత్ సభ్యులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి డిస్టిక్ చైర్ పర్సన్ బట్టు మధుగారు మాట్లాడుతూ యోగా చేయుట వలన మనసు శరీరము సమతుల్యంతో శారీరక మానసిక రుగ్మతలు తొలగిపోతాయని మరియు నిత్యజీవితంలో యోగా విధిగా చేయాలని విధిగా చేయాలని తెలియజేశారు డిస్టిక్ చైర్పర్సన్ బట్టుమచ్చులు మాట్లాడుతూ ప్రపంచానికి భారత్ అందించిన గొప్ప వరం యోగా అని తెలియజేశారు ప్రస్తుత ఆధునిక సమాజంలో జీవనశైలి మెరుగుదలకు యోగ అత్యంత అవసరమని తెలియజేశారు.

## దొంగతనానికి పాల్పడిన వ్యక్తులను పోలీసులకు అప్పగింత...



**80 వేల రూపాయల నగదు రెండు తులాల బంగారం చోరీ.**

నేరేడుచర్ల 21(నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల పట్టణంలోని శివాలయం వీధి రోడ్లో ఇంట్లో దొంగతనానికి పాల్పడుతుండగ

ఇంటి యజమాని దొంగతనానికి పాల్పడిన వ్యక్తులను పట్టుకొనిపోలీసులకు అప్పగింత

ఇంటి యజమాని భూపాల్ రెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి

పట్టణంలో శివాలయం రోడ్ లో యల్లం చెరువు భూపాల్ రెడ్డి నాగలక్ష్మి ఇంటి కి తాళం వేసి పొలం పనులు నిమిత్తం పాలక వీడు గ్రామం వెళ్లారు ఇంట్లో ఎవరూ లేకపోవటంతో మహబూబ్నగర్ జిల్లాకు నవాబ్ పేటకుచెందిన గోట్టి మహేష్ పవన్ గుంటూరు జిల్లా కారంపూడి కి చెందిన బాబా వలి ముగ్గురు ఇంటికి తాళం వేసన భూపాల్ రెడ్డికి ఇంటికి చేరుకొని తాళంపగలగొట్టి ఇద్దరు బయట ఉండగా మహేష్ అనే వ్యక్తి ఇంటి తాళం పలగకొట్టి ఇంట్లోకి చొరబడి పరిసర ప్రాంతంలో కనిపెట్టి బయట ఉన్న వ్యక్తులు ఇద్దరు లోపటికి వెళ్లి ముగ్గురు కలిసి బీరువాను తెరిచి 80 వేల రూపాయల నగదు రెండు తులాల బంగారం ఉంగరాలు రెండు జతల దిద్దులు ముక్కుపుడకని దొంగలించారుఇంతలోనే భూపాల్ రెడ్డి నాగలక్ష్మి ఇంటి దగ్గరికి రాగా దొంగలు ఇద్దరు పారిపోతుండగా మరో వ్యక్తి మహేష్ ను పట్టుకొని చెట్టుకు కట్టేసి పోలీసులకు సమాచారం తెలపగా పోలీసులు వచ్చి దొంగను పట్టుకొని భూపాల్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై రవీంద్ర నాయక్ సమావేశంలో తెలిపారు.

## మోడరన్ విద్యాసంస్థలలో ఘనంగా యోగా దినోత్సవం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)జూన్ 21.. నిజం చెపుతాం న్యూస్.. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను శుక్రవారం మోడరన్ విద్యాసంస్థలలో ఘనంగా నిర్వహించారు. మోడరన్ డిగ్రీ కాలేజీ మరియు ఏబీసీ మోడరన్ ప్రైమరీ స్కూల్ నందు స్ఫూర్తిదాయకంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. డిగ్రీ కాలేజీలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ ప్రముఖుడు తొగరు మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా తొగరు మూర్తి మాట్లాడుతూ.... యోగా అనేది ప్రాచీన కాలం నుండి భారతదేశానికి సంబంధించిన అద్భుతమైన ప్రక్రియ అని, మానవుడిలో ఉన్న అంతర్గత శక్తులను వెలికితీసి, సంపూర్ణ ఆరోగ్యం కలుగజేసే దివ్యమైన సంజీవిని యోగా అని కొనియాడారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత లయిన్ జి. వి. రావు మాట్లాడుతూ విద్యార్థులకే కాకుండా అందరికీ ఏకాగ్రత కలుగజేసే మహత్తర శక్తి యోగాకు ఉందని పేర్కొన్నారు.ఉత్తమ జీవన విధానాన్ని కలుగజేసే యోగాను అందరూ పాటించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి,ఎన్.ఎస్.ఎస్ కో -ఆర్డినేటర్ జి. మాణిక్యం, మోడరన్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మనసు ప్రశాంతత శరీర ఆరోగ్యం కోసం యోగా

వినుకొండ పట్టణంలో ఘనంగా అంతర్జాతీయ యోగా డే

వినుకొండ టౌన్ జూన్ 21 (నిజం చెపుతాం) అంతర్జాతీయ యోగా డే సందర్భంగా వినుకొండ పట్టణంలోని ఎన్ఎస్పి కాలనీ సాయిబాబా గుడి ఆవరణలో సాయి పతాంజలి యోగ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో యోగ డే క్లాసులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగ అసోసియేషన్ ప్రెసిడెంట్ కనిగండ్ల అనంత కోటేశ్వరరావు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి ఈ ఆవరణలో యోగా నిర్వహిస్తున్నామని ఈ యోగా ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని, శరీరము మనసు ఏకీకృతంగా పనిచేస్తాయని ప్రతిరోజు ఉదయం 6:30 నుండి సూర్య నమస్కారాలు ప్రారంభించి 7:30 వరకు యోగాసనాలు ప్రాణాయామం వేస్తున్నామని ప్రతి ఒక్కరూ వారి ఇంటి వద్ద యోగాసనాలు నిర్వహించవచ్చని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కొప్పు రావూరి. శ్రీనివాసరావు, రెడ్డి. నగేష్, కాకుమాను. రాముడు, నరాల శెట్టి. శ్రీనివాస్, పి. శ్రీనివాస రెడ్డి, ఎం. మల్లీ, బింగి. కృష్ణమూర్తి, బి. దుర్గారావు, కే. సీతారామయ్య, వెంకటేశ్వర్లు, జి. కోటేశ్వరరావు, రవి, ఆర్. రమేష్, కోటేశ్వర నాయక్, అమరనాథ్, పి. సురేష్ ,ప్రసాద్, సిహెచ్ .సురేష్, తదితరులు పాల్గొన్నారు.భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో...భారతీయ జనతా పార్టీ వినుకొండ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. ఉదయం 7 గంటల నుండి స్థానిక జూనియర్ కాలేజీ ఆటస్థలం నందు యోగా కార్యక్రమం జరిగింది.

## యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం



అదనపు కమిషనర్ పి ఎమ్ సత్యవేణి

రాజమహేంద్రవరం: జూన్ 21(నిజం చెపుతాం న్యూస్) యోగాతో శారీరక, మానసిక ప్రశాంతత పాటు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ప్రతి ఒక్కరూ యోగా చేయడం వలన శారీరక ఒత్తిడి లను అధిగమించవచ్చునని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పీఎం.సత్యవేణి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం రాజమహేంద్రవరం లో జెకే గార్డెన్స్ లో నగరపాలక సంస్థ, జిల్లా ఆయుష్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో 10 వ అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పీ.ఎం. సత్యవేణి మాట్లాడుతూ

యోగా అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని, శ్వాస వ్యాయామాలతో కూడుకుని, మనుషులలో ఉన్నటువంటి ఒత్తిడిని, ఆందోళనను తగ్గించేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. 2014 సంవత్సరం నుంచి ప్రతి ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించుకుంటున్న మన్నారు. ప్రతీఒక్కరూ యోగా చేయవచ్చునని, ఎవరికీ ఎటువంటి పరిమితులు లేవని అన్నారు. దేశ ప్రధాని పిలుపు, విజ్ఞప్తి మేరకు ఐక్యరాజ్య సమితి అధ్వర్యంలో అద్భుత ఫలితాలను ఇచ్చే యోగా ఇప్పుడు విశ్వవ్యాపితం అయ్యిందని చెప్పారు. ఇందుకు మన ప్రధాని నరేంద్ర మోడీ ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. ప్రతీఒక్కరూ యోగాఅభ్యసన ద్వారా తమ ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆయుష్ అధికారి డా. సి హెచ్. రమేష్, జిల్లా క్రీడా అధికారి డిఎంఎం శేషగిరిరావు, ఇతర జిల్లా అధికారులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకార వేషధారణలో అసెంబ్లీకి ఎమ్మెల్యే నాయకర్..



పోడూరు జూన్ 21,నిజం న్యూస్ ప్రతినిధి.అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారంలో భాగంగా అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ వినూత్నంగా మత్స్యకార వేషధారణలో చేపల బుట్ట, వల ధరించి పార్టీ నాయకులు, కార్యకర్తలతో అసెంబ్లీలో అడుగుపెట్టి అందరి దృష్టిని ఆకర్షించారు. అనంతరం బొమ్మిడి నాయకర్ శాసనసభలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు.మత్స్యకార వేషధారణలో ఎమ్మెల్యే బొమ్మి సాంప్రదాయ మత్స్యకారునిగా అసెంబ్లీలోకి మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన బొమ్మిడి నాయకర్. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ తరపున పోటి చేసి మొదటిసారి అసెంబ్లీలోకి అడుగుపెట్టారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఉత్తర్వులు ఉల్లంఘిస్తున్న వినుకొండ రెవిన్యూ అధికారులు



వైసిపి నేతల ఒత్తిడితో రెవిన్యూ అధికారులు బెదిరింపులు

ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు వీరపనేని నగర్ వాసులను ఆదుకోవాలి

రెవెన్యూ అధికారులు బెదిరింపులు మానాలి

హైకోర్టు సూచనతో పొజిషన్లోకి వెళ్లిన లబ్ధిదారులు

ఇండ్ల నిర్మాణాన్ని అడ్డుకునేందుకు రెవిన్యూ ఉద్యోగులు, వైసిపి నాయకులు

పేదలను ఆదుకోవాలని ఎమ్మెల్యేని విన్నవిస్తున్న వీరపనేని నగర్ వాసులు

వినుకొండ రూరల్ జూన్ 21 (నిజం చెపుతాం) హైకోర్టు సూచనల మేరకు వినుకొండ మండలంలోని విఠంరాజు పల్లి గ్రామ వీరపనేని నగర్ వాసులు ప్రభుత్వం మంజూరు చేసిన నివేషణ స్థలాల్లో లబ్ధిదారులు చేస్తున్న ఇంటి నిర్మాణ పనులను స్థానిక వైసిపి నాయకులు, కొందరు రెవిన్యూ ఉద్యోగులు బెదిరించి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు జోక్యం చేసుకొని వీరపనేని నగర్ పేదలకు న్యాయం చేయాలని బాధిత లబ్ధిదారులు కోరుతున్నారు. ఇళ్ల స్థలాల పోరాట కమిటీ, గ్రామ సిపిఎం పార్టీ శాఖ నాయకులు కె హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా లబ్ధిదారులు వారికి చెందిన స్థలాల్లో ఇంటి నిర్మాణం పనులు చేపడుతున్నారు. ఈ విషయం పై సిపిఎం నాయకులు హనుమంత రెడ్డి మాట్లాడుతూ 2003 లో అప్పటి ఎమ్మెల్యే వీరపనేని యలమందరావు హయాంలో సుమారు 50 మందికి ఒక్కొక్కరి 3 సెంట్లు చొప్పున నివేషణ స్థలాలు అప్పటి రెవిన్యూ అధికారులు అందజేశారు. లబ్ధిదారులు కంచర్ల సరిత, వేముల వెంకటేశ్వర్లు, కంచర్ల నాగేశ్వరమ్మ, సంద్రపాటి మేరమ్మ, ఎలగాల శేషయ్య, జాస్తి వీరాంజనేయులు, మురుగుల నాగరాజులతో పాటు 23 మంది రేకుల షెడ్డు, గుడిసెలు ఏర్పాటు చేసుకుని నివసిస్తుండగా జగనన్న కాలనీ పేరుతో వైసిపి అనుకూలమైన వ్యక్తులకు సెంటున్నర ఇచ్చేందుకు 2020 జూన్ 21 వ తేదీన స్థానిక వైసిపి నాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్ సునీల్ మరికొందరు కలిసి పేదల స్థలాలను ఆక్రమించే ప్రయత్నం చేసినట్లు ఆయన తెలిపారు. వైసిపి నాయకులు అప్పటి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అండదండలతో పేదల ఇళ్ళను దౌర్జన్యంగా కూల్చివేసి నిర్మాణ సామాగ్రి, కరెంటు మీటర్లు అక్రమంగా దౌర్జన్యంగా తీసుకువెళ్లినట్లు తెలిపారు.

అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో బాధితులు హైకోర్టును ఆశ్రయించగా నివేశనా స్థలాలు పేదలకు చెందినవేనని, అధికారులు జోక్యం చేసుకోరాదని హైకోర్టు ఆదేశించింది. బాధితులు గత ఏడాది వారి నివేషణ స్థలాల్లో ఇల్లు కట్టుకునే ప్రయత్నం చేయగా వైసిపి నాయకులు దౌర్జన్యంగా అడ్డుకొని దాడికి ప్రయత్నించడం జరిగిందని హనుమంత్ రెడ్డి తెలిపారు. పేద లబ్ధిదారులను భయభ్రాంతులకు గురి చేయడంతో నిర్మాణ పనులు నిలిపివేసి గత ఐదు రోజులుగా పనులు ప్రారంభించడం జరిగిందని, అయినప్పటికీ స్థానిక వైసిపి నాయకుల ఒత్తిడితో రెవిన్యూ అధికారులైన శ్రీహరి, వీఆర్వో నాగరాజు లబ్ధిదారులను బెదిరించేందుకు ప్రయత్నించినట్లు ఆయన వివరించారు. వీరపనేని నగర్ కాలనీ నివేషణ స్థలాల లబ్ధిదారులకు హైకోర్టు ఉత్తర్వులు ఉన్నాయని, అధికారులు ఎవ్వరూ జోక్యం చేసుకోరాదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నట్లు తాము వివరించినప్పటికీ నిర్మాణ పనులు ఫోటోలు తీసి బెదిరించే ప్రయత్నం చేశారని ఆయన అన్నారు. వీరపనేని నగర్ వాసులకు జరుగుతున్న అన్యాయాన్ని స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుకు విన్నవిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అండగా నిలిచి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే అందుబాటులో లేరని అసెంబ్లీ సమావేశాలు అనంతరం ఎమ్మెల్యే వినకొండకు రాగానే తాము కలిసి ఆయనకు తమ గోడును విన్నవించుకుంటామని భాదితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాస్తి లింగయ్య, శేషయ్య, ఎం. నాగరాజు, పూరి మావిళ్ళ అంజమ్మ, చింతపల్లి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జీతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాగి ఆకుపై యోగ చిత్రాలు

**- లిఫ్ట్ ఆర్టిస్ట్ గుండు శివకుమార్**
**- అరచేతిలో యోగ లోగో రావి ఆకులపై సూర్యనమస్కారాలు, యోగా చేస్తున్న చిత్రాలు**

నారాయణఖేడ్ నిజాంపేట్ ప్రతినిధి జూన్ 21 (నిజం చెపుతాం)జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించనున్నారు. యోగాతో పొందే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం గురించి అవగాహన పెంచడం ఈ రోజు లక్ష్యం. "యోగం" అనే పదం సంస్కృత మూలం "యుజ్" నుండి వచ్చింది, దీని అర్థం "చేరడం," "కలయిక", లేదా "ఏకం చేయడం". మనస్సు - శరీరం, లేదా ఆలోచనలు - చర్యలు లేదా సంయమనం- సంతృప్తి లేదా మానవులు - ప్రకృతి మధ్య సామరస్యాన్ని యోగా ప్రతిబింబిస్తుంది. యోగా అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదు. శ్వాస వ్యాయామాలు కూడా ఉంటాయి. ఇది ఒత్తిడి, ఆందోళన, నిరాశను తగ్గించడానికి సహాయపడుతాయి.అంతర్జాతీయ యోగా దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేస్తూ వేసిన చిత్రాలు




## ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**






మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 21,( నిజం న్యూస్) ప్రపంచ యోగ డే సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అందరికీ యోగ డే శు భాకాంక్షలు తెలిపారు.యోగ డే సందర్భంగా మల్లాపూర్ చిలుక నగర్ లో ఏర్పాటు చేసిన యోగ డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ యోగ అనేది మన ఆధ్యాత్మిక, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఒక అద్భుతమైన సాధనం. నిత్యం యోగ సాధన ద్వారా మన జీవనశైలిని మార్చుకోవాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, మీర్ పేట హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ చిలుకనగర్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి, సర్మౌట్ స్కూల్ యాజమాన్యం విజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జయశంకర్ అవార్డు గ్రహీత గరిక సుధాకర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 21,( నిజం న్యూస్) ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పింన గరిక సుధాకర్ తెలంగాణ రాష్ట్రం సాధన కోసం ఎంతో కృషి చేసిన జయశంకర్. ని గుర్తు చేసుకుంటూ వారి పేరు మీద నాకు తెలంగాణ ఉద్యమకారునిగ జాతీయ అవార్డు రావడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు,

## ప్రొఫెసర్ జయశంకర్ కి ఘన నివాళులు

**- ఘట్కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి,**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 21,( నిజం న్యూస్) ఘట్కేసర్ మండల్ కాచవాని సింగారం గ్రామంలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ఎంపీపిల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల్ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తొలిదశ మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర వహించి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి జయశంకర్ ఆయన ఆశయ సాధన కోసం తెలంగాణ అభివృద్ధి కోసం మనమందరం పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్తం వెంకట్ రెడ్డి, నాయకులు బండారి పవన్ రెడ్డి, బస్వ రాజు గౌడ్, పెద్ది స్నేహం, శంకర్ ముదిరాజ్, దినేష్, కాసుల వెంకటేష్ గౌడ్, మహేష్, పవన్, వంశీ, తదితరులు పాల్గొన్నారు

## వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు ఘన సన్మానం

**- జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి.**
**- వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ కమిటీ**



వనపర్తి జిల్లా బ్యూరో 21 జూన్ (నిజం న్యూస్)వనపర్తి జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆదర్శ్ సురభిని శుక్రవారం తన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే, శాలువాతో ఘనంగా సత్కరించిన వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంబటి స్వామి, పవన్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు , హెల్త్ కార్డుల సమస్యలు పరిష్కరించాలని అదేవిధంగా జర్నలిస్టుల పిల్లలకు జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలో ఉచిత విద్య అందించే విధంగా అన్ని ప్రైవేట్ పాఠశాలలకు అధికారికంగా సర్కులర్ జారీ చేయాలని వారు కోరారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు డి.రవిప్రసాద్, కే ఆంజనేయులు, కే హుస్సేన్, కార్యదర్శులు కె .శేఖర్, సాయిరాం, శివన్న, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరి ఆలయంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి అభిషేకం

**- అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమార్చన చేసిన మహిళామణులు**





వనపర్తి జిల్లా బ్యూరో 21 జూన్ (నిజం న్యూస్) వనపర్తి జిల్లా కేంద్రంలోని చౌడేశ్వరి ఆలయంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం ఉదయం అమ్మవారికి, గణపతి, కుమారస్వామికి అభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా కుంకుమార్చన కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళా మణులు. ఆలయ అర్చకులు శివకుమార్ ఆధ్వర్యంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యం హారతులు సమర్పించి పూజలు నిర్వహించారు . అనంతరం చౌడేశ్వరి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి అమ్మవారిపై ఉన్న భక్తిని చాటుకున్నారు.

## బీఆర్ఎస్ హయాంలో అన్యాక్రాంతమైన ప్రజాధనాన్ని ప్రజలకే అంకితం చేస్తా

**- డాక్టర్ మల్లు రవి నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు**



వనపర్తి జిల్లా బ్యూరో 21 జూన్ (నిజం న్యూస్) గత ప్రభుత్వ హయాంలో అన్యాక్రాంతమైన ప్రజా ఆస్తులను,భూములను ప్రజలకే అంకితం చేస్తామని నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి అన్నారు.నాగర్ కర్నూల్ ఎంపీగా గెలిచి తొలిసారి శుక్రవారం వనపర్తి నియోజకవర్గం కు విచ్చేసిన డాక్టర్ మల్లురవి కి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం వనపర్తి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విజయోత్సవ సభ కు ముఖ్య అతిథిగా ఎంపీ డాక్టర్ మల్లు రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల్లో ప్రజలను ఎంత ప్రలోభపెట్టిన,తమపై నమ్మకముంచి లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.రానున్న స్థానిక ఎన్నికల్లో కూడా ఇదేవిధనంగా స్పష్టమైన మెజారిటీ తో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించేలా నాయకులు,కార్యకర్తలు పనిచేయాలని సూచించారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజల అవసరాల కు అనుగుణంగా విద్యా,వైద్యం,సాగునీరు,ఉపాధి రంగాలను ప్రాధాన్యతనిస్తూ కేంద్ర ప్రభుత్వం ద్వారా రావాల్సిన నిధులను తెచ్చి అభివృద్ధి చేస్తానన్నారు.గత ప్రభుత్వం సామాన్య పౌరుల హక్కులను కాలరేసేలా ప్రజాస్వామ్యం పేరుతో ప్రజా ధనం,ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టిందని విమర్శించారు.బీఆర్ఎస్ పార్టీ మునిగిపోతున్న పడవ అనీ,ఆ పార్టీ సీనియర్ నాయకులు మాజీ అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి,ఎన్నికల్లో గెలిచిన 39 మంది ఎమ్మెల్యే లలో సుమారు 27 మంది ఎమ్మెల్యే లు ఇతర నాయకులు,ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ లో చేరేందుకు సుముకంగా ఉన్నారన్నారు.రాజకీయ భవిష్యత్ లేకుండా బీఆర్ఎస్ పార్టీ కనుమరుగు అవ్వడం కాయమన్నారు.ప్రజాక్షేత్రం లో ప్రజాస్వామ్యం కు వ్యతిరేకంగా ఎటువంటి సిద్ధాంతం లేని నియంత్రుత్వ పరిపాలను చోటుండదన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్,మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ పుట్టపాక మహేష్,పాకనాటి కృష్ణ,పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్,బ్రహం,ఎంపీపీ కిచ్చా రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్,శంకర్ ప్రసాద్,డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జువ్వాడి కృష్ణారావు పుట్టినరోజు వేడుకలు





జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 21(నిజం చెపుతాం):తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పుట్టినరోజు సందర్భంగా శు క్రవారం కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్ లో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం కోరుట్ల పట్టణంలోని నిరాశ్రయుల కు కాంగ్రెస్ నాయకుడు చిట్టిమిల్లి రంజిత్ గుప్త ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలం రేగుంట సమీపంలో ఉన్న నివేధిత వృద్ధాశ్రమంలో వృద్ధులకు బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరమాండ్ల సత్యనారాయణ,ఎం.ఏ నయిం,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి, చిట్టి మిల్లి రంజిత్ గుప్తా,వెంకటస్వామి నేమూరి భూమయ్య,శ్రీరాముల అమరేందర్,చెట్లపల్లి రంజిత్ కుమార్,సోగ్రాభి,అరె వెంకట్,చింత రూప, లత,షేక్ చాంద్,యూసఫ్,రిజ్వాన్, సత్యనారాయణ,నజ్జు,రియాజ్,ఎండి రహీం,ఎండి జానీ బాయ్, మ్యాకల నరసయ్య,గడ్డం వెంకటేష్ గౌడ్,ఎంబేరి సత్యనారాయణ,తునికి సాయికృష్ణ,గడ్డం సాయికృష్ణ,మచ్చ కవిత,తుపాకుల భాజన్న,ఓలెపు రాజేష్ పెరుమాండ్ల వెంకటేష్ ,గడిల అశోక్ ,మహిపాల్ రెడ్డి దుబ్బాక అరుణ్,యాకూబ్,అల్లాడి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## నా ఒరిజినల్ పాస్పోర్ట్ నాకు ఇవ్వగలరు అని మనస్ఫూర్తిగా కోరుతున్నాను

**కల్వకుర్తి జూన్ 21 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-షేక్ వాహేద్ సన్ /అఫ్ షేక్ చాంద్ కల్వకుర్తి నివాసి అను నేను గత నెల 24/4/24వ తేది రోజు ఆర్టీసీ బస్ లో హైదరాబాద్ వెలు తుండగా నా ఒరిజినల్ పాస్పోర్ట్ ( పాస్ పోర్ట్ నంబర్ (ఏ4947966 )మరియు కొన్ని సర్టిఫికెట్లు జిరాక్స్ కాపీలు పోయినాయి ఎవరికి అయిన దొరికితే నా ఒరిజినల్ పాస్పోర్ట్ నాకు ఇవ్వగలరు అని మనస్ఫూర్తిగా కోరుతున్నాను . %షెవశ్రీశ్రీ అశీ% 9849806637 ,9059601210 ( షేక్ జాహేద్ బి.ఆర్. కె. న్యూస్ రిపోర్టర్ కల్వకుర్తి )**

## భారీ ఇసుక డంపులు స్వాధీనం





జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 21(నిజం చెపుతాం): రెవెన్యూ అధికారులు, మైనిగ్ అధికారులు కలిసి జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం నాగులపేట్ లో మెరుపు దాడి చేసి సుమారు 100 నుండి 200 ట్రాక్టర్ల ఇసుకను డంపులను గుర్తించి వాటికి సున్నపు తో గుర్తులు పెట్టినారు. అనంతరం వారు మాట్లాడుతూ అక్రమంగా అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నారాన్న సమాచారంతో నాగులపేటలో ఇసుక డంపులను స్వాధీన పరుచుకోవడం జరిగింది అన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ లలో ప్రభుత్వానికి డి డీ రూపే నా డబ్బులు కట్టి ఇసుకను ఎంతైనా తీసుకునే సౌకర్యాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.అక్రమంగా ఇసుకను రవాణా చేసిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నీట్ అవకతవకల వ్యవహారంపై ప్రధాని మోడీ స్పందించకపోవడం విచారకరం

**- టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి**



జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 21(నిజం చెపుతాం):నీట్ పరీక్ష పేపర్ లీకేజీ, అవకతవకల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందించకపోవడం విచారకరమనీ, తక్షణమే సుప్రీంకోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో శు క్రవారంనాడు విలేకరులతో శేర్ నర్సారెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయి పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. మెడికల్ అడ్మిషన్ల కోసం ఎదురు చూస్తున్న లక్షలాది మంది విద్యార్థులు నీట్ పరీక్ష పేపర్ లీకేజీ కారణంగా తీవ్ర ఆందోళనకు గురవుతున్నారనీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కోరిక మేరకు నీట్ పరీక్షలు రద్దు చేసి మళ్ళీ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న నీట్ అవకతవకల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లు ఇప్పటివరకూ నోరు విప్పకపోవడం ఆశ్చర్యకరంగా ఉందని ఎద్దేవా చేశారు. లక్షల రూపాయలు ఖర్చు పెట్టుకొని కోచింగులు తీసుకోని పరీక్షలు రాస్తే చివరి నిమిషంలో పేపర్ లీకేజీ, అవకతవకలు జరగడం కారణంగా విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందన్నారు. గ్రేస్ మార్కులు, పేపర్ లీకేజీ అంశాలు విద్యార్థులను తీవ్రంగా కలవరపెడుతున్నాయన్నారు. నీట్ పరీక్ష వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోడీ తక్షణమే స్పందించి సుప్రీంకోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సమస్యలకు పరిష్కారం యోగా ఒక్కటే

**- వైద్యాధికారి తుకారం**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 21, (నిజం చెబుతాం):-నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బసవ గార్డెన్ లో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ యోగ కార్యక్రమానికి హాజరైన నిజామాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం మాట్లాడుతూ నిత్య జీవితంలో మనుషులు ఎదుర్కొనే ప్రతి మానసిక శారీరక సమస్యలకు పరిష్కారము కేవలం యోగా మాత్రమేనని అన్నారు. ఈ కదార్యక్రమంలో యువజన అధికారిని శైలి బెల్లాల్, డాక్టర్ రమణ మోహన్, డాక్టర్ తిరుపతి, మోహన్ దాస్ పాల్గొన్నారు.

## ఆర్ఓబి నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీ ధర్మపురి అరవింద్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 21, (నిజం చెబుతాం):-ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలోని మామిడిపల్లి హైవే వద్ద నిర్మిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులను శుక్రవారం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రానున్న రెండు నెలల్లో మామిడిపల్లి రైల్వే బ్రిడ్జి ప్రజలకు అందుబాటులో రానున్నదని వెల్లడించారు.

## బండరాయితో కొట్టి హత్య..?



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 21, (నిజం చెబుతాం):- నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. గురువారం అర్ధరాత్రి వన్ టౌన్ పరిధిలోని పవన్ థియేటర్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి తలపై దుండగులు బండరాయితో మోదడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. పోలీసులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనపై వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతుడు ఎవరనేది ఇంకా తెలియలేదు.

## భద్రాద్రి లో అంగరంగ వైభవంగా రైతు పూజోత్సవ వేడుకలు

**- ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి మృత్తికా ప్రసాదం కొరకు కాలినడకన వచ్చిన రైతన్నలు**





భద్రాచలం జూన్ 21 ( నిజం చెబుతాం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని కోరిన కోర్కెలు తీర్చే కల్ప వృక్ష నారసింహ సాలగ్రామ దివ్య సన్నిధిలో ఈరోజు జేష్ఠ పౌర్ణమిని పురస్కరించుకుని వివిధ పుణ్యక్షేత్రాల నుండి తెచ్చిన మట్టికి ప్రత్యేక పూజలు చేసి ఆ మట్టిని రైతులకు అందజేయడం జరిగినది.రైతు బాగుంటేనే లోకం బాగుంటుందని భూ వరాహ హెూమం నిర్వహించి ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన రైతన్నలకు మృతిక ప్రసాదాన్ని అలానే విజయోత్సవ కంకనాన్ని ఆశ్రమం నిర్వాహకులు డా.కృష్ణ చైతన్య స్వామి ఆధ్వర్యంలో రైతన్నలకు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా చైతన్య స్వామి మాట్లాడుతూ సకల మానవాళికి అన్నం పెట్టే రైతన్న ఒకవైపు కాలం కలిసి రాక వర్షాలు అదునుకి సకాలంలో లేక ప్రాణాలు తీసుకుంటుంటే మరో వైపు మనం సృష్టించే కల్తీ విత్తనాలు మందులతో పంట దిగుబడి రాక ఆ మందునే త్రాగిప్రాణాలుతీసుకుంటున్నాడని,ఎంతో మంది రైతులు ఆలి పుస్తెలు అమ్మి అప్పులు కట్టి అవమాన భారంతో కన్నుమూస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారని, రైతుపై సవతి తల్లి ప్రేమ భవిష్యత్ తరాలకు ఎంతో ప్రమాదమని రాను రాను పంటలు పండించే వారు తగ్గి తినే వారు పెరిగే అవకాశం ఉన్నదని ఇలానే జరిగితే భవిష్యత్తు లో వ్యవసాయ రంగంలో రైతు అనే వాడే ఉండడని ఆనాడు లోకాన కరువు పెరుగుతుందని అందుకే దేశం బాగుండాలంటే రైతులను ప్రోత్సాహహించాలని సమాజం లో ప్రతి రైతుకి గౌరవం ఇవ్వాలని అన్నారు.రైతులు బాగుండాలనే ఉద్దేశ్యం తో అనేక దివ్య క్షేత్రాలు నుండి తెచ్చిన మట్టికి గత ముప్పై రెండు రోజులుగా విశేషంగా పూజలు చేసి నేడు జేష్ఠ పౌర్ణమి ని పురస్కరించుకొని భూవరాహ హెూమం శ్రీమహాలక్ష్మీ హెూమం చేసి ప్రతి రైతుకి విజయోత్సవ తిలకం దిద్ది రక్ష కట్టి ఆ మృత్తికా ప్రసాదాన్ని అందించడం జరిగినదని అన్నారు. ఈ మృత్తికా ప్రసాదం తీసుకుంటే సమృద్ధిగా పంటలు పండుతాయని ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వందల మంది రైతులు కాలినడకన రావడం జరిగినదని అన్నారు.నేటి నుండి మూడు రోజులపాటు ఈ మృత్తికా ప్రసాదాన్ని అందిస్తామని కల్పవృక్ష నారసింహుని సన్నిధిలో సుమారు ఇంకా లక్ష మంది రైతులకి అందించడానికి సరిపడా ఈ దివ్య ప్రసాదం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి రైతులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు తక్షణమే వరదల.. సమీక్ష సమావేశాలు నిర్వహించాలి

**- సౌకర్యవంతమైన పునరావాస కేంద్రాలను గుర్తించాలి ..**

**- వరద బాధిత గ్రామాలను గుర్తించి రక్షణ చర్యలకు పూనుకోవాలి...**

**- వరద బాధితులకు ప్రభుత్వం మేరక ప్రాంతంలో ఐదు సెంట్ల ఇంటి స్థలం కేటాయించాలి..**

**- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా**




చర్ల జూన్ 21 (నిజం న్యూస్)చర్ల మండలంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ కార్యాలయంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పార్టీ డివిజన్ నాయకుడు కొండ చరణ్ మాట్లాడుతూ రానున్న మూడు నెలలు పూర్తిగా వరదల సమయమని ప్రజలు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని భయపడుతూ జీవించే సమయం అని అన్నారు ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ నేటి వరకు అధికారులు వరదల సమీక్ష సమావేశాలు నిర్వహించకపోవడం సరైనది కాదు అని విమర్శించారు గతంలో కూడా ఇదే విధంగా నిర్లక్ష్యం వహించడం వల్ల ప్రజలు వరదల కారణంగా ముంపుకు గురై పంటలు మునిగిపోయి వందలాది సంఖ్యలో ఇల్లు మునిగిపోయి తీవ్రంగా ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు కలెక్టర్ వరద ప్రాంతాల్లో పర్యటించినప్పటికీ క్షేత్రస్థాయి పరిశీలన జరగలేదని అన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించాలని పొంచి ఉన్న వరదల ప్రమాదాన్ని అంచనా వేసే దానికోసం ప్రజల్ని రక్షించడానికి కోసం సమీక్ష సమావేశాలు నిర్వహించాలని ప్రజలకు సౌకర్యవంతమైన పునరావాస కేంద్రాలను గుర్తించాలని అన్నారు ప్రభుత్వమే లాంచీలను కొని వరదల సమయంలో ప్రజలను రక్షించే దాని కోసం ఉపయోగించాలని కోరారు ముంపు కు గురయ్యే గ్రామాలను ముందుగానే గుర్తించాలని అన్నారు వరదల సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజల రక్షణకై చర్యలు చేపడుతున్న పోలీసు వారికి ప్రజలకు సహాయంగా ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారులను ముందస్తుగానే రంగంలోకి దింపాలని కోరారు వరద బాధిత కుటుంబాలకు మేరక ప్రాంతంలో ఐదు సెంట్ల ఇంటి స్థలాన్ని కచ్చితంగా కేటాయించాలని డిమాండ్ చేశారు లేనియెడల కచ్చితంగా భవిష్యత్తులో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కొండ కౌశిక్ చెన్నం మోహన్ , మెహమదా మైపా రవి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా యోగా దినోత్సవం



టేకులపల్లి జూన్ 21(నిజం చెబుతాం న్యూస్): మండలంలోని బస్టాండ్ సెంటర్లో గల ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి మంగతార, పాఠశాల హెచ్ఎం కే వెంకయ్యల ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు సూర్య నమస్కారాలు, ధ్యానం గురించి వివరించి యోగా వలన కలిగే ప్రయోజనాలు, ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల లక్ష్మణ్, భాస్కరరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనురాధ, సక్కుబాయి, ఏ డబ్ల్యూటి భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు చట్టాలపై అవగాహన



(నిజం చెపుతా న్యూస్) తెలంగాణ ఖమ్మం జిల్లా వేంసూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం విజిట్ చేయటం జరిగినది ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్నటువంటి ఆశ కార్యకర్తలకు చట్టాలపై అవగాహన కార్యక్రమానికి సమయం కేటాయించవలసిందిగా డాక్టర్ హిందూ ప్రియ గారిని అడగటం జరిగినది వారు దీనికి స్పందించి ఆషాడే రోజున అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పడం జరిగినది ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ఇన్చార్జి శ్రీ తెల్లూరి చిన్న ఏసు తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ మనీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షురాలు రోస్ని ఖాన్ ఖమ్మం జిల్లా జనరల్ సెక్రెటరీ విజయరావ్ తల్లాడ మండలం అధ్యక్షురాలు కుమారి తదితరులు పాల్గొనడం జరిగినది

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం





భద్రాచలం జూన్ 21 (నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని త్రివేణి పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులతో వివిధ రకాల యోగాసనాలను వేపించి వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల వయసులో ఉన్నప్పుడు యోగ ఆసనాలు వాళ్ళ యొక్క చదువులో ఉన్న ఒత్తిడిని తగ్గించడానికిఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు అదేవిధంగా పాఠశాల వయసులో విద్యార్థిని విద్యార్థులు ఆరోగ్యకరమైన మరియు సంతోషకరమైన జీవితాన్ని గడపాలంటే ప్రతి ఒక్క విద్యార్థి ఉదయం పూట క్రమం తప్పకుండా యోగాసనాలు అభ్యసన చేయాలని కోరారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు యోగ ఆసనాలపై అవగాహన కల్పించారు. అనంతరం యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులతో వివిధ రకాల ఆసనాలను వేయించి వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏవో బాబురావు, వైస్ ప్రిన్సిపాల్ విమలాదేవి, అకాడమిక్ ఇన్చార్జి నరేష్, క్యాంపస్ ఇంచార్జ్.సందీప్.రెడ్డి,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**సత్తుపల్లిలో..** ప్రపంచ యోగ డే జరుపుకున్నటువంటి సత్తుపల్లి జిల్లా కోర్టు న్యాయమూర్తులు ఎం శ్రీనివాసరావు . మేర కాసిం సాయి మరియు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులు యోగ డే గురించి మన జిల్లా కోర్టు న్యాయమూర్తి గారు కొన్ని ముఖ్యమైన అంశాల గురించి చెప్పడం జరిగినది యోగా చేయటం వల్ల మన శరీరంలోని భాగములను కదిలిక చెంది మనకి ఎంతో ఆరోగ్యకరమైన జీవితాన్ని ఇస్తుంది అదే విధంగా శరీరంలో ఉన్నటువంటి అవయవాలన్నీ కదిలిక చెంది ఆరోగ్యంగా ఉంటారని తెలియజేసినారు అదే విధంగా హ్యూమన్ రైట్స్ సభ్యులు కూడా చెప్పడం జరిగినది అందుచేత ప్రతి ఒక్కరూ ప్రతి రోజు యోగా చేయటం వల్ల హాస్పటల్ కూడా వెళ్లే అవసరం లేకుండా ఉంటుంది ఇక నుండి రోజుకి ఉదయం ఒక 20 నిమిషాలు యోగా చేయాలని కోరుకుంటూ తెలియజేస్తున్నాను ఈ యొక్క యోగ డే కి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ బొడ్డపాటి దాసు తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ చిన్న యేసు తెలంగాణ స్టేట్ లీగల్ అడ్వైజర్ మహేంద్ర నాథ్ తెలంగాణ జనరల్ సెక్రెటరీ మనీ రోస్ని ఖాన్ విజయ రావు వెంకటేశ్వరరావు కుమారి రమణ తదితరులు పాల్గొనడం జరిగినది


**భద్రాచలంలో...** జూన్ 21 (నిజం చెబుతాం




న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభద్రాచలంలోని సెయింట్ పాల్స్ లూథరన్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అబ్రహం మాట్లాడుతూ యోగా ప్రతి వ్యక్తికి ఎంతో అవసరమని శారీరక మానసిక ఆరోగ్యంపెంపొందిస్తుందని అన్నారు. శారీరక రుగ్మతలను పోగొట్టి ఆరోగ్యంగా మానవుడు జీవించేందుకు తోడ్పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా స్కౌట్స్ మరియు గైడ్స్ పాఠశాల విభాగం పద్మాసనం ,వజ్రాసనం వంటి వివిధ ఆసనాలను ప్రదర్శించి విద్యార్థులకు యోగ పై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధా మంజూరి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించడానికి తమ పాఠశాల బహుముఖ కార్యక్రమాలను నిర్వహిస్తుందని స్పష్టం చేశారు. అదేవిధంగా విద్యార్థులకు విద్యతోపాటు సాంస్కృతిక క్రీడా రంగాలలో తగిన ప్రాధాన్యత ఇస్తున్నామని ఆమె అన్నారు. విద్యార్థి దశ నుండే యోగాను అలవర్చుకోవటం వల్ల శారీరక మానసిక ఒత్తిళ్లు తగ్గుతాయని రాధా మంజూరి అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రామయ్యను దర్శించుకున్న వికారాబాద్ జిల్లా కలెక్టర్


**- ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రతీక్ జైన్**



భద్రాచలం జూన్ 21 ( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నుండి జిల్లా కలెక్టర్ గా పదోన్నతి పై బదిలీ అయిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రస్తుతం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. శుక్రవారం నాడు స్వామి వారి దర్శనానికి వచ్చిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యులకు దేవస్థానం పర్యవేక్షకులు సాయిబాబా, అర్చక స్వాములు మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా బలపీఠం వద్ద పూజలు జరిపిన అనంతరం గర్భగుడిలో ప్రత్యేక పూజలు జరిపారు అనంతరం శ్రీ లక్ష్మీ తాయారు అమ్మ వారిని, శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం అర్చక స్వాములు స్వామివారి విశిష్టతను తెలిపి, స్వామి వారి పట్టు వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డి ఈ రవీందర్రావు మరియు అర్చక స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## చర్ల మండలం బట్టి గూడెంలో ఉన్న ఫారెస్ట్ భూమిని తక్షణమే లింగాల కాలనీ ప్రజలకు పంచాలి

**- న్యూడెమోక్రసీ డిమాండ్**






భద్రాచలం జూన్ 21 (నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కలివేరు గ్రామ ప్రజలు 1980 లో పోడుకొట్టుకొనిసాగుచేసుకుంటుండగా అక్కడ ఫారెస్ట్ అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి భూమిని ఆక్రమించుకొని వారికి హాదినంలో ఉంచుకున్నారు అప్పట్లో ఆ ప్రజల మీద కూడా కేసులు నమోదు చేశారు తక్షణమే భట్టి గుడెం దగ్గర ఉన్న ఫారెస్ట్ భూమిని కలివేరు గ్రామ ప్రజలకు ప%శీ%చాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ పిలుపునిచ్చారుబట్టి గూడెం భూములపై భద్రాచలం ఐటిడిఏ ఏపీఓ కి నిన్న ధర్నా చేసి విన్నవించామని అయినా ఫలితం లేకపోవడంతో ఈరోజు భూమి దగ్గరికెళ్ళి సర్వే చేస్తుండగా ఫారెస్ట్ అధికారులు వచ్చారు వారితో చెప్పాం ఈ భూమిని తక్షణమే గ్రామ సభ నిర్వహించి పిసా యాక్టివ్ ప్రకారం కలివేరు గ్రామ ప్రజలకు అట్టి భూమిని పంచాలని లేనిచో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీపార్టీ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన చేస్తామని చెప్పి కోరారు. అనంతరం శ్రీనివాస్ తహసిల్దారు ఎస్ఐ నర్సిరెడ్డి బీట్ ఆఫీసర్ వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది.వారం రోజుల్లో ఈ భూములపై గ్రామసభ నిర్వహించకపోతే అట్టి భూముల్ని కలివేరు ప్రజలే దున్నుకొంటారని మా పార్టీ పరంగా తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఇర్ప సమ్మక్క బుర్ర సీతమ్మ ఇర్ప ముత్తమ్మ కల్లూరి ఆదిలక్ష్మి బుర్ర విజయ రావు ఇరుప ఆదినారాయణ ఒడియా మహేష్ సబ్కా నాగలక్ష్మి బుర్ర దుర్గ అలవాల విజయలక్ష్మి కల్లూరి భవాని పావని అలవాల సత్తెమ్మ కల్లూరు జయ అలవాలు సాంబయ్య ఇర్పా రవణ మడకం కనక ఇరుపబాయమ్మ శ్రీదేవి కమల తదితరులు పాల్గొన్నారు.

## పరిమళించిన మానవత్వం






భద్రాచలం జూన్ 21 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో ఎం. పి. కాలనీకి చెందిన కోడి శ్రీను నిరుపేద. అతనికి నా అన్నవారు ఎవరూ లేరు. లారీ డ్రైవర్ గా పని చేస్తాడు. 10 రోజుల క్రితం కిరాయి నిమిత్తం లారీ తీసుకొని రాయచూరు వెళ్లగా, అక్కడ ప్రమాదంలో కుడి చేయి మోచేతి వద్ద విరిగింది. అక్కడ గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్ళాడు. కట్టు సరిగ్గా వేయనందున చేయి మొత్తం వాచి పోయి తోటకూర కాడలా వేలాడుతున్నది. డ్రైవర్స్ కాలనీ కి చెందిన మిత్రుడు ఉదయ్ భాస్కర్ సదరు పేషంట్ బాధ గురించి, నాకు ఫోన్ చేసి చెప్పగా, నేను అక్కడికి వెళ్ళాను. అతని పరిస్థితి చాలా ఘోరంగా ఉంది.వైద్యం జరగక పోతే, అతని చేయి తీసేసే పరిస్థితి రావచ్చు. పేషంట్ కోసం ఏమి చేద్దాం అని ఆలోచించి, ప్రముఖ సంఘ సేవకుడు, మరో నిత్య సేవకుడు గుర్తుకు వచ్చి వారికి ఫోన్ చేయగా ఎలాంటి స్పందన లేదు. ఉదయ్ భాస్కర్, నేను ఆలోచించి మిత్రుడు, మంచి మనిషి, చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ ఫోన్ చేయగా రంజిత్ వెంటనే స్పందించి, డ్రైవర్స్ కాలనీకి రావడం జరిగింది. చేయి విరిగిన కోడి శ్రీనుని తీసుకొని డాక్టర్ దేవరాజ్ హాస్పిటల్ కి తీసుకొని వెళ్ళాము. రంజిత్ డాక్టర్ దేవరాజ్ ఫోన్ చేయగా వారు ఆపరేషన్ థియేటర్ లో ఉన్నానని చెప్పారు. హాస్పిటల్ కి వెళ్లి గంట సమయం వేచి ఉన్నాము. డాక్టర్ కిందకి వచ్చి పెషేంట్ ని పరీక్షించి ఎక్స్ రే తీయమని చెప్పారు. ఎక్స్ రే రిపోర్ట్ చూసి, డాక్టర్ దేవరాజ్ పెషేంట్ చేయిని బలంగా ముందుకి లాగి, దాదాపు పావుగంట శ్రమించి టెక్నిక్ తో మోచేయిని సెట్ చేసారు. ఇంజక్షన్లు మందులు రాసారు. రంజిత్ ఎంతో బిజీగా ఉండి కూడా దాదాపు 3 గంటలు పేష%శీ%ట్ తో పాటు ఉన్నారు. పేష%శీ%ట్ కి మందులు, హాస్పిటల్ ఖర్చు దాదాపు ఆరు వేల రూపాయలు అయింది. మొత్తం ఖర్చు రంజిత్ భరించారు. మేము డబ్బులు ఇస్తామని అన్నా కూడా వద్దని వారించారు. మేము ఫోన్ చేసిన వెంటనే స్పందించి, కష్ట కాలంలో ఉన్న నిరుపేద వ్యక్తిని ఆదుకొని వైద్యం చేయించిన చేతన మీసేవ భద్రాచలం నిర్వాహకులు భూక్యా రంజిత్ హృదయపూర్వక ధన్యవాదములు.పేష%శీ%ట్ కి మెరుగైన వైద్యం అందించిన ప్రముఖ వైద్యులు డా. దేవరాజ్, నర్సులకు, కాంపౌండర్ వంశీకి ధన్యవాదములు. ఈ సేవా కార్యక్రమంలో చిలుకూరి ఉదయ్ భాస్కర్, సజ్జా రమేష్ బాబు, సేరు సతీష్ నాయకర్, కేటీపీయస్ ప్రసాద్, నేనుతిరుమలరావు పామరాజు పాల్గొన్నారు.

## ధర్నాను జయప్రదం చేయండి

**- ఐఎఫ్టియు జిల్లా ప్రధానకార్యదర్శి కొక్కు సారంగపాణి**




టేకులపల్లి జూన్ 21(నిజం చెబుతాం న్యూస్):బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను ఉపసంహరించు కోవాలని, రాష్ట్రంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు)రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జూన్ 26న భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాకు అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి పిలుపునిచ్చారు.శుక్రవారం టేకులపల్లిలో జరిగిన ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడారు. కనీస వేతనం నెలకు 27వేల రూపాయలు ఇవ్వాలని, కార్మిక వ్యతిరేక 4లేబర్ కోడ్లను రాష్ట్రంలో అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మిట్ చేయాలని, గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులను క్రమబద్ధీకరణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్కీమ్ వర్కర్స్ అందరినీ రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. హమాలి, ఆటో మోటార్ రంగ కార్మికులకు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, భవన ఇతర నిర్మాణ రంగ కార్మికులకు ప్రమాదవశాత్తు చనిపోతే 20లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, సహజ మరణానికి పది లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలాన్ని ఉపసంహరించు కోవాలని, రాష్ట్ర ప్రభుత్వం వేలంలో పాల్గొనవద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు, నాయకులు డి.ప్రసాద్, గౌని నాగేశ్వరరావు, ఎన్.సంజీవ్, మోత్కూరి మల్లికార్జునరావు, కొప్పుల శ్రీనివాస్, యాసారపు వెంకన్న ,ఎనగంటి రమేష్, రామిశెట్టి నరసింహారావు, వీరమల్ల మల్లయ్య, కూరాకుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## 11వసారి ఓ పాజిటివ్ బ్లడ్ రక్తదానం చేసి మానవత్వాన్ని చాటిన చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్



భద్రాచలం జూన్ 21 ( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణానికి చెందిన 69 సంవత్సరాల వయస్సు గల శంకరాచారి అనే వ్యక్తికి ఆపరేషన్ నిమిత్తం భద్రాచలం పట్టణంలోని దేవరాజ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ఆపరేషన్కు సరిపడినంత రక్తం లేకపోవడంతో వైద్యులు ఎమర్జెన్సీగా రక్తం ఎక్కించాలని సూచించారు. రక్తం కోసం వెతుకుతుండగా రక్తం దొరకక ఇబ్బంది పడుతున్న పరిస్థితులలో వెంటనే స్పందించి చేతన మీసేవ నిర్వాహకులు ఆంధ్రప్రభ క్రైమ్ రిపోర్టర్.భూక్య రంజిత్ నాయక్ 11వసారి ఓ పాజిటివ్ బ్లడ్ రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా రక్తదాతకు హాస్పిటల్ వైద్యులు డాక్టర్ దేవరాజు గారు ఫేషియల్ బంధువులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత

**- నేరాల నియంత్రణకే 'కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం':గోదావరిఖని ఏసీపీ రమేష్**



రామగుండం జూన్ 21, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ స్టేషన్ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ లో ఈరోజు రామగుండం సీఐ అజయ్ బాబు, రామగుండం ఎస్ఐ సతీష్ ఆధ్వర్యంలో గోదావరిఖని సబ్ డివిజన్ అధికారులు మరియు సిబ్బంది తో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించి, కాలనీ లో తనిఖీ లు నిర్వహించి, స్థానిక ప్రజలతో గోదావరిఖని ఏసీపీ రమేష్ మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.... నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని , కాలనీ లో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కాలనీ లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. కాలనీ లో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం సీఐ అజయ్ బాబు, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐ సతీష్, గోదావరిఖని 1, 2 టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## యోగా గురువు రాంబాబుకు సన్మానం

**- జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో**



మంగపేట,జూన్,21 (నిజం న్యూస్) అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మంగపేట మండలంలోని జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆఫీస్ లో యోగా గురువు మల్లూరు కి చెందిన రాంబాబు కి జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ సలహాదారులు కొలగట్ల నరేష్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం ప్రతీ ఒక్కరూ యోగా చేయాలని ఇప్పుడున్న పరిస్థితి లో పీల్చేగాలి తాగే నీరు తినే తిండి కలుషితం అవుతున్నాయి కావున ప్రతీ ఒక్కరూ వారి వారి ఆరోగాన్ని కాపాడుకోవాలని ప్రతీ ఒక్కరూ ఒక చెట్టుని పెంచాలని సూచించారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్, ప్రధానకార్యదర్శి మునిగాల రాకేశ్ , కార్యవర్గ సభ్యులు కడియాల సుదర్శన్, జిపి సెల్ షాప్ గౌస్, గోలి నరేష్, ఎస్ డి రెడ్డి,ప్రవీణ్,రవి మిగతా సభ్యులు పాల్గొన్నారులి

## ఆర్ జీ-వన్ ఏరియాలో ఘనంగా 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం






రామగుండం జూన్ 21, (నిజం చెపుతాం) రామగుండం ఏరియాలోని, 10వ అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం ఏరియా 1- జీఎం కార్యాలయం నందు ఉద్యోగులు అధికారులతో యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి ఆర్జీ-1 జీఎం ,చింతల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా.. పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ నిత్య, జీవితంలో ఒక గంట సమయం కేటాయిస్తే ఎలాంటి జబ్బులు దరిచేరవని యోగ ఆరోగ్య పరిరక్షణకు ఎంతో, దోహదపడుతుందని యోగా ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, ఇట్టి యోగా ద్వారా భారతదేశానికి అంతర్జాతీయ గుర్తింపు లభించిందని, సంస్థలో పనిచేయుచున్న ఉద్యోగులు వారి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని, ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని, సింగరేణి సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్, బలరాం, (ఐ ఆర్ ఎస్) ఇట్టి కార్యక్రమం సింగరేణి వ్యాప్తంగా నిర్వహించడం సంతోషదగిన విషయమని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా యోగ బహుళ ప్రయోజనం పొంది, నేడు ఆరోగ్య ప్రధాయునిగా నిలుచున్నదని దీనిని అందరూ... ఆరోగ్యవంతమైన జీవన విధానానికి యోగా శిక్షణ ప్రధాయినిగా నిలుస్తుందని దీనిని అందరూ, ఆరోగ్యపరమైన జీవన విధానానికి యోగా శిక్షణ ఆచరించి మంచి ఆరోగ్యవంతులుగా ఉండాలని, అందరి చేత యోగ ప్రతిష్ట నిర్వహించడం జరిగింది.అలాగే ఆర్జీ-1 లోని గనులు డిపార్ట్మెంట్స్ లలో, కూడా యోగ కార్యక్రమములు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ ఓటు ,జీఎం రామ్మోహన్, పర్సనల్ జీఎం, సిహెచ్ లక్ష్మీనారాయణ, ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ, మడ్డి మల్లయ్య, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, యోగ శిక్షకులు ఇతరులు పాల్గొన్నారు.

# ఆగని రైల్వే ప్రమాదాలు - ప్రయాణికుల భద్రతకై ఇండియన్ రైల్వే నేర్వాల్సిన పాఠాలు

- డార్జిలింగ్ జిల్లాలో ఘోర రైలు ప్రమాదంలో పలువురు సిబ్బంది, ప్రయాణికుల మరణం, గాయాల పాలవడం బాధాకరం.
- రైలు ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి.
- రైల్వేలో 3,15,780 సాంక్షన్ ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయండి.
- బడ్జెట్ లో కోతలు, చార్జీల పెంపు, స్లీపర్ కోచ్ ల తగ్గింపు, రైళ్ళలో రద్దీ, జాప్యం, రాయితీల ఎత్తివేత, శానిటేషన్, పార్కింగ్ దోపిడీ తదితర సమస్యలను పరిష్కరించండి.
- కాగ్, పార్లమెంటరీ ప్యానెల్, నిపుణుల సిఫార్సులను అమలు పరచాలి. భద్రతకు విఘాతం కలిగించే విధానాలను విడనాడాలి.
- రైలు ప్రమాదాలపై సుప్రీంకోర్టు ప్రత్యక్ష పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తో స్వతంత్ర విచారణ జరిపించాలి.



శ్రీనివాస్ నాయక్ స్టేట్ బ్యూరో చీఫ్ ఆంధ్ర తెలంగాణ

శ్రీనివాస్ నాయక్, (నిజం చెపుతాం) ఆంధ్ర తెలంగాణ బ్యూరో చీఫ్, జూన్ 20, (నిజం న్యూస్) జూన్ 2023లో అత్యంత ఘోరమైన కోరమండల్ ఎక్స్ ప్రెస్ రైలు ప్రమాదంలో 296 మంది మరణించి 1100 మందికి పైగా గాయపడిన ఘటన మరువక ముందే దేశవ్యాప్తంగా జరుగుతున్న పలు దుర్ఘటనలను ప్రధాన మంత్రికి తాజాగా వ్రాసిన లేఖలో పేర్కొంటూ భద్రతా లోపాలను ఎత్తి చూపారు. నిర్వహణా లోపాలు కారణంగా రైలు ప్రమాదాలు జరుగుతున్నాయని, ట్రాక్ లపై ఒత్తిడి పెరుగుతుందని, భద్రతా చర్యలు చేపట్టడం లేదని, ఒడిషా రైలు ప్రమాదం నుండి తేరుకోకముందే 40 ప్రమాదాలు జరిగాయని వివరించారు. కాంచన్‌జంగ ప్రమాదానికి కూడా సిగ్నల్ వ్యవస్థ పని చేయకపోవడం, కవచ్ రక్షణ వ్యవస్థ లేకపోవడమే ప్రధాన కారణాలని పేర్కొన్నారు.ఇండియన్ రైల్వే ప్రమోటీ ఆఫీసర్స్ ఫెడరేషన్ (ఐఆర్ పిఓఎఫ్) తదితరులు పలుమార్లు వివిధ అంశాలపై వివరణ ఇచ్చారు. రైల్వే భద్రతకు సంబంధించిన అన్ని అంశాలను పరిష్కరించాలని, వ్యవస్థాగత లోపాలను సరిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. ఇండియన్ రైల్వే మేనేజ్మెంట్ సర్వీస్ (ఐఆర్ఎమ్ఎస్) పేరిట ప్రవేశపెట్టిన స్కీం పట్ల పునరాలోచన చేయాలని కోరారు.2011-12 లో అభివృద్ధి చేసిన ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థ 'కవచ్' నెలకొల్పక పోవడం, సిగ్నలింగ్ టెలీ కమ్యూనికేషన్ కింద కేటాయించిన బడ్జెట్లో అత్యధికంగా ట్రాఫిక్ ఉన్న రైల్వే మార్గంలో ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్, సెంట్రలైజ్డ్ ట్రాఫిక్ కంట్రోల్ తదితరములకు ఒక్క పైసా కూడా ఖర్చు చేయక పోవడం, రైల్వే లైన్లు, సిగ్నల్ వ్యవస్థ, ట్రాకుల ఆధునీకరణ చేపట్టకపోవడంశోచనీయమన్నారు.రైల్వేలలో కనీస అవసరాలకు ప్రాధాన్యత నివ్వకుండా, సాధారణ ప్రయాణికుడిని విస్మరిస్తూ ఆదాయాన్ని గడిస్తున్న రైల్వే శాఖలో 3.11 లక్షల గ్రూప్ సి పోస్టులు, 3,018 గెజిటెడ్ క్యాడర్ సాంక్షన్ అయిన పోస్టులు ఖాళీగా వున్నా భర్తీకి నోచుకోకపోవడంతో సిబ్బంది కొరత తీవ్రంగా ఉండటంతో మిగిలిన ఉద్యోగులపై తీవ్రమైన పనిభారం పడుతున్నదని శ్రీనివాస్ నాయక్ ఆవేదన వ్యక్తం చేసారు. దీంతో చాలా మంది మహిళా లోకో పైలట్లు, ఇతర సిబ్బంది రోజుకు 12 గంటలకు మించి సెలవు లేదా విశ్రాంతి లేకుండా నిద్రలేమి, బిజీ షెడ్యూల్స్ తో పని చేస్తున్నారని తెలిపారు. రైల్వేలో పని చేస్తున్న సుమారు 8 లక్షల మంది కాంట్రాక్ట్ కార్మికులు కనీస వేతనాలు, సురక్షిత పని పరిస్థితులు, చట్టబద్ధ హక్కులు కోల్పోయారని, ప్రశ్నిస్తే తొలిగింపులు, సస్పెన్షన్లు, బదిలీలు, శిక్షలు వంటి సమస్యల మధ్య రైల్వే సిబ్బంది పని చేస్తున్నారని పేర్కొన్నారు. తమ విజ్ఞప్తిని మన్నించి ఆర్ఆర్ బి దేశవ్యాప్తంగా అసిస్టెంట్ లోకో పైలట్ పోస్టుల సంఖ్యను 5,696 నుండి 18,799 కు పెంచి భర్తీ చేయాలని జూన్ 19న నిర్ణయించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సరెండర్ చేసిన, రద్దైన పోస్టులు పోను రైల్వేలో ఏళ్ళ తరబడి ఖాళీగా ఉన్న 2,74,580 పోస్టులను భర్తీ చేయాలని కోరారు. కనీసం సేఫ్టీ కేటగిరీలోని 1,52,734 ఖాళీలను యుద్ధప్రాతిపదికన పూరించాలని శ్రీనివాస్ నాయక్ విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ వాదనలు దాని స్వంత ఆడిటర్ అయిన కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదికలో చెప్పిన దానికి విరుద్ధంగా ఉన్నాయి. రైలు భద్రతపై కాగ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ట్రాక్‌ల పునరుద్ధరణకు నిధుల కేటాయింపు తగ్గిందనీ, కేటాయించిన నిధులను కూడా పూర్తిగా వినియోగించడం లేదని పేర్కొన్నది. 2017-2021 మధ్య జరిగిన రైల్వే ప్రమాదాలపై కాగ్ విశ్లేషణ ప్రకారం.. ఈ కాలంలో మొత్తం 2017 ప్రమాదాలు జరిగాయి. అందులో పట్టాలు తప్పినవి 1392 ప్రమాదాలు (69 శాతం). అంటే పట్టాలు తప్పి ఢీ కొనటం వంటి రైల్వే ప్రమాదాలే అధికంగా ఉండటం గమనార్హం. అయితే ఈ ప్రమాదాలకు కారణం 'మానవ తప్పిదం' అని నిందించటం ఏండ్లుగా ఒక సాధారణ ధోరణిగా మారిందనీ, అయితే కాగ్ నివేదిక ప్రభుత్వ వాదనలు తప్పని నిరూపిస్తున్నదని తెలిపారు.ట్రాక్ ల నిర్వహణ, బడ్జెట్ కేటాయింపులు, వ్యయం, పోస్టుల ఖాళీలపై కేంద్రానిది తీవ్ర నిర్లక్ష్యమని కాగ్ 2022 సెప్టెంబర్ నివేదికలో అక్షింతలు వేసినా, రైలు భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసినా, లోపాలు ప్రస్తావించినా ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు.2017-18లో ప్రవేశపెట్టిన రాష్ట్రీయ రైల్ సంరక్ష కోష్ (ఆర్ఆర్ఎస్కే) రైల్వే భద్రతా నిధి గురించి కాగ్ ఉటంకించింది. 1127 పట్టాలు తప్పగా 289 (26 శాతం) మాత్రమే పునరుద్ధరణ పనులకు నోచుకున్నాయని వివరించింది. ఆర్ఆర్ఎస్కే నుంచి ప్రాధాన్యత-1 పనులపై మొత్తం వ్యయం 2017-18లో 81.55 శాతం నుంచి 2019-20లో 73.76 శాతానికి తగ్గదల ధోరణిని చూపించిందని పేర్కొన్నది. ట్రాక్ పునరుద్ధరణ పనులకు 2018-19లో నిధుల కేటాయింపు రూ.9607.65 కోట్ల నుంచి 2019-20లో రూ.7417 కోట్లకు తగ్గిందని కాగ్ వివరించింది. అత్యంత రద్దీగా ఉండే పశ్చిమ రైల్వే కోసం 2019-20లో మొత్తం వ్యయంలో ట్రాక్ పునరుద్ధరణ కోసం ఖర్చు చేసినది 3.01 శాతమే కావటం గమనార్హం. భద్రతకు సంబంధించిన పనులకు ఆర్థిక సాయం అందించటానికి ప్రత్యేక నిధిని సృష్టించే ఏకైక ఉద్దేశ్యం విజయం సాధించ లేకపోయిందని కాగ్ పేర్కొన్నది. పట్టాలు తప్పడానికి ప్రధాన కారణం ట్రాక్ నిర్వహణ అని వివరించింది. భారత రైల్వే లక్షలాది ఖాళీలతో, నామ మాత్రపు అవుట్‌సోర్సింగ్‌తో కార్యకలాపాలను నిర్వహించిందని కాగ్ వెల్లడించింది.ట్రాక్ ల సమర్థవంతమైన నిర్వహణ, సిగ్నలింగ్ వ్యవస్థ, రోలింగ్ స్టాక్ మొదలైన వాటితో పాటు తగిన సంఖ్యలో నైపుణ్యం కలిగిన సిబ్బందిని నియమించడం మరియు అన్నింటికంటే ముఖ్యంగా రైల్వే ఆపరేషన్ యొక్క వివిధ విభుల మధ్య సమర్థవంతమైన సమన్వయంపై ఆధారపడి ఉంటాయి. వీటన్నింటినీ నిర్లక్ష్యం చేయబడ్డాయని తెలిపారు. 2017 లో సమర్పించిన భద్రతపై టాస్క్ ఫోర్స్ సిఫార్సులను, 2015 లో రైల్వే మంత్రిత్వ శాఖ 'శ్వేతపత్రం'ను అమలు చేయలేదు. పాత ట్రాక్ ను యుద్ధ ప్రాతిపదికన మార్చాల్సి ఉంటుందని, కానీ ఆర్థిక వనరులు లేమి సాకుతో చేయకపోవడంతో బ్యాక్ లాగ్ పెరుగుతూనే ఉన్నదని, అదే సాకుతో పాతబడి పోయిన సిగ్నల్ గేర్ ను కూడా మార్చటం లేదని అన్నారు.రైల్వేలు ప్రజల ఆస్తియని,మన ప్రజల సొమ్ముతో భారత కార్మికుల కష్టాలతో భారతీయ రైల్వేలు నిర్మించబడ్డాయని పేర్కొన్నారు. రైళ్ళు, రోడ్లు సామాన్య ప్రజలకు సరసమైన రవాణాను అందించడానికి ఉద్దేశించబడినవని, ఇవి ఏ ప్రభుత్వమైనా తన పౌరులకు సరసమైన ధరలకు భద్రతతో అందించాల్సిన సేవలని గుర్తు చేశారు. ప్రైవేటు కార్పొరేట్లకు లాభాలను ఆర్జించే మార్గాన్ని సృష్టించేందుకు భారతీయ రైల్వేలను ప్రైవేటీకరించవద్దని శ్రీనివాస్ నాయక్ కోరారు.బృహత్తరమైన రైల్వే వ్యవస్థలో అంతా సవ్యంగా సాగడం లేదు. రైళ్ళు ప్రయాణించే ట్రాక్‌లు, సిగ్నలింగ్ వ్యవస్థను నియంత్రించే ఇంటర్ లాకింగ్ వ్యవస్థలో పొరపాటు కారణంగా బాలాసోర్ ప్రమాదం జరిగిందని రైల్వేబోర్డు, రైల్వే మంత్రి పేర్కొన్నారు. 2017-21 మధ్య కాలంలో రైల్వేస్‌లో రైళు ్ళ పట్టాలు తప్పిన ఘటనలపై కాగ్ ఇచ్చిన నివేదిక వ్యవస్థలో ఉన్న కొన్ని ప్రమాదకరమైన లోపాలను ప్రముఖంగా ఎత్తిచూపింది. రైల్వే ట్రాక్‌ల్లో నిర్మాణపరమైన లోపాలను, అలాగే పాయింట్లు, లైన్లు, కర్వ్‌లు వంటి అంశాలను తనిఖీ చేసి అంచనా వేసే ట్రాక్ రికార్డింగ్ కార్ల సోదాలు 30-100 శాతం తగ్గాయని ఆ నివేదిక పేర్కొంది. పట్టాలు తప్పిన 1129 ఘటనల్లో 422 ఘటనలు ఇంజనీరింగ్ సమస్యలు (ట్రాక్‌ల నిర్వహణ సరిగా లేక పోవడం (171 కేసులు), ట్రాక్ ప్రామాణికాలు పాటించకపోవడం (156 కేసులు) వల్లే జరిగాయని పేర్కొంది. బోగీల చక్రాల్లో లోపాల వల్ల జరిగిన ప్రమాదాలు 182 ఉండగా, పాయింట్లు సరిగా నిర్దేశించక పోవడం, ఇతర పొరపాట్ల కారణంగా 275 ప్రమాదాలు జరిగాయని నివేదిక పేర్కొంది.జాతీయ నేర రికార్డుల బ్యూరో (ఎన్సీఆర్బీ) రికార్డుల ప్రకారం గడిచిన పదేళ్లలో జరిగిన రైలు ప్రమాదాల్లో 2.6 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 70 శాతం మంది 2017- 21 మధ్య కాలంలో మరణించారని పేర్కొన్నారు.ప్రారంభించిన రైలునే అట్టహాసంగా మళ్ళీ ప్రారంభించే బదులు సామాన్యులు ప్రయాణించే రైళ్ల బాగోగులు పట్టించుకోవాలని, కార్పొరేటీకరణ, ప్రయివేటీకరణే అన్నింటికీ పరిష్కారం అనే మానసిక స్థితి నుండి బయటపడి వాస్తవాలను ఆలోచించి ప్రజల భద్రతకు ఏం చేయాలో తెలుసుకుని ఇప్పటికైనా పూనుకోవాలని, దుఃఖితులకు ఓదార్పునివ్వాలని కోరారు. ప్రతి వందేభారత్ కోసం రైల్వే రూ. 115 కోట్లు పైగా వెచ్చిస్తున్నదని, 2027 తర్వాత ప్రారంభమయ్యే బుల్లెట్ ట్రైన్ వంటి అసాధారణ రేట్లుండే రైళ్ళతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఒరిగేదేముంటుందని ప్రశ్నించారు. గతంలో రైల్వే అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించే వారని, ఇప్పుడు ఆ పద్ధతీ నిర్వీర్యమై పోయిందని, వీటన్నింటి ఫలితంగా ప్రజల భద్రత మరింత ప్రమాదంలో పడిందని తెలిపారు.తమ వైఫల్యం, అసమర్థతలను, చేతగానితనాన్ని కప్పి పుచ్చుకునేందుకు, ప్రజల దృష్టి మళ్లించేందుకే ఘోర రైలు ప్రమాదాల్లో కుట్ర కోణాన్ని తెరపైకి తెచ్చారని, ఎక్కడ పెద్ద ప్రమాదం జరిగినా రైల్వే మంత్రిత్వ శాఖకు ఇది అలవాటేనని శ్రీనివాస్ నాయక్ పేర్కొన్నారు. ఐటీ సెల్ లోని పెయిడ్ ఆర్టిస్టులు దానికి అన్ని రకాల అబద్ధాలూ గుప్పించి, మతపరమైన మసాలా జోడించి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని, దర్యాప్తు నివేదిక బయటకు వచ్చేసరికి ప్రజలు దాన్ని మర్చిపోతారని ఆయన పేర్కొన్నారు. 2023 మార్చిలో రైల్వే భద్రతపై పార్లమెంటరీ ప్యానెల్ సమర్పించిన నివేదికలో రైల్వే మంత్రిత్వ శాఖ అలసత్వాన్ని ఎత్తి చూపిందని, రైల్వే భద్రతకు సంబంధించిన నివేదికలువిస్మరించబడుతున్నాయని వివరించిందని తెలిపారు. కమీషన్ ఆఫ్ రైల్వే సేఫ్టీ (సీఆర్ఎస్) చేసిన సిఫారసులు రైల్వే మంత్రిత్వ శాఖ నుంచి అత్యంత ప్రాముఖ్యతను పొందవల్సి ఉన్నప్పటికీ అది వాస్తవానికి భిన్నంగా ఉన్నదనీ, తక్కువ శ్రద్ధను కలిగి ఉన్నదని పేర్కొన్నది. రైలు ప్రమాదాలు పునరావృతం కాకుండా ఆస్తి, ప్రాణ నష్టాలు జరగకుండా ఏటీఆర్‌లను సమర్పించడానికి కాలపరిమితిని నిర్ణయించాలని ప్యానెల్ ఆ నివేదికలో సిఫారసు చేసిందని గుర్తు చేశారు. రైల్వే ప్రయాణికుల భద్రతకు విఘాతం కలిగించే విధానాలనువిడనాడాలని,కాగ్, పార్లమెంటరీ ప్యానెల్, నిపుణుల సిఫార్సులను అమలు పరచాలని శ్రీనివాస్ నాయక్, నిజం పత్రిక ఆంధ్ర తెలంగాణ చీఫ్ బ్యూరో ప్రధాన మంత్రికి విజ్ఞప్తి చేశారు.

**వ్యాసకర్త, శ్రీనివాస్ నాయక్ , ఆంధ్ర తెలంగాణ బ్యూరో చీఫ్, (నిజం న్యూస్) మహబూబాబాద్. నెంబర్ 9866629366.**

## విధులకు హాజరు కాకుంటే భవిష్యత్తు అంధకారం: జిఎం

రామగుండం జూన్ 21, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి రామగుండం పారిశ్రామిక కేంద్రంలోని, సింగరేణి సంస్థలోని కార్మికులు విధులకు హాజరుకాకుంటే ఉద్యోగం పోతుందని, భవిష్యత్తు అంధకారంగా మారుతుందని, ఫలితం దక్కదని, రామగుండం సింగరేణి సంస్థ ఆర్జీ -2 జి ఎం సూర్యనారాయణ అన్నారు. యైటి%శీ%క్లైన్ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్లో... కార్మికుల కుటుంబాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కార్మికులు అనారోగ్యంతో ఇబ్బందులు పడితే, సంస్థ కార్పొరేట్ వైద్యం అందిస్తుందని అన్నారు. సంస్థ సూచనలు మేరకు సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ప్రతి కార్మికుడు తన బాధ్యతతో ఉద్యోగాన్ని సక్రమంగా చేసుకుంటూ పోతే ,తన భవిష్యత్తు తన కుటుంబ భవిష్యత్తు చాలా బాగుంటుందని, ఆయన సూచించారు.



పిల్లల భవిష్యత్తు కు సరిపడా, విద్య ఉద్యోగం అన్ని సౌకర్యాలు పిల్లలకు తల్లిదండ్రులు ఇవ్వొచ్చని ఆయన సూచించారు.

## చిలుకోడు మోడల్ స్కూల్, బాలికల వసతి గృహాన్ని తక్షణమే ప్రారంభించాలి

**- గుగులోతు సూర్య ప్రకాష్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు.**
**- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వసతి గృహం ముందు ధర్నా**
**- ఈ సంవత్సరం కూడా ప్రారంభించకపోతే సమరశీల పోరాటాలకు సిద్ధమవుతాం - సింహాద్రి (కన్వనింగ్ కమిటీ సభ్యులు).**
**- లక్షలు వెచ్చించి - లక్షణంగా వదిలేశారు.**
**- సమస్యలు పరిష్కరించని డీఈవో రామారావు రాజీనామా చేయాలి.**
**- ఇటు ప్రైవేట్ స్కూల్లోకి వత్తాసు పలుకుతూ**
**- ప్రభుత్వ స్కూళ్ల సమస్యలు కూడా పరిష్కరించలేని డీఈవో పై వెంటనే చర్యలు తీసుకోవాలి.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 21,( నిజం న్యూస్) డోర్నకల్ మండల కేంద్రంలోని చిలుకోడు గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్ బాలికల వసతిగృహం 2019లో ప్రారంభించారు. అది ప్రస్తుతం శిధిలావస్థకు చేరుకుంది. హాస్టల్ చుట్టూ అడవి లాగ మారిన పరిస్థితి వుంది.కానీ దీనిపై విద్యాశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని గుగులోతు సూర్య ప్రకాష్ ఆవేదన చెందారు.జిల్లా విద్యాశాఖ అధికారి డిఈఓ రామారావు కి గత సంవత్సరం నుండి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. తక్షణమే డీఈవో ను సస్పెండ్ చేయాలని సూర్య ప్రకాష్ డిమాండ్ చేశారు. తక్షణమే బాలికల వసతి గృహాన్ని తెరిపించాలని లేకపోతే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులుసింహాద్రిలి,రాజేష్,నేహా,అనితా విద్యార్థినిలు పాల్గొన్నారు.

## యోగా జీవన విధానంలో భాగం కావాలి

**- ఉషోదయ వాకర్స్ అధ్యక్షుడు, పాల బిందెల మల్లయ్య.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 21,( నిజం న్యూస్) మానసిక ప్రశాంతతను, ఆరోగ్యాన్ని పొందడానికి యోగాను ప్రతి ఒక్కరు తమ జీవన విధానంలో భాగం చేసుకోవాలని ఉషోదయ వాకర్స్ అధ్యక్షులు పాలబిందేల మల్లయ్య అన్నారు. ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యం న ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆకుల శ%శీ%భయ్య యోగాసనాలు వేయించడం జరిగింది.ఈ సందర్భంగా పాలబిందెల మల్లయ్య మాట్లాడుతూ, ప్రాచీన భారతీయ సంస్కృతిలో భాగంగా ఉన్న యోగ ప్రపంచ మానవాళికి దిక్సూచిగా మారడం భారతీయులకు గర్వకారణమని , ఆధునిక జీవనములో ప్రతి ఒక్కరూ బిజీ జీవితంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురి కావడం వలన అనేక రకాల ఆనారోగ్య సమస్యలకు గురవుతున్న నేపథ్యంలో,ప్రతి ఒక్కరు తమ దినచర్యలో భాగంగా నడక, యోగాసనాలను అలవర్చుకోవడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని మానసిక ప్రశాంతతను పొందవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ గౌరవాధ్యక్షులు రవీంద్ర గుప్తా ఉపాధ్యక్షులు నల్లు సుధాకర్ రెడ్డి, కళ్లెం వెంకటరెడ్డి, ఇమ్మడి కృష్ణమూర్తి, కాపరబోయిన శ్రీనివాస్, గోవర్ధన్, దాసరి ప్రసాద్, పమ్మి రాజు, నాల్ల నరసింహారావు, సుంకరి పరంధామయ్య, తప్పెట్ల వెంకన్న, మార్కండేయులు, వేణు, నక్క నాగార్జున, లచ్చయ్య, దామోదర్ శర్మ, కుమార్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ వర్ధంతి

**- ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు మరువలేనివి..కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



శేరిలింగంపల్లి, జూన్ 21 (నిజాం న్యూస్ ):-ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు మరువలేనివని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.ఆ మహనీయుని వర్ధంతి ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి డివిజన్ లోగల జయశంకర్ సర్కిల్ లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి ప్రొఫెసర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,తెలంగాణ ఉద్యమ నిర్మాణంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు,బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కి వెన్నంటి ఉండి,రాష్ట్రసాధనలో భాగస్వాములయ్యారని చెప్పారు.తెలంగాణ సాధనే ఊపిరిగా శ్వాస ఉన్నంతవరకు ఉద్యమించారని కొనియాడారు.ప్రొఫెసర్ జయశంకర్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్,మాజీ కౌన్సిలర్లు రవీందర్ రావు,మోహన్ గౌడ్,సీనియర్ నాయకులు కొండల రెడ్డి,శ్రీనివాస్ రాజ్,కృష్ణ రెడ్డి,భేరి రామ్ చందర్ యాదవ్,వార్డ్ మెంబర్ శ్రీకళ,వార్డ్ మెంబర్ రాంబాబు,సీనియర్ నాయకులు గోవింద్ చారి,పద్మా రావు,గోపాల్ యాదవ్,కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్,రాజ్ కుమార్,యాదగిరి,రమేష్,మహేందర్, నయీమ్,వెంకట్ రెడ్డి,సుభాష్,శేఖర్, నర్సింహా,సత్యనారాయణ,అజీమ్,రహీమ్, రవికిరణ్,లవ కుమార్,సత్యనారాయణ మూర్తి,రంజిత్,నటరాజ్,యాదగిరి,కుటుంబ రావు,జమ్మయ్య,తుకారామ్,మహేష్ చారీ, శ్రీనివాస్,అలీం,దానయ్య,శ్రీనివాస్,మహిళా నాయకురాళ్లు భాగ్య లక్ష్మి,సౌజన్య,కుమారి, సుధారాణి,కళ్యాణి,రోజా రాణి,శశికళ, రమాదేవి,సుజాత,స్వరూప,సుజాత, జయమ్మ,రాములమ్మ,ముంతాజ్ బేగం,దివ్య, నిరూప,తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో అన్ని రోగాలు దూరం

**- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి తుళ్ళ వీరేందర్ గౌడ్.**






మహేశ్వరం, జూన్ 21 నిజం, న్యూస్ ప్రతినిధి:యోగాతోనే అన్ని సకల రోగాలు దూరం అవుతాయని తెలంగాణ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ళ వీరేందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు టీ. యాదిష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా యోగ కార్యక్రమంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనిషి శరీరాన్ని రోగాలకు దూరం చేసేది యోగ.మానసిక,శారీరక పటిష్టత యోగాతో సాధ్యమని మనకున్న సమయంలో ప్రతిరోజూ కొంత సమయం యోగకు కేటాయించుకొని మానసిక ఒత్తిడిని తగ్గించుకొని ఆరోగ్యవంతమైన జీవితం అనుభవించాలని ఆయన అన్నారు. చిన్న,పెద్ద,ప్రతి ఒక్కరూ పలు యోగ ఆసనాలు చేయడం వల్ల మన శరీరానికి శక్తి రావడమే కాకుండా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు.యోగా ద్వారా సంపూర్ణమైన ఆరోగ్యం సంరక్షణ మరియు ఏకాగ్రత పెరిగేకొద్ది ఎక్కువ జ్ఞానాన్ని ఆర్జించవచ్చని అది మనస్సును,ఆత్మను,శరీరాన్ని ఏకం చేసే మహోన్నత సాధనం అని అందరూ ప్రతి రోజు ఈయొక్క యోగా ఆసనాలు అలవాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీ సిద్దోజీ మాధవ చారి , జాతీయ కిసాన్ మోర్చా నాయకులు శ్రీ బస్వ పాపయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి యాదయ్య గౌడ్, ఎంపీటీసీలు కుండే వెంకటేశ్, సుదర్శన్ యాదవ్, మాజీ సర్పంచులు శంకర్, శ్రీనివాస్, రఘుపతి గౌడ్,బీజేపీ సీనియర్ నాయకులు , యువ మోర్చా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా యోగా దినోత్సవం



మహేశ్వరం, జూన్ 21 నిజం, న్యూస్ ప్రతినిధి: శుక్రవారం 10 వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భముగా టి.కె.ఆర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమము లో మహేశ్వరం మాజీ శాసన సభ్యులు, టి.కె.ఆర్ కళాశాల చైర్మన్ తీగల కృష్ణ రెడ్డి యోగా దినోత్సవం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యోగ సనాలు చేస్తే శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అంతేకాకుండా మానసిక ప్రశాంతత, మనస్సు చురుకుగా ఉంటుందని ఆయన తెలిపారు. ఇప్పుడు ఎక్కువగా జిమ్, కంటే యోగాసనాలపైనే ప్రజలు ఎక్కువ ఇంట్రెస్ట్ చూపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. యోగా వ్యక్తులను శారీరకంగా, మానసికంగా దృఢంగా మార్చడంలో చాలా ప్రభావవంతంగా పని చేస్తుందని,శరీరానికి సమతుల్యత కల్పించడం, జీవక్రియను మెరుగుపరచడం, అలసటను తగ్గించడం వంటి సాధారణ సమస్యల నుండి హృదయ స్పందన రేటును నియంత్రించడం, అధిక రక్తపోటు, గుండెపోటు, మధుమేహం, ఒత్తిడి స్థాయిలను తగ్గించడం వంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలకు యోగా పరిష్కారం చూపుతుందని ఆయన సూచించారు.ప్రతి రోజు ఎన్ని పనులు వున్న సరే ఒక గంట సేపు యోగ చేయాలి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమములో యోగశిక్షకులు శ్రీ ఎం. మాధవరెడ్డి, ధ్యాసాని సుధాకర్ రెడ్డి, డాక్టర్ విజయ నాగేశ్వరరావు, మాధవరావు, నవాజీ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యోగా వెలకట్టలేని అమూల్యమైన మన భారతీయ సంప్రదాయం



కొండాపూర్ ,మసీద్ బండ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలలో బొటానికల్ గార్డెన్స్ యోగా గురువు బల్విందర్ సింగ్ యాదవ్,వారి టీమ్ సభ్యులు, అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్రరావు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు నాగేశ్వర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు, రాజు శెట్టి, సీనియర్ నాయకులు ఆకుల లక్ష్మణ్, జితేందర్, గోవర్ధన్ రెడ్డి, గణేష్ , శివాసింగ్, శివరాజ్ , శ్రీను.జే, రవి నాయక్ ,పద్మ, వరలక్ష్మి, మేరీ, రేణుకా, పార్వతి, భాస్కర్, వంశీ, అశోక్, భాస్కర్, నవీన్ రెడ్డి,గోపాల్, ఉమేశ్వర్, నరసింహ యాదవ్, శ్రీనివాస్ , నరేష్, స్థానిక కాలనీ వాసులతో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు.అనంతరం నూతనంగా ప్రారంభించిన వరుమ ఈ కామర్స్ (ఆన్లైన్ క్లాత్స్) సంస్థ వారి యోగా డే స్పెషల్ టీ షర్ట్స్ మరియు బ్రౌచర్ , ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు, యోగా వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలియజేయడమే అంతర్జాతీయ యోగా దినోత్సవం ఉద్దేశం అన్నారు, యోగాను ప్రపంచానికి పరిచయం చేసింది మన దేశమేనని ,2015 జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా న్యూఢిల్లీలోని రాజ్‌పథ్‌లో మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరపడం , 84 దేశాలకు చెందిన ప్రతినిధులు, దాదాపు 35,985 ప్రజలు పాల్గొనడం గిన్నీస్ బుక్ రికార్డు నమోదు కావడం జరిగిందన్నారు, యోగా అనేది వెలకట్టలేని మన అమూల్యమైన పురాతన భారతీయ సంప్రదాయమని , యోగాసనాలతో శారీరక దృఢత్వం మానసిక వికాసం పెంపొదుతాయన్నారు, ఆరోగ్యానికి, శ్రేయస్సుకు యోగా అనేది మంచి మార్గమని సూచించారు, యోగ వ్యాయామం కాదని,వ్యక్తిలోని ఐక్యతాభావాన్ని పెంచుతుందన్నారు, అందరూ రోజు తప్పనిసరిగా యోగ చేయాలని , చేయడం వల్ల అనేక ప్రయోజనాలున్నయన్నారు.

## అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలి

**- సరూర్నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతి పత్రం అందజేత.**





మహేశ్వరం, జూన్ 21 నిజం, న్యూస్ ప్రతినిధి:సరూర్ నగర్ డివిజన్ లో గతంలో మంజూరైన అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని, సరూర్ నగర్ డివిజన్ లో పారిశుధ్య పనులు పూర్తిగా లోపించాయని శానిటేషన్.. మలేరియా అధికారులు డివిజన్లో అసలు పని చేయడం లేదని... గతంలో మంజూరైన భగత్ సింగ్ నగర్ కమ్యూనిటీ హాల్, మహిళా భవన్,శంకర్ నగర్ కమ్యూనిటీ హాల్, శివాలయం వద్ద మహిళా భవన్ ఫస్ట్ ఫ్లోర్, పనులు మంజూరై రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఎందుకు పనులు జరగడం లేదని కాంగ్రెస్ నాయకుడు ప్రశ్నించారు. సరూర్ నగర్ ఓల్డ్ విలేజ్ లో సరూర్ నగర్ గాంధీ బొమ్మ నుండి వయా చౌడి నుండి, బొడ్డు రాయి వరకు శివాలయం పరిసర ప్రాంతాలు బాపూనగర్లలో,చెరుకు తోట కాలనీ రోడ్ నెంబర్ 3, పోచమ్మ బాగ్ కాలనీ, మాత్మ గాంధీ విగ్రహం నుండి పాత పోచమ్మ దేవాలయం వరకు, రోడ్లన్నీ గుంతలమయమై నడవలేని స్థితిలో ఉన్నాయని జిహెచ్ఎంసి సరూర్నగర్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ కు సరూర్ న గర్ డివిజన్ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సరూర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయిని శంకర్ యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ బోయిని మహేందర్ యాదవ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు నల్లంకి ధనరాజ్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బేర బాలన్న (బాలకిషన్ ) ల ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిహెచ్ఎంసి సరూర్ న గర్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ గారికి అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ యాదవ్ మహేందర్ యాదవ్ ధనరాజ్ గౌడ్. బేరా బాలకిషన్ లు మాట్లాడుతూ.. చాలా రోజులుగా స్థానిక శాసన సభ్యురాలు నిర్లక్ష్యం వల్ల సమీక్షలు జరపకపోవడం వల్ల సరూర్ నగర్ డివిజన్ లో సమస్యలు పేరుకుపోయినాయని వెంటనే జిహెచ్ఎంసి అధికారులు ఇంజనీరింగ్ మరియు శానిటేషన్ మలేరియా ఎంటమాలజీ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. వారం రోజుల్లో సమస్యలను ఒక కొలిక్కి తీసుకురావాలని ఏమైనా ఇబ్బందులు ఉంటే మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేఎల్ఆర్ గారి ద్వారా జిహెచ్ఎంసి కమిషనర్ దృష్టికి తీసుకుపోతామని వారు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి ఎస్ ఎన్ శ్రీనివాసరావు,గంగం కిషోర్ కుమార్, సరూర్ గర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ఇమ్రాన్ అలీ, సరూర్ న గర్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అరుణ, కందటి జంగారెడ్డి, కోహెడ జనార్ధన్ గౌడ్, కడారి యాదయ్య యాదవ్, అప్పారావు, నయీమ్,తాంద్ర భాస్కర్,సైదులు, కర్నాటి శ్రీనివాసులు నేత, బాగ్ మార్ సత్యనారాయణ గౌడ్, నాగరాజ్, ప్రమోద్, ఏకాంబరం, నరేందర్ ముదిరాజ్, జేబీ కాలనీ డాక్టర్స్ కాలనీ భగత్ సింగ్ నగర్ అంబేద్కర్ నగర్ హుడా కాలనీ హుడా కాంప్లెక్స్ కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులతోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తా

**- ఇన్చార్జ్ ఎంపీపీ సునీత అంధ్యానాయక్.**




మహేశ్వరం, జూన్ 21 నిజం, న్యూస్ ప్రతినిధి:మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఇన్చార్జ్ ఎంపీపీ సునీత అంధ్యానాయక్ అన్నారు. శుక్రవారం కేసీ తండా గ్రామ పరిధిలో అంగన్వాడి మరియు డ్వాక్రా భవనాలకు కాంపౌండ్ గోడ మరియు బాత్ రూమ్ నిర్మాణాలకు మండల నిధులు 4.5లక్షలతో పనులను గ్రామస్తులతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాలలో ఉన్న పెండింగ్ పనులను దశలవారీగా పూర్తి చేయనున్నట్లు ఆమె వెల్లడించారు అభివృద్ధి సంక్షేమంలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ షబానా హుస్సేన్, ప్రత్యేక అధికారి రోహిత్ ,మాజీ ఎంపీటీసీ భద్రునాయక్, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్, మాజీ వార్డ్ మెంబర్ స్వరూప, రవీందర్ నాయక్ ,రాము నాయక్ ,గ్రామపెద్దలు డాక్యా,రాంచందర్ గారు,రెడ్డియా , శంకర్ నాయక్ , రాము నాయక్ , రెడ్య నాయక్,రాజు ,రవి, చంద్రియ, అంగన్వాడి టీచర్ జ్యోతి సెక్రటరీ మనోజ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## దక్షిణ భారతదేశంలో అతిపెద్ద పరిశ్రామిక ఉత్పత్తులు ప్రదర్శన ప్రారంభం దేశ విదేశాల నుంచి 200 మందికి పైగా ఎగ్జిబిటర్లు రాక






శేరిలింగంపల్లి, 21 జూన్ ( నిజాం న్యూస్ ):- దక్షిణ భారతదేశంలో అతిపెద్ద పారిశ్రామిక ఉత్పత్తులు ప్రదర్శన ఇండోమ్యాక్ హైదరాబాద్ హైటెక్ ఎగ్జిబిషన్ సెంటర్లో ప్రారంభమైంది ఈనెల 23వ తేదీ వరకు జరగనుంది. బీ2బీ ఇండస్ట్రియల్ మిషనరీ, ఇంజనీరింగ్ ఎక్సిబిషన్ ఇది. ఈ ఎక్సిబిషన్ లో మెషిన్ టూల్స్, రొమాంటిక్, ఆటోమేషన్, వెల్డింగ్, ఎలక్ట్రికల్, తేలికపాటి యంత్రాలు, యంత్ర పరికరాలు, సాధనాలు, ఉపకరణాలు, గ్లోబల్ ఇన్నోవేషన్లు, ఆధునిక పరిష్కారాలతో సహా విస్తృతమైన పారిశ్రామిక అప్లికేషన్లను ఆవిష్కరించడం దీని ముఖ్య ఉద్దేశం. వీటిలో కొన్ని భారత్లో మొదటిసారిగా పరిచయం కానున్నాయి. మూడు రోజులు ఈ ఎక్స్పో హైదరాబాద్లో జరగనున్న ఎండోమ్యాక్ మూడో ఎడిషన్ అంతకముందు 2022,2023 సంవత్సరాలలో నిర్వహించిన రెండు ఎడిషన్లు అపూర్వమైన విజయాన్ని సాధించాయి , ఎగ్జిబిటర్లు, సందర్శకులు ఇద్దరికీ ఉపయోగపడింది ఇండోమాక్ హైదరాబాద్ తో పాటు జంషెడ్పూర్, నాగపూర్ తో సహా భారతదేశంలోని ప్రాముఖ పారిశ్రామిక కేంద్రాలలో ఏటా జరుగుతుంది. ఈ సంవత్సరం ఇండోమ్యాక్ ఎగ్జిబిషన్లో దేశ విదేశాల నుంచి 200 మందికిపైగా ఎగ్జిబిటార్లు విచ్చేశారు ఇండస్ట్రియల్ మిషనరీ కొనుగోలుదారులు, అమ్మ కందారులు, సమ్మేళనలో ఇది ఒకటి. 750కి పైగా లైవ్ మిషనరీలను ప్రదర్శిస్తున్నారు. 900కి పైగా ప్రసిద్ధ జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లు ప్రదర్శనలో ఉన్నాయి ఈ మూడు రోజులలో ఎగ్జిబిషన్కు పాన్ ఇండియా నుంచి ముఖ్యంగా దక్షిణ భారతదేశం , మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, చతిస్గడ్, ఒరిస్సా రాష్ట్రాల నుంచి 18000 మంది సందర్శకులు వచ్చే అవకాశం ఉంది. ఈవెంట్ కోసం 12000 మంది సందర్శకులు ముందస్తుగా నమోదు చేసుకున్నారు ఎక్స్పోకు ప్రవేశం ఉచితం. ఇండోమాక్ ఎక్స్పోలో ఇంజనీరింగ్ మిషనరీ, మెషిన్ టూల్స్, ఆటోమేషన్, రోబోటిక్స్, హ్యాండటూల్స్, పవర్ టూల్స్, సిఎన్సి మెషిన్లు, మెటీరియల్ హ్యాండలింగ్ ఎక్విప్మెంట్, హైడ్రాలిక్స్, న్యూమాటిక్స్, వెల్డింగ్ ఎక్విప్మెంట్స్, సేఫడక్ట్స్, సేఫడక్ట్స్ క్యిప్మెంట్, లేజర్ టెక్నాలజీ,ఎన్ -ఇండస్ట్రియల్, ఇంజినీరింగ్ సెక్టార్ నుంచి ఇతర కేటగిరీలు కలవు.

## రేషన్ షాపుల్లో త్వరలోనే సన్నబియ్యం పంపిణీ చేస్తాం

**- పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**






శేరిలింగంపల్లి, జూన్ 21 (నిజాం న్యూస్ ):- హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో తెలంగాణ స్టేట్ రైస్ మిల్లర్లు అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 16వ మూకాంబిక రైస్, గ్రెయిన్స్ టెక్ ఎక్స్ పో 2024 ను మంత్రి ప్రారంభించారు... రెండు రోజుల పాటు జరగనున్న ఈ కార్యక్రమాన్ని మంత్రి ఉత్తమ్ ప్రారంభించారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైస్ మిల్లర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. రేషన్ షాపుల్లో త్వరలోనే సన్న బియ్యం ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మిల్లర్లు ఎవరూ దళారుల నుండి రేషన్ బియ్యం కొనుగోలు చేయవద్దని, అలా చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తామని అన్నారు. రైసింగ్ మిల్లింగ్ ఇండస్ట్రీకి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, బ్యాంకింగ్, విద్యుత్, ఇతర సదుపాయాలు కల్పించేందుకు ఎప్పుడూ ముందుంటామన్నారు. ప్రభుత్వ పరంగా రాయితీలు అందిస్తామని, ధాన్యం కొనుగోలులో అన్నదాతలకు ఇబ్బందులు లేకుండా చూడాలని రైస్ మిల్లర్లను మంత్రి కోరారు..

## ప్రభుత్వం ఆస్తిని దోచుకుంటు భూమి మాకే సొంతం అంటున్న ప్రజలు





శేరిలింగంపల్లి, 21 జూన్ ( నిజాం న్యూస్ ):- మియాపూర్ లోని 100,101 ప్రభుత్వ స్థలంలో ఆక్రమించెందుకు పలు ప్రాంతాల నుండి జనం తరలివచ్చారు పెద్ద ఎత్తున జనం స్థలాలు ఆక్రమించుకొని అక్కడే బైఠాయించారు గత రెండు రోజులుగా తరలి వస్తున్న జనం విషయం తెలుసుకున్న %ఎవీణూూ% అధికారులు పోలీసు బందో బస్తుతో సంఘటన స్థలానికి చేరుకున్నారు అక్కడ ప్రజలకు అధికారులు, పోలీసులు నచ్చ చెప్పిన అక్కడి నుండి వెళ్ళడం లేదు తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి సుమారు వేయి మందికి పైగా ఇక్కడికి వచ్చి స్థలాన్ని ఆక్రమించుకొని రాత్రి పగలు ఇక్కడే ఉంటున్నారు వీళ్లను ఇక్కడ నుంచి పంపించడం కోసం ఇటు పోలీసులు అటు %ఎవీణూూ% సిబ్బంది నాన కష్టాలు పడుతున్నారు. 100,101 సర్వే నంబర్ లో సుమారు 500 ఎకరాల భూమి ఉంది ఈ భూమి గత కొన్ని సంవత్సరాలుగా కోర్టులో కేసు విచారణ లో ఉంది అక్రమ మించేందుకు వచ్చిన కొంత మంది వ్యక్తులపై మియాపూర్ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేశారు అయినా కూడా జనం పట్టించుకోకుండా అక్కడే బైఠాయించారు అంతేకాకుండా రోజురోజుకు జనాలు పెరుగుతుండడంతో ఇక్కడ హై టెన్షన్ వాతావరణ నెలకొంది. దీనిపై ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలి అని ప్రజలు చెప్పుకొచ్చారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజీ, స్కూలును సందర్శించిన మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం, జూన్ 21 నిజం, న్యూస్ ప్రతినిధి: మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కాలేజ్ పెండింగ్ పనులను త్వరితగతిగా పనులను పూర్తిచేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సిర్ల హిల్స్ కాలనీలో నూతనముగా నిర్మించబడి ప్రారంభం నకు సిద్ధంగా ఉన్న జూనియర్ కళాశాలను, స్కూలును ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ వలన కాలేజీ ప్రారంభం కొంచెం జాప్యం జరిగినందు వలన ప్రభుత్వ పాఠశాలలో ఒక పూట ఏడో తరగతి వరకు స్కూలు, మధ్యాహ్నం ఒక పూట కాలేజీ నిర్వహించాలని ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు. జూనియర్ కళాశాల ప్రారంభోత్సవం కొరకు మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారితో మాట్లాడటం జరిగినదని ఆమె తెలిపారు. రెండు రోజుల్లో అధికారికంగా ప్రారంభం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్లాల్ చౌహాన్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ ఆర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాణీనికేతన్ హైస్కూల్ లో ప్రపంచ యోగదినోత్సవం



ఇల్లంతకుంట జూన్ 21(నిజం చేపుతాం) ఇల్లంతకుంట మండలకేంద్రంలోని వాణీనికేతన్ హైస్కూల్ లో ప్రపంచ యోగదినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రతిరోజు యోగ చేయడం ద్వారా మానసిక ఆందోళనలు దూరం అవుతాయని ఉపాద్యాయులు సూచించారు. యోగాకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి. ప్రిన్సిపాల్ శ్రీనిధితో పాటు ఉపాద్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు

## సాయి శ్రీ జూనియర్ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్ 21, (నిజం చెపుతాం) నెహ్రూ యువ కేంద్ర సంఘటన్, యువజన సర్వీసులు క్రీడా మంతిత్వ శాఖ, భారత ప్రభుత్వము ఆదేశాల మేరకు నెహ్రూ యువ కేంద్ర, కరీంనగర్ సమితి, జిల్లా యువజన క్రీడా శాఖ, పతంజలి సమితి ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రములో సాయి శ్రీ జూనియర్ కళాశాల యందు అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్ర న్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యోగ గురువు ఎల్లిగెటి కృష్ణ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపు కుంటున్నామని, మనమందరం ఆరోగ్యంగా ఉండాలంటే శారీరకమైన శ్రమ ఒక్కటే సరిపోదని, మనము మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే, ఆందోళనలు, మానసిక ఒత్తిడి తగ్గించు కోవడానికి యోగా ఆసనములు ఎంతో ఉపయోగ పడతాయని అన్నారు. అలాగే మనమందరము ఆరోగ్యంగా ఉండాలంటే వివిధ రకాల వ్యాయామాలతో పాటు యోగా చేయడము, ప్రాణయామం చేయడం ద్వారా మానసిక దృఢత్వాన్ని పొందుతామని, తద్వారా పూర్తి ఆరోగ్యంగా జీవిస్తామని అన్నారు. 2024 సంవత్సరానికి అంతర్జాతీయ యోగా దినోత్సవ తీమును “యోగ ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ” గా చెప్పడం జరిగిందని కాబట్టి ప్రతి ఒక్కరు ఇప్పటి నుండి తప్పకుండా యోగా కొరకు కేటాయించి యోగా చేయాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా యోగ గురువు ఎల్లిగెటి కృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ లోకుర్తి తిరుపతి, చౌటుపెల్లి శ్రీనివాస్, మెడిచ్చెర్ల మాల తిరుపతి, మారవేణి రంజిత్ కుమార్, లోపెల్లి రాజు, ఏళ్లగాందుల శ్రీనివాస్, లెక్చరర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి అకాల మరణం తీవ్ర బాధాకరం

**- ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్**



వేములవాడ, జూన్ 21,(నిజం చెపుతాం)చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి అకాల మరణం తీవ్ర బాధాకరం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈ సమయంలో ఆ దేవుడు ధైర్యం కల్పించాలని, రూపాదేవి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్

## సిరిసిల్ల అర్బన్ బ్యాంకును మొదటి స్థానంలో ఉంచాలి

**- ఎమ్మెల్యే కెటిఆర్:**



రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్21, (నిజం చెపుతాం)రాష్ట్రంలో ఉన్న 47 సహకార బ్యాంకుల్లో సిరిసిల్ల కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ కు ప్రత్యేకత ఉందని, రాష్ట్రంలోని అన్ని బ్యాంకుల కన్న సిరిసిల్ల అర్బన్ బ్యాంకును మొదటి స్థానంలో ఉంచాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ సూచించారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన అర్బన్ బ్యాంక్ పాలకవర్గ అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై, నూతన పాలకవర్గాన్ని సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో లేకున్నా అర్బన్ బ్యాంక్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# జూలై 7న సిరిసిల్ల నుండి నేతన్నల పోరు యాత్ర

**- జులై15న వేల మందితో హైదరాబాద్ సచివాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా:**

**- తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్:**



రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్21, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో నెలకొన్న విద్యుత్ సమస్యను పరిష్కరించి వస్త్ర పరిశ్రమ సంక్షోభాన్ని నివారించి నేతన్నలందరికీ ఉపాధి కల్పించాలని సిఐటియు పవర్లుమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూ నగర్ భవాని ఫంక్షన్ హాల్లో నేతన్నల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ పావర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్ హాజరై మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత గత ప్రభుత్వంలో కొనసాగిన పథకాలను రద్దు చేయడం జరిగిందని, ముఖ్యంగా బతుకమ్మ చీరలు, క్రిస్మస్, రంజాన్ ప్రభుత్వానికి అవసరమైన ఇతర వస్త్రాలను ఉత్పత్తి నిలిపి వేయడం వలన కార్మికులకు మొత్తానికే ఉపాధి లేకుండా పోయిందని, దానికి తోడు ప్రైవేట్ వస్త్రానికి మార్కెట్ లేకపోవడం పవర్లూమ్ పరిశ్రమకు గుండెకాయ లాంటి కరెంటు సబ్సిడీ తొలగించడం వలన మరమగ్గాలని తుక్కు కింద అమ్మకానికి పెడుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమంలో ఎన్నడు రాలేదు వస్త్ర పరిశ్రమ మీద ఆధార పడినటువంటి కార్మికులకు ఆసాములకు వార్పింగ్ వైపని జాఫర్ అనుబంధ రంగాల కార్మికులందరూ ఉపాధి కోల్పోవడం జరిగిందని, ఇప్పటికే అనేక దఫాలుగా ఈ విషయంపై అధికారులకు మంత్రులకు అందరికీ ఎన్ని సార్లు విన్నవించిన కూడా నిర్లక్ష్య ధోరణి కొన సాగిస్తున్నారని నేతల గోస ప్రభుత్వానికి కనబడత లేదు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వలన మొత్తం రాష్ట్రంలోని పవర్లూమ్ చేనేత పరిశ్రమ కనుమరుగయ్యే దిశగా కనబడుతుందని, అందుకే ప్రభుత్వం వస్త్ర పరిశ్రమల్లో నెలకొన్న ప్రధాన సమస్యలు విద్యుత్ సబ్సిడీ ప్రభుత్వానికి అవసరమైన వస్త్రాలన్నీ సిరిసిల్లలోని ఉత్పత్తి చేయాలని, యారన్ సబ్సిడీ నేతన్న భీమా, త్రిఫ్ట్ పథకాలు పాత బకాయిలు అన్ని విడుదల చేయాలని జులై7 నుండి రాష్ట్ర వ్యాప్తంగా నూతన పోరు యాత్ర నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. జులై 15న వేలాది మందితో హైదరాబాద్ సచివాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వస్త్ర పరిశ్రమ సమస్యలు పరిష్కరించి కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ముశం రమేష్, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి, కార్యదర్శి కోడం రమణ, ఎలిగేటి రాజశేఖర్, ఆసాముల సంఘం అధ్యక్షులు గోనె పరశురాములు, నక్క దేవదాస్, సిరిమల్లె సత్యం, కంది మల్లేశం, బూర శ్రీనివాస్, ఆడేపు కనకరాజు, బెజిగం సురేష్, కోడం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## లింగాల కాలనీ ప్రజలకు.. ఫారెస్ట్ భూమిని పంచాలి

**- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ దుమ్ముగూడెం కార్యదర్శి.. ముసలి సతీష్**



చర్ల జూన్ 21 (నిజం న్యూస్) బట్టి గూడెం లోని ఫారెస్ట్ భూమిని తక్షణమే లింగాల కాలనీ ప్రజలకు పంచాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ దుమ్ముగూడెం డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ డిమాండ్ చేశారు శుక్రవారం గ్రామస్తులతో భట్టి గూడెంలోని ఫారెస్ట్ భూమిని సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1980లో కలివేరు గ్రామ ప్రజలు పోడుకొట్టుకొని సాగు చేశారని దానిని ఫారెస్ట్ అధికారులు కొందరు ప్రజా ప్రతినిధుల ఆక్రమణలో ఉందని అన్నారు ఈ విషయమై వారిపై కేసులు కూడా నమోదయ్యాయని తెలిపారు పిఓకు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆరోపించారు. ఈ క్రమంలో ఫారెస్ట్ అధికారులు అక్కడికి చేరుకొని వారిని అడ్డుకున్నారని తెలిపారు పీసా యాక్ట్ ప్రకారం ఈ భూమి కలివేరు గ్రామ గిరిజనులకి పెంచాలని డిమాండ్ చేశారు అనంతరం తాహసిల్దార్ ఎం శ్రీనివాస్ ఎస్సై నర్సిరెడ్డి అధికారికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు వారం రోజులాగా భూమిని లింగాల కాలనీ ప్రజలకు పంచకపోతే దసలివారీగా ఉద్యమాలు చేస్తామని అన్నాడు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఏర్పాటు సమ్మక్క బుర్ర సీతమ్మ వీరప్ప మొత్తమ్మ కల్లూరి ఆదిలక్ష్మి. బుర్ర విజయ నారాయణ ఒడియా మహేష్ సబ్కా నాగలక్ష్మి బుర్ర దుర్గ అలవాల విజయలక్ష్మి కారం భద్రమ్మ పావని అలవాల సత్తెమ్మ కల్లూరి జయ అలవాల సాంబయ్య ఇర్పా రమణ మడకం కనక ఇర్పా బాలయ్య శ్రీదేవి కమల పాల్గొన్నారు

## శ్రీ గ్లోబల్ హై స్కూల్లో ఘనంగా యోగా దినోత్సవం



ఖమ్మం బ్యూరో జూన్ 21 (నిజం చెపుతాం ) చింతకానీ మండలం నాగులవంచ గ్రామంలో శ్రీ గ్లోబల్ హైస్కూల్లో శుక్రవారం అంతర్జాతీయ యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల చిన్నారులు యోగాసనాలు,సూర్య నమస్కారాలు అందరినీ ఆకట్టుకున్నాయి .ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఈ. దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచానికి మన భారత దేశం యోగాను వర ప్రసాదంగా అందించింది అన్నారు. శారీరకంగా, మానసికంగా ఒత్తిడి తగ్గించడానికి యోగ ఉపయోగపడుతుందని తెలియచేసారు. పతంజలి మహర్షి ద్వారా వేల సమత్సరాలుగా మన దేశంలో యోగా ఆసనాలు, ధ్యానం ప్రాణాయామం వీటిద్వారా మనకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతున్నదని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాల్గొన్నారు..

## బిజెపి సరళీకరణ విధానాలను వ్యతిరేకించండి

**- సిపిఎం సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి**

**- మండల సిపిఎం కార్యదర్శి కొమ్ము శ్రీను**





( నిజం చెపుతాం ) జూన్ 21 తిరుమలాయపాలెం ,, తిరుమలయపాలెం మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రాజకీయ సైద్ధాంతిక శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి యొక్క శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్ గా సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను వ్యవహరించారు వారు మాట్లాడుతూ ఈ దేశంలో గుప్త పెట్టుబడిదారులకు ప్రజల సొమ్మును దోచిపెడుతూ కార్పొరేట్లకు కొమ్ముగాస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని ప్రజల ముందు ఎండగట్టాలని 400 ఎంపీలు గెలుస్తామన్న బిజెపి సొంతంగా మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేక పోయిందని ప్రజల మద్దతును పొందడంలో బిజెపి విఫలం చెందిందని విద్యార్థులు ఎంతో కష్టపడి చదువుకున్న నీటి పరీక్ష వివిధ రకాల పరీక్షల్లో పరీక్షలు లీకులు చేస్తూ విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతుందని ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని వారన్నారు ఎంతోమంది ప్రజలు కష్టపడితే తన ఆస్తులను పెంచుకున్నటువంటి ఆదాని అంబానీలు ప్రజల ఆస్తులను దోస్తునారని పేదవాడు ఇంకో పేదవాడిని మిగులుతున్నాడని ఉన్నవాడు ఇంకా ధనవంతుడిగా మారుతున్నాడని కారణం ఈ సరళీకరణ విధానాలను అమలు చేసే ఫలితంగానే జరుగుతుందని అందుకోసం ఏ కార్మికుడైతే కష్టపడి ఒక వస్తువులు తయారు చేస్తాడు ఆ యొక్క శ్రమను కమ్యూనిస్టులు గుర్తిస్తాయని గౌరవిస్తాయని కార్మికుల శ్రమ లేనిది ఈ దేశంలో ఏ వస్తువు తయారు కావడం లేదని కానీ కనీస వేతన చట్టం అమలు చేయడం ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని వారన్నారు రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభ సందర్భంగా సీనియర్ నాయకురాలు దొండేటి సుగుణమ్మ

## సియా ఫౌండేషన్ ఆర్థిక సాయం



మాడ్గుల జూన్ 21 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రానికి చెందిన సయ్యద్ సమీరా పదవ తరగతిలో 9.7 గ్రేడు సాధించి పైచదువులకై ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న విషయం కల్వకుర్తి సియా ఫౌండేషన్ చైర్మన్ సయ్యద్ ఆంజాద్ తెలుసుకొని నిరుపేద కుటుంబానికి చెందిన సమిరాకు అండగా సియా ఫౌండేషన్ తరపున 30000/ రూపాయల ఆర్థిక సహాయం శుక్రవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్,కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ మక్బూల్, సియా ఫౌండేషన్ కమిటీ సభ్యులు జిలాని, శ్రీనివాస్ రెడ్డి, శనేవజ్ ఖాన్, ఇంత్యాజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## దహన సంస్కారాలకు 10వేల ఆర్థిక సాయం అందజేత

**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**



వేములవాడ, జూన్ 21,(నిజం చెపుతాం)రుద్రంగి మండల కేంద్రం, నిరుపేదకుటుంబానికి చెందిన సుకినికంఠ చంద్రమోహన్ ముంబాయిలో కూలీపని చేసుకుంటు జీవనం సాగిస్తున్న క్రమంలో కడుపులో నొప్పి రావడంతో హాస్పిటల్ వెళ్లి చికిత్స జరుగుతుండగానే హఠాత్తుగా నిన్నరాత్రి మరణించడంతో అక్కడివారు తలాకొన్ని డబ్బులు పొగుచేసి 30వేల రూపాయలు జమచేసి అంబులెన్సులో స్వగ్రామమైన రుద్రంగికి పంపించారని, ఈరోజు అంత్యక్రియలు జరుగను న్నాయని, అంత్యక్రియలకు కూడా డబ్బులులేని నిరుపేద కుటుంబం అని ట్రస్టు ద్వారా మీకు తోచిన ఆర్థికసాయం అందించండి అని కోరడంతో ట్రస్టు మరియూ ఇతరగ్రూపులలో పోస్టు చేయగా దాతలు స్పందించి 8289/- రూపాయలు అందించడంతో ట్రస్టు ద్వారా మరికొంత కలిపి మృతుని భార్య లతకు 10వేల రూపాయల నగదు అందజేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పొలాస రాజేందర్, నంది సాయికుమార్ మరియూ రుద్రంగి పట్టణానికి చెందిన పుట్టపాక జనార్ధన్, దాసు, నాగి ప్రవీణ్, కావ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**- గౌతమ్ మోడల్ స్కూల్, వేములవాడ**



వేములవాడ, జూన్ 21,(నిజం చెపుతాం) వేములవాడ పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్ లో అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు వివిధ రకాల యోగాసనాలతో యోగా డేను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ హరికిషన్ మాట్లాడుతూ యోగా డే ప్రత్యేకతను తెలపడంతో పాటు యోగ పై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి యోగా అనునిత్యం మన ఆరోగ్యాన్ని కాపాడుతుందని తెలియజేయడానికి నిర్వహించినట్లు ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బూర ఉమా రమేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో లేగ దూడ మృతి



మాడ్గుల జూన్ 21(నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రానికి చెందిన జింకల లింగం వ్యవసాయ పొలంలోని మాలగుట్ట సమీపంలో పశువుల పాకలో కట్టివేసిన లేగ దూడను శుక్రవారం కుక్కలు దాడి చేసి గాయపరిచి చంపినట్టు రైతు జింకల లింగం తెలిపారు.గతంలో ఈ ప్రాంతంలో చాలాసార్లు ఈ విధంగా జరిగిందని ఆయన అన్నారు. పశువులపాక సమీపంలోనే పౌల్ట్రీ ఫామ్ ఉండడం వల్ల అందులో చనిపోయిన కోళ్లను పౌల్ట్రీ ఫామ్ యజమానులు బహిరంగ ప్రదేశంలో తన ఇష్టానుసారంగా పారవేయడం వలనే కుక్కలు మాంసానికి రుచిమరిగి సమీప రైతుల పొలాలలోని పశువుల పాకలో కట్టివేసిన చిన్న లేగ దూడలను హతమార్చుతున్నట్టు ఆయన ఆరోపించారు.ఈ విషయంపై గ్రామ కార్యదర్శి తక్షణమే స్పందించి పౌల్ట్రీ ఫామ్ యజమానికి నోటీసులు జారీ చేసి సంబంధిత రైతుకు తగు న్యాయం చేయాలని ఆయన అధికారులను వేడుకున్నాడు.

## అమ్మవార్ల వార్షికోత్సవ ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 21 ( నిజం న్యూస్ ) రామంతపూర్ డివిజన్, ఆర్టీసీ కాలనీ లో శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి గుడి ప్రతిష్టాపన 17వ వార్షికోత్సవం మరియు శ్రీరామ కాలనీ లో శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవ ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పాల్గోన్నారు .ఈ కార్యాక్రమం లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రనాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి ,గంధం నాగేశ్వరావు, మేరు సతీష్ , పాలకూరి శ్రీకాంత్ గౌడ్, మోహన్ బాబు , మల్లికార్జున్ , వెంకట రమణ , సురం శంకర్ , చాంద్ పాషా ,బోసాని పవన్,ఆలే రమేష్ , మనీష్ ,రవి ,మంజుల , అనంద్,చేగురి శ్రీను,టోనీ... శ్రీరామ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు – కేశవ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి –ఇటికల విష్ణు మూర్తి ,కోశాధికారి –చంద్రాయ యాదవ్ , మందపాటి శ్రీనివాస్ రెడ్డి , రాంచంద్ర చారి , విజయలక్ష్మి ,ప్రశాంత్ ,అంజనేయులు ,సందీప్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గోన్నారు .

## అంతర్జాతీయ యోగా డే దినోత్సవం లో పాల్గొన్న కార్పొరేటర్ బండారు శ్రీవారి వెంకట్రావు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 21,( నిజం న్యూస్) అంతర్జాతీయ యోగా డే సందర్భంగా నెహ్రూ నగర్ కమిటీ హాల్ రామ్ శంకర్ నగర్ లో రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు పాల్గొని యోగాసనాలు చేయడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. యోగా దిన యోగా, పరివర్తన సాధన, మనస్సు మరియు శరీరం యొక్క చర్య మరియు నిగ్రహం యొక్క ఐక్యతను సూచిస్తుంది. ఇది శరీరం, మనస్సు, ఆత్మ మరియు ఆత్మను ఏకీకృతం చేస్తుంది, ఆరోగ్యం శ్రేయస్సు కోసం సంపూర్ణ విధానాన్ని అందజేస్తుంది, ఇది మన తీవ్రమైన జీవితాలకు శాంతిని అందిస్తుంది. అందుకని ఈ ప్రత్యేక రోజును మనమందరం జరుపుకుంటాం, అని తెలిపారు, ఈ కార్యక్రమంలో. నెహ్రు నగర్ కమిటీ హాల్లో బొడ్డు రవీందర్, ముత్తినేని జగదీష్, తూటు నరసింహ, రామ్ శంకర్ నగర్ లో వేదాంతం రామయ్య, అనిల్, ధర్మారెడ్డి, తదితరులు పాల్గొనడం జరిగింది,

## ప్రతి పిర్యాదు పట్ల స్పందిస్తాం

**- జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్.**

**- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు.**

**- గంజాయి రవాణా, విక్రయాలపై పూర్తిస్థాయిలో నిఘా.**





జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 21(నిజం చెపుతాం):జగిత్యాల జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత ప్రధాన లక్ష్య%శీ% అని జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు అన్నారు జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఎస్పి గారు మాట్లాడుతూ... జిల్లా పరిధిలోని సామ్యాసుడిని దృష్టిలో పెట్టికోని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందని, శాంతి భద్రతల విషయంలోను కఠినంగా వుంటామని, ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తప్పావు , విద్వేషాలను రెచ్చగోట్టేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాము అన్నారు. మహిళలు రక్షణ కోసం పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ముఖ్యంగా పోకరిలా ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు షీ టీమ్ పనిచేస్తుంది. మహిళల రక్షణకై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. షీ టీం ఫోన్ నెంబర్( 8712670783) తెలిసేలా ఏర్పాటు చేశాం. ఆకతాయిలా వేధింపులపై ఫిర్యాదు చేసేందుకు మహిళలు విద్యార్థినిలు నిర్భయంగా ముందుకు రావాలని సూచించారు. రౌడీ షీటర్లు, పాత నేరస్తుల కదలికపై పోలీస్ స్టేషన్ల వారీగా నిరంతరగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా ఒకటి కంటే ఎక్కువ నేరాలకు పాల్పడితే రౌడీషీట్ ఓపెన్ చేస్తాం అన్నారు. జిల్లా వ్యాప్తంగా గంజాయి రవాణాపై పటిష్ట నిఘ ఏర్పాటు చేయడం జరిగిందని, గంజాయి బారిన పడిన యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన పై దృష్టి సారించాలి అన్నారు. సైబర్ నేరస్తులు కొత్త విధానాలు కొత్త మార్గాలను అనుసరిస్తూ ప్రజలను ఆర్థికంగా మోసం చేస్తున్నారు వాటినీ అరికట్టేందుకు ప్రజలకు సైబర్ నేరాల నియంత్రణకు ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా అన్నారు. జిల్లాలో అనుమతి లేకుండా ఫైనాన్స్ లు నిర్వహించిన ,సామాన్యుల నుంచి అధిక వడ్డీ వసూలు చేసిన చట్టపరమైన చర్యలకు వెళ్తాం. వడ్డీ వ్యాపారులు వేధిస్తే బాధితులు నేరుగా సమీప పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం.జిల్లా నుంచి గల్ఫ్ వెళ్ళేవారు నకిలీ ఏజెంట్లకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దు. ఇమ్మిగ్రేషన్, చట్టబద్ధత ఉన్నవారు నుంచి వీసాలు పొందాలి ప్రభుత్వం నిబంధనలు ఉల్లంఘించి గల్ఫ్ మోసాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు చేపడతాం. బాధితుల ఫిర్యాదు చేస్తే తక్షణమే కేసులు నమోదు చేస్తాం.

## బోడుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో రాఘవేంద్ర కాలనీవాసుల ధర్నా

**- మారుతి అపార్ట్మెంట్ వాసుల రోడ్డు ఆక్రమణ**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 20,( నిజం న్యూస్)బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రాఘవేంద్ర నగర్ కాలనీ వాసులు మారుతి అపార్ట్మెంట్ సభ్యులు ప్రభుత్వం రోడ్డును దుర్వినియోగ పరుస్తున్నారు అని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు గత కొన్ని సంవత్సరాలుగా కమిషనర్ కి ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోకుండా కాలనీ వాసన ఇబ్బంది పెడుతున్నారని ఆరోపిస్తున్నారు, బుధవారం రోజున కమిషనర్ ఎటువంటి ఆదేశాలు ఇవ్వకుండానే మారుతి అపార్ట్మెంట్ వాసులు నెంబర్ లేని జెసిబి ట్రాక్టర్లతో రోడ్డును సుమారుగా రెండు ఫీట్ల లోతు నుంచి అడ్డంగా 150 నుంచి 200 ఫీట్ల వరకు మట్టిని తోడి రోడ్డును అస్తవ్యస్తం చేసినారు కాలనీవాసులు ఎంత నచ్చ చెప్పిన వారు వినిపించుకోకుండా దురుసుగా ప్రవర్తించడం జరిగింది దౌర్జన్యానికి దిగబడ్డారు, మాకు కమిషనర్ ఆదేశాలు ఉన్నాయని తెలిపారు, ఈ విషయంపై కాలనీవాసులు కమిషనర్ కి ఫోన్ చేయడం జరిగింది అప్పుడు కమిషనర్ నేను ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని సమాచారం ఇచ్చారు కానీ అపార్ట్మెంట్ వాసులు వారి పని వారు చేయడం జరిగింది దీని ద్వారా కాలనీ వాసులకు వర్షాకాలంలో ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని రోడ్డుపైన సెల్లార్ రావడం ద్వారా కాలనీవాసులకు ఇబ్బందిగా ఏర్పడిందని ఇప్పటికి ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకునే నాధుడే లేదని ఇలాంటివి అధికారులు పట్టించుకోకపోతే మేమెక్కడికి వెళ్లాలని ఇలాంటి వాటిపైన తక్షణమే అధికారులు వారి పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని స్కూల్ కి వెళ్లే పిల్లలు మరియు మహిళలకు ఈ రహదారి ద్వారా ఏదైనా ప్రమాదము జరిగితే అధికారులదే మారుతి అపార్ట్మెంట్ వాసులు దే బాధ్యతని కాలనీవాసులు పేర్కొన్నారు, దీనిపైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు, గతంలో ఇలాంటి చర్యలు చాలాసార్లు చేశారని గత కమిషనర్లు పరిష్కరించారని కానీ ఈ కమిషనర్ మాకు ఎలాంటి సహాయ సహకారాలు లేదు మీరే మీ సమస్యను పరిష్కరించుకోవాలని ఉచిత సలహా ఇస్తున్నారు, ఒక బాధ్యతగల అధికారి దగ్గరికి వెళ్తే ఇలా సలహాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని కాలనీ వాసులు వాపోయారు దీనిపైన చర్యలు తీసుకోకుంటే మేము కలెక్టర్ దగ్గరికి వెళ్ళి ఫిర్యాదు చేస్తామని చెప్పారు. ఈ రోడ్డుని తక్షణమే మరమ్మత్తులు చేసి సిసి రోడ్డు వేయగలరని శాశ్వత పరిష్కారము వేసి కాలనీవాసులకు రోడ్డు ఉపయోగపడాలా చేయాలని కోరుకుంటున్నారు.

## ప్రతి బస్తి కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తునం

**- ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు కృషి నానక్ రామ్ గూడా లో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి బస్తీబాట**



శేరిలింగంపల్లి, 21 జూన్ ( నిజాం న్యూస్ ):- శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నానక్ రామ్ గూడా లో ప్రజా సమస్యలపై నిర్వహించిన బస్తీ బాట లో ఈరోజు గచ్చిబౌలి కార్పొరోటర్ గంగాధర్ రెడ్డి పాల్గొని స్థానిక సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తమ కాలనీలో భూగర్భడ్రైనేజీ, మంచినీటి సరఫరా పూర్తయిన ప్రాంతాల్లో సీసీ రోడ్డులు రోడ్లు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి నీ కోరారు. దీంతో అక్కడే ఉన్న అధికారులకు ఆయా సమస్యల పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆదేశించారు.అనంతరం బస్తీలో చెత్తాచెదారం లేకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలి అని శానిటేషన్ అధికారులకు ఆదేశించారు. బస్తీ బాట లో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి. బస్తీ బాట తో చాలా వరకు సమస్యలు పరిష్కారం అవుతున్నాయి పేర్కొన్నారు. మూడున్నర సంవత్సరాలు వ్యవధిలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యాకమాలు చేయడమే లక్ష్యంగా ముందుకు పోతూ పని చేస్తానని వారు అన్నారు.నిరంతరం ప్రజాసేవలో ఉంటూ ఎక్కడ కూడా సమయాన్ని వృధా చేయకుండా గచ్చిబౌలి డివిజన్ అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడం కోసం శ్రమిస్తూ ఉంటానని వారు తెలిపారు.ఎలాంటి సమస్య ఉన్న ఇబ్బంది పడకుండా తనని సంప్రదించాలని స్థానికులకు హామీ ఇచ్చారు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి .ఈ కార్యక్రమంలో జి.హెచ్.ఎం.సి డీఈ విశాలాక్షి, ఏఈ జగదీష్, సీనియర్ నాయకులు శివ సింగ్ ,మీన్ లాల్ సింగ్,కైలాష్ సింగ్,సంతోష్ సింగ్,మల్లేష్, జితేందర్, ప్రకాష్ సింగ్, అనంత్ రెడ్డి లల్లూ సింగ్ రమేష్ మాధవ రెడ్డి,జితేందర్ సింగ్, కవిత భాయి, బాబులు సింగ్, దేవరకొండ గోపాల్, శ్రీకాంత్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,ఉమేశ్వర్ గౌడ్, జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ బిక్షపతి, నానక్ రామ్ గూడా కాలనీ వాసులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బావిలో దూకి మహిళ ఆత్మహత్య

చేవెళ్ల, జూన్21 (నిజం న్యూస్) : కూతురు చనిపోయిందనే కారణంతో మనస్తాపానికి గురై ఓ మహిళ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. చేవెళ్ల ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల మండలం చన్వెల్లి గ్రామానికి చెందిన ఉషాగారి జంగమ్మ(78) భర్త వెంకటయ్య కూతురు గత కొంత కాలం క్రితం చనిపోయింది. దీంతో జంగమ్మ తీవ్ర మనస్తాపానికి గురైంది. అదే విషయమై కొన్ని రోజుల నుంచి ఆమె మానసికంగా బాధపడుతూ ఉంది. ఈ క్రమంలో జంగమ్మ గురువారం మధ్యాహ్నం సమయంలో గ్రామానికి సమీపంలో ఉన్న బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఆమె మృతదేహాన్ని బావిలో నుంచి బయటకు తీయించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చు

**- మంజీరా పాఠశాలల డైరెక్టర్ జగన్ మోహన్.**






పటాన్ చెరు జూన్ 21( నిజం చెపుతాం)యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధించడంతోపాటు మానసిక ఉల్లాసం, ప్రశాంతత సాధ్యమవుతుందనీ మంజీరా పాఠశాలల డైరెక్టర్ జగన్ మోహన్ అన్నారు.శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఇస్నాపూర్ పరిధి ముత్తంగి గ్రామం లోని మంజీరా పాఠశాలలో విద్యార్థులతో యోగా నిర్వహింపజేసి యోగా చేయడం ద్వారా కలిగే ఉపయోగాలను ఆయన విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో కాలుష్యరీత్యా ప్రజలు పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.యువత చెడు అలవాట్లకు ఆకర్షితులై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కొందరు యువత జిమ్ములు అంటూ అధిక ఫీజులు చెల్లిస్తూ జిమ్ములకు వెళితే అక్కడ కృత్రిమ ఔషధాలు తీసుకొని దేహదారుణ్యం సాధించి ఉప్పొంగిపోతున్నారని ఆయన అన్నారు.అయితే ఈ కండల పెంపుదల కొన్ని రోజులే ఉంటుందని,అదే యోగ చేస్తే మనిషి అంతర్గతంగా కండరాలు బలపడి ఆయుష్షు పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన అన్నారు.ప్రస్తుతం రసాయన ఎరువుల ద్వారా పండిస్తున్న పంటలు ద్వారా వచ్చే పప్పు దినుసులు గాని, బియ్యం గాని తిన్న ప్రజలు అకాల మరణం చెందుతున్నారని ఆయన దిగ్భ్రాంతి చెందారు.అదే యోగ నిరంతరాయంగా,క్రమం తప్పకుండా చేస్తే ఎన్నో ఉపయోగాలు సాధించవచ్చు అని అన్నారు.ఆరోగ్య పరిరక్షణకు మూల సూత్రం యోగ మాత్రమేనని ఆయన ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపదేశించారు.తమ పాఠశాలలో గతంలోనే శ్వాసపై ధ్యాస అన్న నినాదంతో పిరామిడ్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఏకసంతా గ్రహీత పై అవగాహన కల్పించామని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు యోగాను తమ జీవితంలో నిత్య కృత్యం చేసుకుంటే అకాల మరణాలు అనేటివే ఉండవనీ ఆయన ఈ సందర్భంగా తెలిపారు.తాము తమ పాఠశాలలో క్రమం తప్పకుండా విద్యార్థిని,విద్యార్థులకు యోగ పై అవగాహన కల్పిస్తూ రోజు కచ్చితంగా యోగా చేయిస్తూ విద్యార్థుల్లో చైతన్యం తెప్పిస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా జరిగిన అంతర్జాతీయ యోగా కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి

పటాన్ చెరు జూన్ 21(నిజం చెపుతాం) సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో గల ప్రొఫెసర్ జయశంకర్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు, పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి.ఈ కార్యక్రమానికి శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు జిల్లా పరిషత్ చైర్పర్సన్ మంజు శ్రీ జయపాల్ రెడ్డి, చింత ప్రభాకర్, కొత్త ప్రభాకర్ రెడ్డి, మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు.



## ధర్మపురి అరవింద్‌ను సన్మానించిన కోరుట్ల బిజెపి నాయకులు



జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 21(నిజం చెపుతాం):నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా రెండవసారి ఘన విజయం సాధించి మొట్టమొదటిసారిగా ఇందూరు పార్లమెంటులో అడుగుపెట్టిన సందర్భంగా ధర్మపురి అర్వింద్ నీ కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన కోరుట్ల బిజెపి నాయకులు. నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానమంత్రి కావడానికి కీలకమైన తెలంగాణ రాష్ట్రంలో 8 మంది మెంబర్ ఆఫ్ పార్లమెంట్ సభ్యులలో ఒకరైన ఇందూరు పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అరవింద్ ముందు ముందు ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులు రావాలని కోరుకుంటూ చిరు సన్మానం చేసిన కోరుట్ల బిజెపి నాయకులు జగిత్యాల జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఇందూరి సత్యం జగిత్యాల జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యుడు సుదవేణి మహేష్, కోరుట్ల పట్టణ బిజెపి మాజీ ప్రధాన కార్యదర్శి గిన్నెల శ్రీకాంత్

## ఘనంగా ఏరువాక పౌర్ణమి





అల్లాదుర్గం జూన్ 21 (నిజం చెపుతాం ) అల్లాదుర్గం మండలంలోని ఆయా గ్రామలల్లో ఏరువాక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.వ్యవసాయం అంటేనే ఓ యజ్ఞం. ఆ యజ్ఞం సంపూర్ణంగా జరిగినప్పుడే సకల ప్రాణులు ఆయురారోగ్యాలతో ఉంటాయి. అందుకే ఈ మహాయజ్ఞాన్ని ప్రారంభించేందుకు జ్యేష్ఠ పౌర్ణమిని ప్రత్యేక ముహూర్తంగా రైతులు భావిస్తారు. వ్యవసాయ పనులు ప్రారంభించే ముందు అన్నం పెట్టే భూమతకి పూజ చేస్తారు. అనంతరం దుక్కి దున్ని వ్యవసాయ పనులు ప్రారంభిస్తారు. ఎరువాక అంటే ఎద్దులను పూన్చి భూమిని దున్నేందుకు సిద్ధం చేసిన నాగలి. ఈ పనిని శాస్త్రోక్తంగా ప్రారంభించాడాన్నే ఏరువాక అని పిలుస్తారు. అంటే వ్యవసాయ పనులు ప్రారంభమయ్యే రోజు అని అర్థం.పంచాబుతాత్మకమ్మైన ప్రకృతిని బాగవంతుడిగా ఆరాధించడం హిందువుల సంప్రదాయం. వ్యవసాయం మనుగడకు జీవనాధారం అయిన భూమిని పుజించడాన్ని యజ్ఞంలా భావిస్తారు. అందుకే పొలాల్లో అడుగుపెట్టే వారు చెప్పులు వేసుకోరు..ఆ క్షేత్రానికి ఉన్న పవిత్రత అలాంటిది. అక్కడ అణువణువూ దైవ భూమిగనే చూస్తారు. ఇక జ్యేష్ఠ పౌర్ణమి రోజు ఎద్దులను అందంగా అలంకరించి వాటికి బాక్ష్యాలు సమర్పించి మేళతాళాలు,డప్పు చాప్పులతో ఊరేగించి భూమాతకి పూజ చేస్తారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువతి యువకులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో పార్టీకి సేవ చేయాలి

**- మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి.**



మహేశ్వరం, జూన్ 21 నిజం, న్యూస్ ప్రతినిధి:ప్రతి కాంగ్రెస్ కార్యకర్త క్రమశిక్షణతో కాంగ్రెస్ పార్టీకి సేవలందించాలని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికలు రాష్ట్రంలో ముగిసినందున ఏ ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులకు పదవులను ఇవ్వడం జరగలేదని ఆయన చెప్పారు. పార్టీ సంక్షేమ అభివృద్ధిలో ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త క్రమశిక్షణతో ఉండాలని అన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకుపోవాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ఎల్లప్పుడూ సమచితస్థానం కల్పించబడుతుందని ఆయన పేర్కొన్నారు.

## నిజం కథనానికి స్పందన



మాడ్గుల జూన్ 21 (నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని ఇర్విన్ నుండి రెడ్డిపురం,గంగ్యా నగర్ తండా, చౌట కుంట తండా, నర్సంపల్లి, ఆర్కపల్లి వెళ్లే రహదారికి సమీపంలోని రైతులు కొంతమంది రోడ్డును ధ్వంసం చేసి వ్యవసాయ పొలంగా మార్చి ఇరుకు రోడ్డులుగా మార్చారని నిజం పత్రికలో శు క్రవారం కథనం వెలువడగా సంబంధిత అధికారి అభిషేక్ తక్షణమే స్పందించి రోడ్డు కొలతలను నిర్వహించి రోడ్డుకు సమీపంలోని రైతులతో ఫోన్ లో మాట్లాడి రైతులను హెచ్చరించారు.అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ రెడ్డికి రోడ్డుకు సమీపంలోని పంచాయతీ పరిధిలోని రైతులందరికి నోటీసులు జారీ చేయాలని కార్యదర్శిని ఆదేశించినట్టు ఆయన తెలిపారు.

## జూన్ 26 నుంచి ఓపెన్ యూనివర్శిటీ డిగ్రీ పరీక్షలు

రామగుండం జూన్ 21, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి పెద్దపల్లి జిల్లా: రామగుండం ఏరియా, ఈనెల 26 నుంచి బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ దూరవిద్య డిగ్రీ పరీక్షలు నిర్వహించనున్నట్లు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ ,రాజేష్ ఒక ప్రకటన లో తెలిపారు. బిఏ ,బీకామ్ ,బీఎస్సీ, తృతీయ సంవత్సరం విద్యార్థులకు, సెమిస్టర్ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు జూలై 3, నుంచి పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.

## సిద్ధార్థలో యోగా దినోత్సవ వేడుకలు

చెన్నరావుపేట్ రిపోర్టర్ జూన్ 21(నిజంన్యూస్ )చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్లో ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగ గురువు వీరాచారి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి యోగను నేర్చుకోవాలన్నారు. యోగతో జ్ఞాపకశక్తి పెరుగుతుందని. శారీరకంగా. మానసికంగా బాగుంటుందన్నారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం అందే%శీ% కరుణాకర్ రెడ్డి. మేడి రమేష్ గౌడ్. జక్కుల జగదీశ్వర్. వల్ల వేణు , దామర గణేష్ .పొన్నం రమేష్ ,ఆరె రాజు. బద్రు. విష్ణు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## సింగరేణిలో బొగ్గు బ్లాకుల వేలాన్ని రద్దు చేయాలని సిఐటియు నిరసన ప్రదర్శన



రామగుండం జూన్ 21, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి పెద్దపల్లి జిల్లా: రామగుండం పారిశ్రామిక కేంద్రంలోని, సింగరేణి సంస్థలోని బొగ్గు బ్లాక్ ల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా ఏఐటియుసి గుర్తింపు కార్మిక సంఘం, మరియు సిఐటియు ఆధ్వర్యంలో రామగుండం సింగరేణి సంస్థ బొగ్గు గనులపై నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... బొగ్గు బ్లాకుల వేలాన్ని, వెంటనే రద్దు చేయాలని లేకుంటే, రద్దు చేసే వరకు మా పోరాటాలు ఆగవని నాయకులు హెచ్చరించారు. అదేవిధంగా బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకి అప్పగించాలని డిమాండ్ చేశారు.

## కొత్తపల్లి జయశంకర్ సర్" 13వ వర్ధంతి

### - చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించిన బీ ఆర్ ఎస్ పార్టీ మండల కమిటి



నర్సంపేట టౌన్ రిపోర్టార్ జూన్ 21(నిజం న్యూస్ ) తెలంగాణ సిద్ధాంత కర్త, ప్రొఫెసర్ "శ్రీ. కొత్తపల్లి జయశంకర్ సర్" గారి 13వ వర్ధంతి సందర్భంగా నేడు నర్సంపేట పట్టణ బీఆర్ఎస్ పార్టీ %డ% మరియు మండల కమిటీ ఆధ్వర్యంలో వారి చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించడం జరిగింది...లిఇట్టి కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు నాగేల్లి వెంకట నారాయణ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఐర్ల నరసింహారాములు, క్లస్టర్ బాధ్యులు బండి రమేష్,1వ వార్డు కౌన్సిలర్ తిరుమల సదానందం,పట్టణ ప్రధాన కార్యదర్శి మండల శ్రీనివాస్, 3వ వార్డు అధ్యక్షులు బీరం నాగిరెడ్డి ,14 వ వార్డు అధ్యక్షులు నాయిని వేణు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు మద్దెల సాంబయ్య, నాగరాజు, పల్నాటీ సందీప్, బోల్లపెల్లి కమల్, వినయ్ ,అజయ్,దేవోజు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన అంటూ ప్రజల సమస్యలను గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### - శ్రీరాముల మురళీకృష్ణ



వరంగల్ ప్రతినిధిజూన్ 21 (నిజం న్యూస్ ) వరంగల్ పరకాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యూత్ వైస్ ప్రెసిడెంట్ శ్రీరాముల మురళి కృష్ణ మాట్లాడుతూ ప్రజా పాలన అంటూ ప్రజల సమస్యలను గాలి కోదిలేచిన కాంగ్రెస్ ప్రభుత్వం. కాంగ్రెస్ ప్రభుత్వం రాజ ముద్ర నుండి కాకతీయ కళాతోరణం తొలగిస్తే ఊరుకునేది లేదు అన్నారు. ఊరుకునేది లేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఆరు నెలలగా పాలన గాలికి వదిలేసి కాంగ్రెస్ నేతలతో కలిసి ప్రజా సమస్యలను పట్టించుకోకుండా తిరుగుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వరంగల్ చరిత్ర నుండి కాకతీయ కళాతోరుణ%శీ% తీసేయాలనుకోవడం మానుకోవాలని వరంగల్ గడ్డ నుండి గెలిచిన ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేలు మంత్రులు ఎంపీలు ఆ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. రాబోయే వర్షాకాలాని దృష్టిలో ఉంచుకొని ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు పద్ధతి మార్చుకొని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి అభివృద్ధి పనులు ముందుకు నడిపించాలని అన్నారు. ఆరు నెలలు గడిచిన ఇంతవరకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి ఇల్లు ఇస్తామని మాట మరచిన కాంగ్రెస్ ప్రభుత్వం. ఇప్పటికైనా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజా సమస్యలను పట్టించుకోవాలని పరకాల నియోజకవర్గం బిఆర్ఎస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ శ్రీరాముల మురళీకృష్ణ అన్నారు

## సీజనల్ వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్21, (నిజం న్యూస్)వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్ రెవెన్యు ఎం.డేవిడ్ తో కలిసి వైద్యాధికారులతో, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ, మున్సిపల్, విద్యాశాఖ, సంక్షేమ శాఖ,సంక్షేమ హాస్టళ్ళ అధికారులు సమన్వయం చేసుకుంటూ సీజనల్ వ్యాధులను అరికట్టాలని సూచించారు. పారిశుధ్య నిర్వాహణ పనులను సక్రమంగా చేపట్టి ప్రజలు డెంగీ, మలేరియా, చికున్‌గున్యా లాంటి వ్యాధుల బారిన పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. డ్రైయినేజీలు ఎప్పటికప్పుడు శుభ్ర పరచాలన్నారు. త్రాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎప్పటికప్పుడు నీటి ట్యాంకులను శుభ్ర పరిచి క్లోరినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని సూచించారు. నీరు నిలువ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీరు నిలువ ఉండే చోట ఆయిల్ బాల్స్ వేయాలని, దోమలు రాకుండా ఫాగింగ్ చేయాలని తెలిపారు. వారానికి రెండు రోజులు అనగా డ్రై డే పాటించాలని అన్నారు.వర్షాకాలంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటివి పూర్తి నియంత్రణలో ఉండేలా చూసుకోవాలని ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత లోపించడం, దోమలు, ఈగలు వ్యాప్తిచెందడం కారణంగా వ్యాధులు ప్రబలే ఆస్కారం ఉందని, కావున దీన్ని దృష్టిలో ఉంచుకొని పారిశుధ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిలువ ఉండడం వల్ల దోమలు, ఈగలు వృద్ధి చెంది అంటు వ్యాధులకు కారణమవుతాయని అలా జరగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశంలో చర్చించుకున్న అంశాలన్నీ ఆచరణలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.ముఖ్యంగా గ్రామాల్లో పంచాయతీ రాజ్, అంగన్ వాడీ,ఆశ,స్వయం సహాయక సంఘాల తో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పట్టణాల్లో మునిసిపల్ సిబ్బంది తో సమన్వయం చేసుకొని వార్డులలో ప్రత్యేక కార్యాచరణరూపొందించాలని, పాటశాలలో, కాలేజి, హాస్టళ్ళలో పరిశుభ్రతపై విద్యార్టులకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రోగ్రాం అధికారులు సందర్శన ప్రణాళికలు రూపొందించుకొని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ రోజు వారీగా యాక్షన్ ప్లాన్ నివేదికలు రూపొందించి అందజేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యాదికారి డాక్టర్ కళావతి బాయి, డిప్యుటీ సి.ఈ.ఓ నర్మద, డి.డి. ట్రైబల్ వెల్ఫేర్ ఎర్రయ్య, సంక్షేమ అధికారి వరలక్ష్మి, డి.పి.ఓ హరిప్రసాద్, ఎస్.సి, మైనారిటీ శాఖల అధికారులుబాలరాజు,శ్రీనివాసరావు, డి.ఈ.ఓ రామారావు, మిషన్ భగీరథ ఈ.ఈ. ఎం.కిషన్ రెడ్డి,అడిషనల్ డి.ఆర్.డి.ఎ. శాంతి కుమారి, డిప్యుటీ డి.ఎం.హెచ్.ఓ అంబరీష్,మహబూబాబాద్,తొర్రూరు మునిసిపల్ కమిషనర్లు నరేందర్, నరేష్ రెడ్డి, రంజిత్, ప్రోగ్రాం అధికారులు బిందు శ్రీ, డాక్టర్ సుధీర్ రెడ్డి, నాగేశ్వర్ రావు, హెల్త్ ఎద్యుకేటర్లు కె.వి.రాజు, పురుషోత్తం, డి.డి.ఎం రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 21,( నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నీ పేపర్ లీకేజీ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేసిన పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు. రాష్ట్ర యూత్ అధ్యక్షులు శివసేన రెడ్డి పిలుపు మేరకు, జిల్లా యూత్ అధ్యక్షులు కంకర అయ్యప్ప రెడ్డి ఆదేశాలనుసారంగా, శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆదేశాల మేరకు జిల్లా యూత్ నాయకులు అంబేద్కర్ విగ్రహం ఆవరణలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. దిష్టిబొమ్మ దహనం అనంతరం జిల్లా యూత్ నాయకులు మాట్లాడుతూ,శుక్రవారం దేశవ్యాప్తంగా ఎన్ టి ఏ ద్వారా జరిగిన నీట్ ఎగ్జాంలో అవకతవకల వల్ల 23 లక్షల మంది విద్యార్థులు నష్టపోవడం జరిగింది. అయినా కూడా మోడీ పట్టించుకోకపోవడం విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈ నీడ్స్ క్యాంపై మాట్లాడకపోవడం వలన దేశవ్యాప్తంగా ఎంతో మంది విద్యార్థులు బలవుతున్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం ఇదేమి పట్టనట్టుగా ప్రాంతీయ పార్టీల అండతో వారి యొక్క కూటమి ప్రభుత్వాన్ని ఏర్పరిచి విద్యార్థుల జీవితాలతోటి చెలగాటం మారుతుందని, రానున్న రోజుల్లో ఖచ్చితంగా కేంద్ర ప్రభుత్వాన్ని బిజెపి కార్యాలయాన్ని చుట్టుముడతామని ముందు ముందు ఇలాంటి నిరసనలు కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం ప్రజల జీవితాలతో విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని మండిపడ్డారు , లంచాలకు అలవాటు పడి లక్షల రూపాయలను తీసుకొని పేపర్ లీకేజీ వెనకాల ఉన్నటువంటి వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే మళ్ళీ దురద గతిలో ఈ యొక్క నీట్ పరీక్ష ని పునరుద్ధరించాలని, డిమాండ్ చేశారు, అసెంబ్లీ అధ్యక్షులు గందశ్రీ శ్రావణ్ భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ, రెండు ప్రాంతీయ పార్టీల అండదండలు లేకపోతే ఈరోజు బీజేపీ ప్రభుత్వం చిత్తుచిత్తుగా ఓడిపోయేదని ఆ యొక్క రెండు పార్టీలు కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రతి విద్యార్థి భవిష్యత్తు సస్యశ్యామలంగా మారుతుందని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు టౌన్ ప్రెసిడెంట్ పుప్పాల కమాలేందర్, జిల్లా ప్రధానకార్యదర్శి మిట్టకంటి నరేష్ రెడ్డి, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి జిలుగులు భాస్కర్ యాదవ్ ,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నూనవాత్ రాజేష్ నాయక్, అసెంబ్లీ ప్రెసిడెంట్ గంధశ్రీ శ్రావణ్ కుమార్,జిల్లా యూత్ ఉపాధ్యక్షులు గాడిపల్లి చరణ్ కుమార్, ఎం ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల చరణ్ గౌడ్, టౌన్ ప్రధాన కార్యదర్శి నునవాత్ పవన్ నాయక్, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గార్లపాటి సాయి తేజ, నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి, రాంపల్లి నవీన్, కాంగ్రెస్ పార్టీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు దీలిప్,రఘు,పృధ్వీ,సతీష్,గోనె శ్యామ్, సాయి, నరేష్, కాంగ్రెస్ యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## యోగాను రోజువారి జీవన విధానంలో భాగం చేసుకో వాలి

### - డాక్టర్ నిరంజని జకోటియా, సీనియర్ మెడికల్ ఆఫీసర్, జిల్లా ఆయుష్ ఇంచార్జి.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 21,( నిజం న్యూస్) 10 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మానుకోట పట్టణంలోని గిరిజన భవన్, తొర్రూరు పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల /కళాశాల (బాలికలు) లో జిల్లా ఆయుష్, యువజన క్రీడల శాఖ ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రారంభించారు. సీనియర్ మెడికల్ ఆఫీసర్ జిల్లా ఆయుష్ ఇంచార్జి డాక్టర్ నిరంజని జకోటియా ఆధ్వర్యంలో, పాఠశాల /కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి జయశ్రీ అధ్యక్షతన తొర్రూరు మున్సిపల్ ఛైర్పర్సన్ రామచంద్రయ్య ముఖ్య అతిధిగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ట్రైనర్ విద్యార్థినిలచేత యోగాసనాలు వేయించి యోగప్రదర్శన చేయించారు.మురళీకృష్ణ శారీరక, మానసిక ఆరోగ్య రక్షణకు,ఒత్తిడి నివారణకు యోగాచాలాఉపయోగపడుతుందని అన్నారు. యోగాను రోజువారి జీవన విధానంలో భాగంగా చేసుకోవాలని, రోజు క్రమం తప్పకుండా యోగా చేస్తే రోగాలు రావని ఉన్న రోగాలు నయం అవుతావని తెలిపారు. యోగ విశిష్టతను ప్రపంచ దేశాలు గుర్తించాయని అన్నారు. రోజు పది నిమిషాలు ధ్యానం చేస్తే రోజంతా మానసికంగా శారీరకంగా హుషారుగా ఉంటారని, ఇది పిల్లలకే కాదు పెద్దలకు కూడా చాలా ముఖ్యమని అన్నారు. యోగాలో భాగంగా ప్రాణాయామం, ధ్యానం రోజు చేయాలని అన్నారు.యోగ దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు సూర్యం,యశశ్విని,రజితసిబ్బందిజ్యోతి,మమత,వసుందర,సార,ఫిర్దోస్,పెద్దముప్పారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజేందర్,



మరిపెడ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పూజిత, తొర్రూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నందన, ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ విమల, పాఠశాల /కళాశాల ప్రిన్సిపాల్ జయశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ షీలాబేగం, పీడీ నాగమోహిని, వైస్ ఛైర్పర్సన్ సురేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శ్యామ్ సుందర్ రెడ్డి, వార్డ్ కౌన్సిలర్ సునీతజైసింగ్, పాల్గొన్నారు.

### " యోగ " తో ఆరోగ్యం పదిలం.

### - డీఎంహెచ్వో డాక్టర్ కళావతి భాయి.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మహబూబాబాద్ కార్యాలయంలో శుక్రవారం "అంతర్జాతీయ యోగా దినోత్సవం" సందర్భంగా పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి భాయి యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ అంబరీష్, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ నాగేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో యోగా చేయడం జరిగింది.. ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ, ప్రతిరోజు ఉదయం , సాయంకాలం ప్రతి ఒక్కరూ యోగా చేసినట్లయితే మనసు ప్రశాంతంగా ఒత్తిడిలకు లోను కాకుండా ఉంటారని యోగా ద్వారా ఇమ్యూనిటీని పెంచుకోవచ్చు కోపమును జయించవచ్చునని, డిప్రెషన్ ను కూడా తగ్గించవచ్చునని నిద్రలేమి ఉన్నవాళ్లు యోగా చేయడం ద్వారా నిద్ర సరిగా వచ్చునని ఇంకను శరీరంలో హార్మోన్స్ సమతుల్యంగా ఉంచుటకు పని చేయనని మేడం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీ'ని అరికట్టాలి

### - జాటోత్ అనిల్ నాయక్ విద్య హక్కుల చట్టం సాధన సమితి కమిటీ సభ్యుడు



నర్సంపేట రూరల్ రిపోర్టర్ జూన్ 21(నిజం న్యూస్ )వరంగల్ జిల్లా నెక్కొండ మండలం'లోని ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజుల పేరుతో తల్లిదండ్రుల నుంచి విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై, విద్యా శాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోని అట్టి విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని కోరుతున్నాం అని విద్య హక్కు చట్టం సాధన సమితి కమిటీ సభ్యుడు జాటోత్ అనిల్ నాయక్ అన్నారు.అలాగే విద్యా హక్కు చట్టం 2009 ని పకడ్బందీగా అమలు చేసి పేద, మధ్యతరగతి విద్యార్థులకు మెరుగైన విద్య అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో పేద పిల్లలకు 25% సీట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం.లేని పక్షంలో దశల వారీగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాము

## నకిలీ విత్తనాలను అరికట్టాలి



చెన్నరావుపేట్ రిపోర్టర్ జూన్ 21(నిజం న్యూస్ )చెన్నరావుపేట మండలంలో ముఖ్యకార్యకర్తల సమావేశంనకు అధ్యక్షతన వహించిన తడుగుల రాంబాబు గారు ముఖ్య అతిథిగా పాల్గొని తెలంగాణ పేదల ఆర్థిక రాజ్యాధికార సమితి వ్యవస్థాపకులు సింగారం ప్రేమ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ.... నకిలీ విత్తనాలు అమ్మే సీడ్స్ ఎర్విపేజర్ కంపెనీలను మూసివేయాలని నకిలీ విత్తనాలు తీసుకొని రైతులు మోసపోతున్నారని అన్నారు రైతులకు వ్యవసాయ అధికారులు సరిఅయిన సమయంలో విత్తనాలు ఎరువులు అందించి వారి యొక్క వ్యవసాయానికి తొడ్పాటుకును అందించాలని అన్నారు ఇందులో పాల్గొన్నవారు వరంగల్ జిల్లా అధ్యక్షులురాముగౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు రాంపకమధు నర్సంపేట డివిజన్ అధ్యక్షులు మంద వీరాస్వామి అశోక్ రెడ్డి గారు గుమ్మగంటి మల్లయ్య పైసా సాంబయ్య సింగిరెడ్డి కుమారస్వామి టేకుల నరసయ్య పాల్గొన్నారు

## యోగా చేద్దాం - ఆరోగ్యంగా ఉందాం

### - ఎస్ఐ లు,మౌలానా,జినత్ కుమార్




బయ్యారం:జూన్.21.(నిజం చెపుతాం) బయ్యారం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలోబయ్యారం మరియు గార్ల యస్. ఐ,లు మౌలానా, జీనత్ కుమార్ లు నిర్వహించిన పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులతో కలిసి యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ ఉద్యోగులందరూ వివిధ యోగా ఆసనాలను వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్.ఐ లు, మాట్లాడుతూ యోగా అనేది శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడమే కాకుండా ఒత్తిడిని నివారిస్తుందని అన్నారు. ప్రస్తుతం ప్రపంచ దేశాలన్నీ యోగా విశిష్టతను గుర్తించి, యోగా పట్ల అవగాహన కల్పిస్తున్నాయి అన్నారు. ఉద్యోగులందరూ రోజులో కొంత సమయం యోగా, వ్యాయామమునకు కేటాయించి ఆరోగ్యంగా ఉండాలన్నారు. యోగాతో క్రమశిక్షణ కూడా మెరుగుపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గార్ల, బయ్యారం పోలీస్ స్టేషన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ విశ్వాస పాత్రుడు అకాల మృతి



- గార్ల, జూన్ 21, నిజం న్యూస్:- గార్ల మండలంలోని బుద్దారం గ్రామంలో జూన్ 21న అనారోగ్యంతో, మృతి చెందిన సిపిఎం సినియర్ నాయకులు, గత 30 సంవత్సరాల నుండి పార్టీ సభ్యునిగా కొనసాగుతున్న పార్టీ,ఎర్ర జెండా పై ఎంతో విశ్వాసం ఉన్న వ్యక్తి, కామ్రేడ్ దొడ్ల వీరయ్య(55) మరణించడం గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. మృతదేహం పై ఎర్రజెండాను కప్పి,పూల మాల లతో ఘనంగా నివాళులు అర్పిస్తున్న సిపిఎం గార్ల మండల సిపిఎం కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా పార్టీకి నమ్మకమైన వ్యక్తిగా ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ఎన్ని అవంతరాలైనా పార్టీ పట్ల విశ్వాసంతో ఉన్నారని పాల్గొన్న సీపీఎం నాయకుల కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు ఇంకా ఈ కార్యక్రమంలో మండల సిపిఎం సీనియర్ నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం, పార్టీ మండల నాయకులు, వి.వెంకటేశ్వర్లు, భాగం లోకేశ్వరావు, గిరిప్రసాద్, బట్టు లక్ష్మయ్య, సింగం వెంకటేశ్వర్లు,వశ్యా, మల్లయ్య, మరియు కాంగ్రెస్ బిఆర్ఎస్ ఇతర పార్టీల మండల గ్రామ నాయకులు, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సీపీ








**- బాధితులకు న్యాయం చేస్తామనే నమ్మకం కలిగించాలి**

**- రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్**

రామగుండం జూన్ 21, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి శుక్రవారం రోజున, గోదావరిఖని 2 పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ వచ్చిన సిపి గారికి గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్ , ఇన్స్పెక్టర్ రవీందర్ మొక్కలను అందించి ఆహ్వాన పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, మైన్స్, ముఖ్య మైన ప్రదేశాలు, పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే, వాటిని ఏవిధంగా నియంత్రణ చేయాలి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవరిస్తూ కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని జాప్యం చేయకుండా పరిష్కరించాలన్నారు. బాధితులకు పోలీసులు న్యాయం చేస్తారనే నమ్మకం భరోసా కలిగించే విధంగా ప్రవర్తించాలన్నారు. పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ.. తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.. ఎన్నికల సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఫ్రీ, ఫెయిర్ మరియు ప్రశాంతంగా ఎన్నికల ముందు ప్రచార కార్యక్రమాలు, ఎన్నికలు ఓటింగ్ ప్రక్రియ, తర్వాత కౌంటింగ్ నిర్వహించడం జరిగిందని, ఇప్పటి నుంచి సాధారణ విధులపై దృష్టి పెట్టడంలో భాగంగా పోలీస్ స్టేషన్ విజిట్ చేసి నేరాలకు సంబంధించిన వివరాలు, లా అండ్ ఆర్డర్ సమస్యల పై, పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలు తెలుసుకొని త్వరితగతికన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. నేరాల నియంత్రణ ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుంది అని పోలీస్ స్టేషన్ పరిధిలోడే, నైట్ పెట్రోలింగ్, విజబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, బీట్లు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాలను నియంత్రణకు, లా అండ్ ఆర్డర్ విషయం లో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని రామగుండం కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్. (ఐజి) తెలిపారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ , గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ లు రవీందర్, లింగమూర్తి, ఎస్ఐ లు ఉన్నారు.

## కలెక్టర్, ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన జ్వాలా చారిటబుల్ ట్రస్ట్





మంగపేట జూన్ 21 (నిజం న్యూస్) ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ ని మరియు జిల్లా ఎస్పీ శబరీష్ ని జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ దివాకర్ కి ట్రస్ట్ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే మంగపేట బస్టాండ్ గురించి మరియు పబ్లిక్ టాయిలెట్స్ గురించి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్ ట్రస్ట్ సలహాదారులు కొలగట్ల నరేష్ రెడ్డి ఇక రాజేష్ కార్యవర్గ సభ్యులు కొండపర్తి బన్నీ గోలి నరేష్ పాల్గొన్నారు

## విద్యుత్ షాక్ తో గేదె మృతి



బయ్యారం:జూన్.21 (నిజం చెపుతాం)మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ఇర్సులాపురం గ్రామానికి చెందిన బయ్య శ్రీను అనే రైతుకు చెందిన గేదె మేత కోసం వెళ్ళగా పొలంలో విద్యుత్ వైరు తగిలి ప్రమాదవశాత్తు మృతి చెందింది. దీని విలువ సుమారుగా 70000 విలువ ఉంటుందని ఈ సంఘటనతో కుటుంబ సభ్యులు విచారం వ్యక్తం చేశారు. దీనికి సంబంధించి ఇన్సూరెన్స్ ఇప్పించాలని స్థానిక పశు వైద్య అధికారిని కోరారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి

**- ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలు అమలుకు పూనుకోవాలి.**

**- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి, నాగయ్య.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 21,( నిజం న్యూస్)కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకుపై ఉద్యమాలకు సిద్ధం కావాలని, రాష్ట్రంలో ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య కోరారు. శుక్రవారం స్థానిక పెరుమాండ్ల జగన్నాథం భవన్లో జరిగిన పార్టీ జిల్లా విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిందని గతం కంటే ప్రజాదరణ తగ్గిందని, సీట్లు తగ్గాయని, తగ్గడానికి కారణాలు బిజెపి ప్రభుత్వం అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలు అని ఆయన అన్నారు. జిఎస్టి, పెద్ద నోట్ల రద్దు, రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాల వల్ల దేశంలో బిజెపికి ప్రజల్లో బలం తగ్గిందని 400 సీట్లు వస్తాయనుకున్న బిజెపికి 240 మాత్రమే వచ్చాయని, తన ఎన్డీఏ కూటమి కలుపుకుంటే 292 సీట్లు వచ్చాయని, ఆయన రాజ్యాంగాన్ని మార్చడానికి పూనుకున్న మోడీ ప్రభుత్వం వ్యతిరేకంగా ప్రజలు తగిన విధంగా తీర్పు ఇచ్చారని నాగయ్య తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని వంద రోజులు పూర్తి అవుతున్న ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం తగిన విధంగా లేదని రైతులకు రుణమాఫీ అమలు చేయలేదని నాట్ల సీజన్ కాబట్టి రుణమాఫీని వెంటనే అమలు చేయాలని కోరారు. పెన్షన్లను కూడా పెంచలేదని వాటిని వెంటనే పెంచాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఇతర హామీలు వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, అల్వాల వీరయ్య, శెట్టి వెంకన్న, ఆకుల రాజు, గునగంటి రాజన్న, మంద రాజన్న, సమ్మెట రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## మానసిక దృఢత్వం తోనే శారీరక దృఢత్వం

**- సర్కిల్ ఇన్స్పెక్టర్- హతిరాం**



డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ జూన్ 21 నిజం న్యూస్ మానసిక దృఢత్వం తోనే శారీరక ధృఢత్వం లభిస్తుందని, ఒత్తిడి తో కూడుకున్న పోలీసులకు మానసిక ఆరోగ్యము ప్రధానమని, బత్తిడిని పోగో ట్టుకోవడానికి ప్రతి ఒక్కరు యోగ, ధ్యానం చెయ్యాలని ధ్యానం తో అంతర్గతం గా మార్పు తీసుకురావడం ద్వారా శాంతి సాధించవచ్చని మరిపెడ సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీసు హతిరాం అన్నారు.అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా స్థానిక మరిపెడ పోలీసు స్టేషన్ లో హార్ట్ ఫుల్ నెస్ ఆధ్యాత్మిక శిక్షణ సంస్థ ఆధ్వర్యం లో పోలీసులకు యోగ, ధ్యాన శిక్షణను నిర్వహించడం జరిగింది.యోగాసనాలు, ప్రాణాయామం, ముద్రలు, ధ్యాన కార్యక్రమంలో పోలీసులు చురుకుగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సైలు. సంతోష్, ఝాన్సీ, విజయ్ రామ్ లు హార్ట్ ఫుల్ నెస్ ధ్యాన శిక్షకులు, నిర్వాహకులు ఏ. నరేందర్ , ఎన్.జనార్ధనాచారి, వి శ్రీనివాస్, జి. యాదగిరి, పోలీసులు తదితరులు పాల్గొన్నారు .

## నర్సంపేట డఫోడిల్స్ పాఠశాలలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

**- విభిన్న రకాల యోగాసనాలతో ఆకట్టుకున్న విద్యార్థులు**







నర్సంపేట టౌన్ రిపోర్టర్ జూన్ 21(నిజం న్యూస్ )అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని నర్సంపేట డఫోడిల్స్ పాఠశాలలో యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు దినేష్ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వివిధ రకాల యోగాసనాలు, శారీరక వ్యాయామాలు చేయించారు. ఈ సందర్భంగా డఫోడిల్స్ పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ మాట్లాడుతూ ప్రాచీన కాలం నుండి భారతదేశము యోగాకు ప్రసిద్ధి చెందిందని, నేటి ఒత్తిళ్లు ఒడిదుడుకుల జీవితంలో ప్రతి ఒక్కరూ యోగాభ్యాసం చేయాలన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాలకు చెందిన ప్రజలు యోగాభ్యాసం చేస్తున్నారన్నారు.జూన్ 21 ఉత్తరార్ధగోళంలో అత్యధిక పగటి సమయం ఉన్న రోజని, ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఈ రోజుకు ఆయా ప్రత్యేకతలు కూడా ఉన్నందున ఎక్కువ పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపు పొందడంతో అదే రోజును అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితికి భారత ప్రధాని నరేంద్ర మోదీ సూచించిన మీదట 2015 జూన్ 21వ తేదీ నుంచి ప్రతీ సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి యొక్క అన్ని సభ్య దేశాలు నిర్వహిస్తున్నాయని చైర్మన్ తెలిపారు.ఈ సందర్భంగా డఫోడిల్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జుబేద ఖాన్ గారు మాట్లాడుతూప్రపంచ మానవాళి పరిపూర్ణ ఆరోగ్యానికి యోగాభ్యాసము ఉపయోగ పడుతుందని, విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండాలంటే యోగ, క్రీడలు, ఇతర శారీరక వ్యాయామాలు చేయాలని, ఆరోగ్యవంతమైన శరీరంతోనే ఆరోగ్యవంతమైన అలవాట్లు రూపొందుతాయన్నారు.విద్యార్థులు ప్రతిరోజు ఒక గంట పాటు శారీరక వ్యాయామం చేయాలన్నారు. ప్రతి తరగతికి ఒక పీరియడ్ చొప్పున శారీరక వ్యాయామాలు, క్రీడలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని ఆర్టీసీ డిపో లో నిజాయితీ చాటుకున్న కండక్టర్

**- సుమారు 7 లక్షల విలువైన బంగారు ఆభరణాలు అప్పగింత**





రామగుండం జూన్ 21 (నిజం చెపుతాం) పెద్దపల్లి జిల్లా: గోదావరిఖని పట్టణంలో 19 -6 -2024 రోజున గోదావరిఖని ఆర్టీసీ డిపోకు చెందిన టీజీ. 22%ఓ% .0013.ఎక్స్ప్రెస్ బస్సు సికింద్రాబాద్ నుండి గోదావరిఖని కి వస్తున్న సమయంలో.. సుల్తానాబాద్ స్టేజి వద్ద బస్సులో ఒక చేతి సంచిని గమనించిన సర్వీస్ కండక్టర్, కే శ్రీనివాస్ చూసినాడు. చూసిన సంచిని చేతిలోకి తీసుకొని అందులో ఏమున్నాయో చూశాడు. చూసేసరికి అందులో బంగారు ఆభరణాలు ఉన్నట్లు తెలుసుకొని డిపోకు వచ్చి డిపో అధికారులకు అప్పగించాడు .అట్టి సంచిలో సుమారు 8.9 గ్రాముల బంగారు ఆభరణాలు ఉన్నట్లు తెలుసుకున్నారు. వీటి విలువ సుమారు 7 లక్షల రూపాయల, విలువైనవని అని అధికారులు తగు సమాచారాన్ని తెలుసుకొని ,వాటిని ఈరోజునా అనగా, 21-6 -2024 శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకి ,శ్రీమతి తోట లక్ష్మి, భర్త పేరు, రాయమల్లు, గ్రామము: కొలనూరు. మండలం: ఓదెల, జిల్లా: పెద్దపల్లి, వారికి తగిన ఆధారాలు, సేకరించిన పిదప వాటిని అఫిడవిట్ తో గోదావరిఖని డిపో అధికారులను సంప్రదించగా.. అట్టి ఆభరణాలు ఆమెవే అని కచ్చితంగా... నిర్ధారించుకొని తిరిగి ఆమె యొక్క బంధువుల, మరియు కుటుంబ సభ్యుల, మరియు డిపో అధికారులు, డిపో మేనేజర్ ఎం నాగభూషణం, అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్, కే గీతాకృష్ణ, డిప్యూటీ సూపరిండెంట్, కే సదానందం ,సెక్యూరిటీ సిబ్బంది సత్యనారాయణ, అఖిల ,వారి సమక్షంలో ఆమెకు అప్పగించడం జరిగింది. దీనికి ఆ ప్రయాణికురాలు వారి కుటుంబ సభ్యులు తమ సంతోషాన్ని వ్యక్తం చేసి నిజాయితీగా ఆభరణాలు అప్పగించిన కండక్టర్ శ్రీనుకు డిపో అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. దొరికిన ఆభరణాలు డిపో అధికారులకు సెక్యూరిటీ సిబ్బంది తో ఇచ్చిన కండక్టర్ నిజాయితీని అధికారులు మెచ్చుకున్నారు.

## సీతక్క వల్ల రైతుల కళ నెరవేరింది



మంగపేట జూన్ 21 (నిజం న్యూస్) మండలం లో తిమ్మంపేట గ్రామంలో మంత్రి సీతక్క చోరవతో మంజూరు అయిన రైతులు పోలల్లోకి వెళ్లే మూడు కిలోమీటర్ల ఎర్ర మొరం రోడ్డు పనులను మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టిపల్లి వెంకటేశ్వర్లు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దేశానికి వెన్నుముక రైతులు రైతులు పొలల్లోకి వెళ్లేదారి గుంతల మయంగా ఉండడంతో ఈపదిసంవత్సరాల నుండి చాలా ఇబ్బందులు పడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే సీతక్కకు తిమ్మంపేట గ్రామ రైతుల సమస్య గురించి చెప్పగానే వెంటనే స్పందించి రోడ్డు శాంక్షన్ చేయించడం జరిగింది అన్నారు.తిమ్మంపేట గ్రామం నుండి రైతులు సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంగపేట మండల అధ్యక్షులు మైలా జయరాం రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపల్లి వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ సినియర్ నాయకులు సమ వెంకట్ రెడ్డీ,బీసీ సెల్ మండలంఅధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధీగొండ కాంతారావు,మండల మహిళా శానం నిర్మల, తిమ్మంపేట గ్రామ అధ్యక్షులు చిన్న పల్లి రాంబాబు, గ్రామ ప్రధాన కార్యదర్శి బోడ బొర్రయ్య, మైప లాలు, బోడ రామచంద్రం, శానం నవీన్, శానం సత్యం, ఆక సతీష్, పూజారి మోహన్ రావు, ఆక వెంకట్రరావు, దంతనపల్లి రవి,అల్లె నందమయ్య, దంతనపల్లి భద్రయ్య, బోడ జయరాజు, ఏ ల్పి కిరణ్, రైతులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వితంతువుల దినోత్సవంపై అవగాహన




తొర్రూరు జూన్ 21(నిజం న్యూస్) మండలంలోని వెలికట్ట గ్రామంలో బాలవికాస సేవ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 23న నిర్వహించే అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సెంటర్ మేనేజర్ వై. రమ మాట్లాడుతూ సమాజంలో వితంతువుల పట్ల వివేక్షతలో రూపుమాపాలని, వితంతువులను గౌరవంగా చూసి అన్ని శుభకార్యాలకు ఆదరించాలన్నారు. వారికి బొట్టు,గాజులు, పూలు ధరించేలా తోటి మహిళతో సమానంగా చూడాలన్నారు. మూఢనమ్మకాలను తరిమికొట్టి వారికి అండగా ఉండాలన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. వితంతువుల పట్ల జరుగుతున్న వివక్షతను తరిమికొట్టాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసి మద్దెల రమ, జె .శైలజ, ఎం. శోభారాణి, ఎం. సరిత, బాలవికాస లీడర్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

చెన్నరావుపేట్ రిపోర్టర్ జూన్ 21(నిజం న్యూస్ )అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉప్పరపల్లి వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వివిధ రకాల యోగాసనాలు, శారీరక వ్యాయామాలు చేయించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం టి జయ మాట్లాడుతూ ప్రాచీన కాలం నుండి భారతదేశము యోగాకు ప్రసిద్ధి చెందిందని, నేటి ఒత్తిళ్లు ఒడిదుడుకుల జీవితంలో ప్రతి ఒక్కరూ యోగాభ్యాసం చేయాలన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాలకు చెందిన ప్రజలు యోగాభ్యాసం చేస్తున్నారన్నారు.జూన్ 21 ఉత్తరార్ధగోళంలో అత్యధిక పగటి సమయం ఉన్న రోజని, ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఈ రోజుకు ఆయా ప్రత్యేకతలు కూడా ఉన్నందున ఎక్కువ పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపు పొందడంతో అదే రోజును అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితికి భారత ప్రధాని నరేంద్ర మోదీ సూచించిన మీదట 2015 జూన్ 21వ తేదీ నుంచి ప్రతీ సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి యొక్క అన్ని సభ్య దేశాలు నిర్వహిస్తున్నాయని జయ తెలిపారు.ఈ సందర్భంగా ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగొని స్వప్న మాట్లాడుతూప్రపంచ మానవాళి పరిపూర్ణ ఆరోగ్యానికి యోగాభ్యాసము ఉపయోగ పడుతుందని, విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండాలంటే యోగ, క్రీడలు, ఇతర శారీరక వ్యాయామాలు చేయాలని, ఆరోగ్యవంతమైన శరీరంతోనే ఆరోగ్యవంతమైన అలవాట్లు రూపొందుతాయన్నారు.విద్యార్థులు ప్రతిరోజు ఒక గంట పాటు శారీరక వ్యాయామం చేయాలన్నారు. ప్రతి తరగతికి ఒక పీరియడ్ చొప్పున శారీరక వ్యాయామాలు, క్రీడలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.సునీత,ఆర్. శశిధర్, కె.సంతోష్ కుమార్ ,పిన్నింటి బాలాజీ రావు, సిహెచ్ మాధవి, ఎల్.మొగిలి, జి సుందర్, వర్ధెల్లి సతీష్ కుమార్, రమాదేవి, క్రాఫ్ట్ టీచర్ టీచర్ ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## మానవ తప్పిదముతో జరిగిన ప్రమాదం?

**రామగుండం జూన్ 21, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి**

**తేదీ 19 -6 -2024 రోజు అర్ధరాత్రి సుల్తానాబాద్ బస్ స్టేషన్ లో, జరిగిన బస్సు ప్రమాదం పై బస్సు కు బ్రేకులు ఫెయిల్ అయినట్లు ప్రముఖ పత్రికలలో తప్పుగా ప్రచురించడం అయినది. కానీ వాస్తవంగా ఇట్టి బస్సు నూతనంగా డిపోకు వచ్చిన, బిఎస్- %ఎశ్రీ% మోడల్ బస్సు ఇట్టి బస్సు కు ఎలాంటి సాంకేతిక సమస్యలు లేవు .ఈ ప్రమాదం కేవలం డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల జరిగిందని తెలియపరుచుచున్నాము .ఇట్టి డ్రైవర్ పై విచారణ చేసి తగిన క్రమశిక్షణ చర్యలు తీసుకోబడుతుందని, గోదావరిఖని డిపో మేనేజర్ ఎం నాగభూషణం ఒక ప్రకటనలో తెలియజేశారు.**

## మంత్రి వర్గంలో దొంతి మాధవరెడ్డి కి చోటు కల్పించాలి



చెన్నరావుపేట్ రిపోర్టర్ జూన్ 21(నిజం న్యూస్ )కాంగ్రెస్ పార్టీ కష్టకాలం లో కూడా అండగా నిలబడ్డ ఎమ్మెల్యే మాధవరెడ్డి గారికి మంత్రి పదవి ఇవ్వాలి పార్టీ లు మారే నాయకులకు విలువ ఇవ్వడం మంచిది కాదు నర్సంపేట నియోజకవర్గం యువజన కాంగ్రెస్ వైస్ ప్రసిడెంట్..రూపిక శ్రావణ్ కుమార్

## మచ్చలేని నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు, పై అసత్య ఆరోపణలా

**– బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు ధ్వజం.**



మహాదేవపూర్(భూపాలపల్లి) జూన్ 21(నిజం చెపుతాం)న్యూస్: కాళేశ్వరం ఎస్సై పాల్పడిన దురదృష్టకర సంఘటనను మచ్చలేని మంత్రి శ్రీధర్ బాబు, ఆయన సోదరుడు శ్రీనుబాబులకు ఆపాదిస్తూ పుట్ట మధు చేసిన ఆరోపణలను ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండించారు. శ్రీనుబాబు ముడుపులు తీసుకుని కాళేశ్వరం ఎస్సై గా అత్యాచారాల చరిత్ర ఉన్న భవానిసేన్ నియామకం చేయించారని, పోలీస్ స్టేషన్లను క్లబ్బులుగా మార్చారని పుట్ట మధు ఆరోపించడాన్ని తప్పు పట్టారు. బిఆర్ఎస్ హయాంలోనే అత్యాచారానికి పాల్పడిన చరిత్ర కలిగిన భవానిసేన్ ను మహాదేవపూర్ రెండవ ఎస్సైగా పుట్ట మధు నియమించాడని విమర్శించారు. ఏదో ఒక సంఘటన జరగగానే రాజకీయంగా లబ్ధి పొందాలనే ఉద్దేశంతో వ్యక్తిగత ఆరోపణలు చేయడం మానుకోవాలని వీరు డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మారేడుపల్లి సిఐ నాగేశ్వరరావు ఒక మహిళను బెదిరించి అత్యాచారం చేసిన సంఘటనను సిట్ నియమించి రోజులకొద్దీ తాత్సారం చేసి చివరకు సస్పెండ్తో సరిపెట్టారని అన్నారు.అదే ప్రస్తుత కాళేశ్వరం సంఘటనలో మంత్రి శ్రీధర్ బాబు ప్రమేయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గంటల వ్యవధిలో స్పందించి ఎస్సై ని ఉద్యోగం నుంచి తొలగించారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ హయాంలో నియమితులైన డి.ఎస్.పి,పలిమెల ఎస్ఐ, కాటారం ఎస్ ఐ లాంటి అనేకమంది అధికారులను మార్చలేదు సరికదా మంచి చేసే అధికారులను మంత్రి నిష్పక్షపాతంగా ప్రజలకు సేవ చేయాలని, అభివృద్ధి సాధించాలని కోరుకుంటున్నారన్నారు. అభివృద్ధి చేయలేదనటం, ఎస్సీ ఎస్టీ బీసీలకు వ్యతిరేకమని విమర్శించడానికి సమాధానం ఇస్తూ ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగానే మంథని నియోజకవర్గంలో 300 కోట్లతో సీసీ రోడ్లు వేయించారని, మంథని కాటారం రహదారిని నిర్మించే పనులు జరుగుతున్నాయని, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులు చురుకుగా సాగుతున్నాయన్నారు. పుట్ట మధు వెంట పిడికెడు మంది బీసీ ఎస్టీ ఎస్సీలు ఉండగా శ్రీధర్ బాబు వెంట వేలాది మంది ఉన్నారని గుర్తుపెట్టుకోవాలని అన్నారు.జెడ్పిటిసి యోగలో భాగమైన ఏరోబిక్స్ ను చూపించారే తప్ప అధికార బలం సమస్య ఉత్పన్నం కాలేదని సమర్థించుకున్నారు.రాష్ట్రంలో ఫోన్ టాపింగ్ చేసి, పోలీస్ అధికారులను ఇష్టారీతిన వాడుకున్న టిఆర్ఎస్ ప్రభుత్వం తుడుచుకు పోయిందని, మంథని నియోజకవర్గంలో పార్లమెంట్ ఎన్నికలలో 52,000 మెజారిటీ ఇచ్చి శ్రీధర్ బాబును ఆశీర్వదించారన్నారు. వ్యక్తిగత దూషణలకు, కుయుక్తులకు పాల్పడుతూ శ్రీధర్ బాబు ప్రతిష్టను దిగజారిస్తే సహించేది లేదని ధ్వజమెత్తారు. విలేకరుల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి అక్బర్ ఖాన్, ఎంపీపీ రాణి బాయి, జడ్పిటిసి గుడాల అరుణ, సింగిల్ విండో చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, పలిమెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండెబోయిన చిన్నన్న,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎర్రవెల్లి విలాసరావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటకం అశోక్, ఎంపీటీసీలు ఆకుతోట సుధాకర్, రేవెల్లి మమత, మైనారిటీ నాయకులు అస్రార్ ఖురేషి, నయూముద్దీన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎనమంద్ర వామన్ రావు, కలికోట వరప్రసాద్, అయిత తిరుపతిరెడ్డి,కోట సమ్మయ్య,శంకర్, చిన్న లక్ష్మయ్య, నల్లబూగ ధర్మయ్య, లింగాల సమ్మయ్య, జిల్లెల నాగరాజు, రంజిత్ రెడ్డి, గడ్డం స్వామి, మండల గ్రామస్థాయి కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై దాడి పేకాట ఆడుతున్న ఆడుగురుని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

**– పరారిలో మరో ఏడుగురు**
**– రూ.16,080, నగదు, 06 మొబైల్స్, 4 బైక్‌లను స్వాధీనం**



రామగుండం జూన్ 21, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ జూలపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లోనీ ఏలుగేడు మండలం లాల పల్లి శివారులో డబ్బులు పందెం గా పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, ఎస్ఐ రవి ప్రసాద్, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, మహేందర్, కానిస్టేబుల్ శేఖర్, అఖిల్ మల్లేష్, సునీల్ లతో కలిసి రైడ్ చేయగా 06 వ్యక్తులను పట్టుకోవడం జరిగింది. మరో ఏడుగురు పరారు కావడం జరిగింది.పట్టుబడిన వారి వద్ద నుండి, 16,080 రూపాయల,నగదు, 06 మొబైల్స్, 4 బైక్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. పట్టుబడిన వ్యక్తులను మరియు స్వాధీనం చేసుకున్న నగదు, సెలఫోన్లు, ద్విచక్ర వాహనాలు మరియు పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం జూలపల్లి పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగింది.

**పట్టుబడిన నిందితుల వివరాలు**
**1. నల్ల మహేష్ రెడ్డి2. నాగుల సాయికుమార్, ముప్పిడి తోట 3. ఎండీ. అజీజ్, ఎలిగేడు4. ఎండీ. ఆఫిజ్, ఎలిగేడు 5. తిప్పిరెడ్డి రవీందర్ రెడ్డి,లాల పల్లి 6. తప్పట్ల అజయ్ కుమార్ చర్ల భూత్కూర్ పరారిలో ఉన్న వారి వివరాలు..7.ముంజం పల్లి సతీష్, ఎలిగేడు 8.గజ్జెల తిరుపతి, ధూళికట్ట 9.బెజ్జంకి సూరజ్ 10.శేఖర్, ధూళికట్ట 11.పల్లెపు అంజయ్య, దొంగతుర్తి 12.ముత్యం కనకయ్య,ముప్పిడి తోట 13.మహిపాల్ రెడ్డి, బంజార్ పల్లి**

## పంట పొలాల్లో సిరులు పండాలి..!

**– రైతుల ముఖాల్లో సంతోషం వెళ్ళు విరవాలి..!**
**– నేడే ఏరువాక పౌర్ణమి.**



సంగారెడ్డి జూన్ 21( నిజం చెపుతాం)అన్నదాత సేద్యంలో నిమగ్నమై..!పశువులు పొలాలకు పయనమయ్యే సమయం ఆసన్నమైంది..!బీడు వారిన పోలాలపై వానజల్లులు కురిసి పంట పొలాల్లో సిరులు పండాలి..!రైతుల ముఖాల్లో సంతోషం వెళ్ళు విరవాలి..!అందరి కడుపులు నింపడానికి తన డొక్కలు ఎండిపోయి వానజల్లుల కోసం ఎదురుచూసే రైతన్నలు కారు మేఘాలు కమ్ముకుంటే ఆ కళ్ళల్లో ఆనందం వర్ణించలేనిదీ..! నేడే ఏరువాక పౌర్ణమి. నవధాన్యాలలను గంపకెత్తుకొని సద్దన్నము మూటకట్టు కొని పొలాల వైపు అడుగులు వేసే రైతన్నల ఆత్మవిశ్వాసం గట్టిపడాలి..!ముళ్ళకర్రను చేత పట్టుకొని తన ఇల్లాలుని వెంటబెట్టుకొని తన పొలానికి సాగిపోయే రైతన్న ఆకాశం వైపు ఆశగా ఎదురు చూస్తున్న వేళ..!పడమట దిక్కున కారు మేఘాలను చూసి రైతన్న పడే సంతోషం అంతా ఇంతా కాదు..!ఉరుముల మెరుపుల వానలు కురిసి వాగులు వంకలు ఉరవడివేస్తే ఎండిన బీడు పొలాల్లో చిగురించిన ఇగురులు చూసి రైతన్నలు మురిసిన వేళ..!ఏరువాక సాగారో రన్నో చిన్నన్న..!నీ కష్టమంతా తీరెనురో రన్నో చిన్నన్న..!అంటూ రైతులు చిందులు వేయాలి..!దేశానికి వెన్నుముక రైతే అన్నారు మహానుభావులు..!మరి ఆ రైతు చల్లగా ఉండాలి అంటే ఈ సంవత్సరం మంచి వర్షాలు పడి రైతన్నలు సుఖసంతోషాలతో ఉండాలి..!!

## తెల్లాపూర్ లో ఘనంగా మున్సిపల్ కార్యాలయం ప్రారంభం వేడుకలు





**– 8 కోట్ల 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన మున్సిపల్ కార్యాలయం**

పటాన్ చెరు జూన్ 21(నిజం చెపుతాం)సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో 8 కోట్ల 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన మున్సిపల్ పరిపాలన పవనాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహా కలిసి ప్రారంభించిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి . అనంతరం కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన జాతీయ జెండా స్తంభం, మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించారు. రెండు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన గద్దర్ మల్టీపర్పస్ ఆడిటోరియం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. హాజరైన మెదక్ ఎంపీ రఘునందన్ రావు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మంజు జైపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల అభివృద్ధి: మంత్రి దామోదర

**– మంత్రి దామోదర్ తో కలిసి తెల్లాపూర్ మున్సిపల్ భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న నీలం మధు, కాటా శ్రీనివాస్ గౌడ్**



పటాన్ చెరు జూన్ 21(నిజం చెపుతాం)శుక్రవారం తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరైన తెల్లాపూర్ మున్సిపాలిటీ భవన ప్రారంభోత్సవం,గద్దర్ ఆడిటోరియం మరియు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మెదక్ కాంగ్రెస్ ఎంపీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ ,పటాన్చెరువు ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర్ పటాన్ చెరు ప్రాంత అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని వివరించారు.పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి తన వంతుగా సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలి

**– ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, అరుణ్ కుమార్**







చేవెళ్ల, జూన్21 (నిజం న్యూస్) : నీట్ పరీక్ష లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. లీకేజీపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరుతూ శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని బస్టాండ్ ముందు హైదరాబాద్ - బీజాపూర్ రహదారిపై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనివాస్, అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ మూలంగా 24 లక్షల కుటుంబాలు తీవ్ర ఆవేదనలో ఉన్నాయన్నారు. వారి పిల్లల భవిష్యత్తు ఏమిటని? విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల రూపాయలు ఖర్చు పెట్టుకొని కోచింగులు తీసుకొని పరీక్షలు రాస్తే చివరి నిమిషంలో పేపర్ లీకేజీ కుంభకోణాలు జరిగి విద్యార్థుల భవిష్యత్తు అంతా అంధకారం అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష పత్రాలు బీహార్, గుజరాత్, హర్యానా రాష్ట్రాలలో లీక్ అయినాయని ఆరోపణలు వస్తున్నాయన్నారు. ముఖ్యంగా బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో పేపర్ లీకేజీ జరిగిందన్నారు. పేపర్ లీకేజీలో బీజేపీ నాయకుల పాత్ర ఉందని ఆరోపణలు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. పేపర్ లీకేజీ అవకతవకలపై కేంద్ర విద్యా శాఖ మంత్రి కానీ, దేశ ప్రధాని నరేందర్ మోడీ కానీ, నేటికీ నోరు మెదపలేదని విమర్శించారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, అదేవిధంగా ఎన్టీఏను రద్దు చేయాలన్నారు. పేపర్ లీకేజీపై ప్రధాని మోడీ బాధ్యత వహించి దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని, నీట్ పరీక్ష నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వాలకి అప్పగించాలని, నీట్ పరీక్ష రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని అన్నారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్షులు గౌలికర్ సాయి గణేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు సమీర్, హరీష్, ప్రశాంత్, మేఘన, మౌనిక స్వప్న, నవ్య తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ సార్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి

**– తొర్రూరు ఆర్డీవో నర్సింహారావు**



తొర్రూరు జూన్ 21 నిజం న్యూస్)ఆచార్య జయశంకర్ సార్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని తొర్రూరు ఆర్డీవో నర్సింహారావు అన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దేవరకొండ క్రిష్ణ ప్రసాద్, సిరికొండ విక్రమ్ కుమార్ ల ఆధ్వర్యంలో శు క్రవారం పట్టణ కేంద్రంలో జయశంకర్ సార్ 13వ వర్ధంతి సందర్భంగా పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ గా, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సిద్ధాంత కర్తగా ప్రజల్లో చెరగని ముద్ర వేసిన మహోన్నతుడు కొత్తపల్లి జయశంకర్ సార్ అన్నారు. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై జయశంకర్ సార్ కు ఉన్న పరిజ్ఞానం ఎంతో మందికి స్ఫూర్తిని ఇచ్చింది అన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలను గల్లీ నుంచి ఢిల్లీ దాకా వ్యాప్తి చేయడంలో వారి పాత్ర మరవలేనిది అన్నారు. జయశంకర్ సార్ జయంతి, వర్ధంతి లను ఘనంగా నిర్వహించడం, ఆయన సేవలను స్మరించుకోవడం ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య తాను వచ్చేంత వరకు ఆగకుండా కార్యక్రమం ఎలా ప్రారంభిస్తారని నిర్వహకులపై మండిపడటాన్ని, మున్సిపాలిటీ నుంచి బాధ్యత యుతంగా చేసే విగ్రహం పరిసర ప్రాంతాల్లో శుభ్రం చేయడం, విగ్రహ గద్దె అలంకరణ పనులు తానే జేబులోంచి ఖర్చు పెట్టినట్లు మాట్లాడటం చర్చనీయాంశమైంది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వినోద్ కుమార్, సీఐ సంజీవ్, ఎస్సై జగదీష్, మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, జెడ్పీటీసీ మంగళంపల్లి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ రాము, మాజీ పీఏసీఎస్ చైర్మన్ నిరంజన్ రెడ్డి, విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యులు దేవరకొండ శ్రీనివాస్, తంగళ్ళపల్లి సోమసత్తయ్య చారి, రాగి శ్రీనివాస్, కాసోజు శ్రీనివాస్, కుషాల్, నాయకులు శేఖర్, సంతోష్, ప్రవీణ్ యాదవ్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలి

**– జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్**




అల్లాదుర్గం జూన్ 21(నిజం చెపుతాం)అల్లాదుర్గం. రైతులకు ఎరువుల సమస్య రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ వ్యవసాయ అధికారులకు సూచించారు. శుక్రవారం అల్లాదుర్గం మండలంలోని గడి పెద్దాపూర్ గ్రామంలో పంట వివరాలను పరిశీలించారు. అనంతరం ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ విస్తరణ అధికారులు, నమోదు చేసిన పంట వివరాలను పరిశీలించారు. పంట మార్పిడి, పత్తి చేనులో తీసుకోవాల్సిన సస్య రక్షణ చర్యలు, ఎరువుల యజమాన్యం, వరి పంట యొక్క నారుముడి లో తీసుకోవలసిన జాగ్రత్తలు రైతులకు వివరించారు. డీలర్లు తమ దుకాణం ముందు ధరల పట్టిక బోర్డు పెట్టాలని. ఎంఆర్పి ధరలకు రైతులకు ఎరువులు విక్రయించాలని లైసెన్సులు కనపడే విధంగా ఉంచాలని, నిలువలు రిజిస్టర్లు లో పొందుపరచాలని డీలర్లకు సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజేష్, ఏఈఓ అమృత్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళ్తున్న ఎంపీఓకు సన్మానం

కల్వకుర్తి కడ్తాల్ జూన్ 21 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- కడ్తాల్ మండల పరిషత్ కార్యాలయంలో మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న మధుసూదనా చారి మంచాల్ మండలానికి బదిలీ అయిన సందర్భంగా కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి ( ఎల్.ఎన్ రెడ్డి) స్థానిక నేతలతో కలిసి ఎంపీఓను సన్మానించారు ఈ సందర్భంగా ఎల్.ఎన్ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో రెండు సంవత్సరాల నుండి గ్రామపంచాయతీలలో ఎంపీఓ సేవలను గుర్తు చేశారు పల్లె ప్రగతి తెలంగాణ దశాబ్ది ఉత్సవా లు గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ మొదలగు కార్యక్రమాలలో సర్పంచులకు ఎంపీఓ సూచనలు ఎంతో ఉపయోగపడ్డాయని తెలిపారు ఎంపీ ఓను శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లాయక్ అలీ,గురిగళ్ల రామచంద్రయ్య, మూడ అశోక్,మాదారం గణేష్,మంగళ పల్లి నరసింహ్మ కార్యదర్శులు రాఘవేందర్,హరీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## రూ.2 రెండు లక్షల వరకు రుణమాఫీ: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



కల్వకుర్తి జూన్ 21 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- తెలంగాణ రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు డిసెంబర్ 12 - 2018 నుంచి డిసెంబర్ 9 2023 వరకు రైతులు తీసుకున్న రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని నిర్ణయించాం. ఇందుకోసం దాదాపు రూపాయలు 31 వేల కోట్లు అవసరం వీటిని సేకరించి రైతులకు రుణ విముక్తి కల్పిస్తాం. వ్యవసాయం దండకం కాదు పండగ అని భరోసా కల్పిస్తాం అని సీఎం స్పష్టం చేశారు